PUBLIC RELATIONS, ANDHRA PRADESH, HYDERABAD
NEWS PAPER RECORD
FILE COPY

అమృతాంజనంవారి
వ్రణామరమంధు
Amrutanjan RINGWORM OINTMENT
అన్ని చర్మ వ్యాధులకు

ఆంధ్రపత్రిక

అమృతాంజనము
అన్ని నొప్పులకు దివ్యౌషధము
AMRUTANJAN

300458

The Andhra Patrika - Madras సంపుటం 44. సంచిక 201 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO శనివారం 26-10-1957 Reg. No. M. 1118 6 పుటలు 7 నయాపైసలు

అమెరికా ప్రయోగించిన రాకెట్ ఏ గోళంలోనైనా పడిపోయిందా?

భూస్థితి వివరాలకూ గరిష్ఠ ప్రమాణానికీ సంబంధంలేదు

భూముల రకాలను తేల్చడానికి లెక్కల సేకరణ కార్యక్రమం

('ఆంధ్రపత్రిక' విలేఖరి)

అనంతపురం, అక్టోబరు 24: "ఒక్కొక్క వ్యక్తికి ఇరవై ఎకరాలకంటే ఎక్కువ భూమి ఉండరాదని నిర్ణయిస్తారనే భయం కారణంగా భూస్థితి వివరాలను అధికారులకు తెలియచెయ్యడానికి కొందరు భూస్వాములు వెనుకాడుతున్నారు. ఇది చాలా పొరపాటు. ఆయా జిల్లాలలో రకరకాల భూములున్నవి; భూమి సారంలో తేడాలుంటవి. కనుక ప్రస్తుత భూస్థితి ఆధారంగా భూమి గరిష్ఠ ప్రమాణం నిర్ణయించడానికి లుపీ లేదు." అనిముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి వివరించారు.

భూమి సంస్కరణల సమస్య కారణంగా భూస్వాములు అనవసరంగా కలవరపడడం పనికిరాదు. జిల్లాలో వర్షాభావ పరిస్థితే వచ్చిందని అంగీకరిస్తూ, ప్రమాదాన్ని నివారించేందుకు ముఖ్యమంత్రి ఒక కార్యక్రమాన్ని సూచించారు. కడపజిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు ఈ నెల 19 వ ఈ సభ జరిగింది.

ఈ జాతి సమస్య ఏమిటికి? అని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ప్రశ్నించుకుని ఇట్లా సమాధానం చెప్పారు. "అనేక వ్యయ ప్రయాసలకూర్చి సాధించుకున్న రాజకీయ స్వాతంత్ర్యాన్ని ఆర్థిక స్వాతంత్ర్యం ద్వారా సుస్థిరం చేసుకోవాలి. నినాదాలు చేసినంత మాత్రానే ఆర్థికాభ్యున్నతి రాదు. సమైక్యంగా అవిరళ కృషి జరుగాలి. పంచవర్ష ప్రణాళిక పథకాలూ, స్థానికాభివృద్ధి పథకాలూ, సమాజ వికాస కార్యక్రమాలూ, జాతీయ వికాస కార్యక్రమాలూ, భూమి సంస్కరణలూ, బస్సు రవాణా పరిశ్రమను జాతీయం చేయడం వంటివన్నీ ఆర్థికాభ్యున్నతి సాధనకు ఉద్దేశించినవే."

ప్రస్తుత పరిస్థితులలో కాంగ్రెసు సంస్థ మాత్రమే దేశానికి మంచిపనులు చేయగలదని వివరించి, పేదలకు ప్రయోజనం కలిగే పనులని తెలిపినిమీదా బస్సు రవాణా పరిశ్రమను జాతీయం చేయడాన్నీ, భూమిసంస్కరణలనూ విమర్శించే రాజకీయ పక్షాలకు శ్రీ సత్యనారాయణరాజు గట్టిగా విమర్శించారు.

కమ్యూనిస్టుల వైఖరిని సైనిక పరిపాలనా శాఖ మంత్రి శ్రీకోను బ్రహ్మానందరెడ్డి విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌లూ మూడవ పంచవర్ష ప్రణాళికలో అవసరమైన వారికంటే ఎక్కువమంది మంత్రులున్నారనీ ఆర్థికాభ్యున్నతికి కృషి జరిగే సందర్భంలో లోటుబడ్జెట్లు తప్పవన్నారు. కోమనిస్టు పద్ధతులలో రాజ్యాన్ని రూపొందించేందుకు కాంగ్రెసు ప్రభుత్వాలు చేస్తున్న కృషిలో సహకరించవలసిందిగా ప్రజలకు మంత్రి విజ్ఞప్తి చేశారు.

ముఖ్యమంత్రికి విజ్ఞప్తులు

కడపజిల్లాలో వర్షాలులేవు. పంటలు చురుగ్గాపండే అవకాశం కనిపించదు. కనుక చిన్న చిన్న నీటి వనరులను వెంటనే నిర్మించే ఏర్పాటు చేసి, అప్పులబాయిదాల వసూలును వాయిదా వేసి, శిస్తు మినహాయింపు సౌకర్యం ఇప్పించవలసినదిగా కోరుతూ ముఖ్యమంత్రికి వివిధ రాజకీయ పక్షాల తరఫున విజ్ఞప్తులను సమర్పించారు. పొలాలకు నీళ్లు అందని ఆయకట్టు దారులవద్ద నీటి తీరువను వసూలు చేయవద్దని అభ్యర్థించారు. చవక దుకాణాలను ఏర్పాటు చేయించవలసినదిగా కోరారు. తగిన సహాయం తప్పకుండా చేయిస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

తిరుత్తిని సమస్య పెంచి అసంతృప్తిని ముఖ్యమంత్రికి కడపజిల్లా యువజన కాంగ్రెసు, కడప, రాజంపేట తాలూకాలలోని రాష్ట్ర కాంగ్రెసు సభ్యులూ, రాజంపేట తాలూకా హరిజనసేవ సంఘం సభ్యులూ తెలియచేశారు. న్యాయంగా తనకు రావాలసిన ప్రాంతాలను ఆంధ్రరాష్ట్రం ఈ విధంగా కోల్పోవటం దురదృష్టమన్నారు.

తీవ్ర పారిశ్రామికులకు భద్రతనూ పెంచే ఉద్దేశంతో సీసా విక్రయశాలలకు ప్రభుత్వం అనుమతులు ఇస్తున్నది. వీటిని దుర్వినియోగం చేస్తున్నారని ఈ సంఘాలవారు ముఖ్యమంత్రికి నివేదం చేశారు. నీరాను కల్లుగా చేస్తున్నారని ఆరోపించారు. ఈవిధంగా మద్యనిషేధ విధానం ప్రధానాశయమే దెబ్బతింటోందన్నారు. నీరాపరిక్రయశాలలకులాగడ ఇచ్చిన అనుమతులను రద్దుచేసి ఇకముందు ఇటువంటి అనుమతులను ఇవ్వబడ్డని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

కడపజిల్లాలో అభివృద్ధి పనులు సక్రమంగా జరగడానికి వీలుగా కడప పబ్లిక్ వర్క్సుమండలినీ, ప్రత్యేక మండలినీ ఇకముందు కూడా ఉండడం అవసరమని శాసనసభ్యుడు శ్రీ బి. రామిరెడ్డి వివరించారు.

చేయతగిన సహాయం ప్రభుత్వం చేస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు.

బస్సుప్రమాదంలో బాలుని మరణం

కడప, అక్టోబరు 24: ఈ పట్టణంలోని చిలకలబావి సమీపంలో ఇవాళ్ల ఉదయం జరిగిన బస్సు ప్రమాదంలో పయ్యావ్ మహమ్మద్ భాషా అనే ఎనిమిది సంవత్సరాల కాలుడు మరణించాడు. పోలీసులు శిక్షాస్మృతి 304 వ నిబంధనప్రకారం అపిమోగానిని నమోదుచేశారు. దర్యాప్తుజరుగుతోంది.

గ్వాటిమాలా, అక్టో 24: గ్వాటిమాలా ప్రభుత్వం ఇవాళ రాజీనామా చేసింది. ముసుగు సేనాధిపతులతో కొత్తప్రభుత్వం యేర్పడుతోంది.

ఆసియాఫ్రికా సమావేశం

కైరోలో డిశంబర్ 26 న ప్రారంభం

కైరో, అక్టోబరు 24: రెండవఅనధికార ఆసియా ఫ్రికా సమావేశం యిక్కడ డిశంబర్ 26 న ప్రారంభమై వారం రోజులపాటు జరుగుతుందని ఈ సమావేశ సన్నాహాల సంఘం ప్రకటించింది. ఆసియాఫ్రికా దేశాల స్నేహ సంబంధాలు పటిష్ఠం కావటంకోసం యీ సమావేశం ఏర్పాటైంది.

ఈ సమావేశం, ఆల్జీరియా సమస్య, అణ్వస్త్రాలు, పరీక్షల నిషేధం, జాతి విచక్షణ, ఆసియా, ఆఫ్రికాల సాంఘిక ఆర్థిక సహకారం మొదలయిన అంశాలను చర్చిస్తుంది.

(తొలి ఆసియాఫ్రికా అనధికార సమావేశం మూడుసంవత్సరాల క్రిందట ఢిల్లీలో జరిగింది).

ఈ సన్నాహాల సంఘం ప్రతినిధులు అధ్యక్షుడు శ్రీ జాఫర్‌ను యివాళ కలుసుకుంటారు.

ఈజిప్టు అధ్యక్షుడు శ్రీ నాసర్ ఈ సమావేశంపట్ల హర్షం వెలిబుచ్చారు.

మానవజాతి సమున్నతిగురించి, ఆసియాఫ్రికా ప్రజలను మరింత సన్నిహితం చేయటంలో యీ సమావేశం ప్రముఖ పాత్ర నిర్వహిస్తుందని సన్నాహాల సంఘం ప్రతినిధులలో మాట్లాడుతూ శ్రీ నాసర్ అన్నారు.

కాంగ్రెస్ అధ్యక్షపదవి

తిరిగి ధేబర్‌నే ఎన్నుకోవాలని ఆలోచన

న్యూఢిల్లీ, అక్టోబరు 24: కాంగ్రెస్ కార్యవర్గం నవంబరు 16,17 లలో సమావేశమై, దేశ ఆహార, ఆర్థిక పరిస్థితులను గూర్చి చర్చిస్తుంది.

కాంగ్రెసు కార్యవర్గం సమావేశమై ఇప్పటికి రెండుసార్లు నెలలు కావస్తోంది. ఈసారి జరిగే సమావేశంలో, పెండింగులను గూర్చే గాక, కొత్తవిషయాలు మరివల్ల సంస్థలో ఎర్పడ్డ పరిస్థితిని గూర్చి గూడా చర్చిస్తుందని తెలుస్తోంది.

డిశంబరులో కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నికలు జరుగుతాయి. ఈ పదవికి ఈసారిగూడా శ్రీ ధేబర్‌నే నిల్పాలని కాంగ్రెస్ అధిష్ఠానవర్గం నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

జరిగి నూడేండ్లుగా శ్రీ ధేబర్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా వుంటున్నారు. ఈసారి ఎన్నిక అయితే, ఇంకో రెండేళ్లు వుంటారు.

సముద్రంలో పడిందేమో అని ఒక అనుమానం

ఇంకా అంతరిక్షమార్గంలో పైకి పోతోందేమోనని కూడా ప్రకటన

వాషింగ్టన్, అక్టోబరు 25: అమెరికా సోమవారం నాడు అంతరిక్షంలోకి నదిలిన "ఫార్‌సైడ్" రాకెట్ ఇంకా అంతరిక్షంలో పైకిపోతూవుండవచ్చునని, వైమానికశాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు. లేక మరొక గ్రహం అవధిలోకి అయినా వెళ్ళి ఉంటుందనికూడా అన్నారు.

బహుశా, ఎక్కడో సముద్రంలో పడిపోయినా వింత ఏమీ వుండదు అని ఆ ప్రతినిధి తెలియజెప్పారు.

ఈ రాకెట్‌ను ఎనివిటార్ ద్వీప దళంలో 80 వేల మీటర్ల ఎత్తున ఒక గుమ్మటంనుంచి ప్రయోగించారు.

దీని ప్రయోగ కార్యక్రమంలో అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ ప్రత్యేక శ్రద్ధ పుచ్చుకున్నారు. ఇలా బాలుగు వేలమైళ్ళ పైకికూడా ఆసేక రాకెట్లను పంపాలని వీరి సంకల్పం. రష్యా "స్పుట్నిక్"ను పదిలిన తర్వాత, అమెరికా ఈ ప్రయోగాల కార్యక్రమాన్ని త్వరితం చేసింది.

ఒక మధ్యరకపు ఖండాంతరవేధి అస్త్రాన్నికూడా అమెరికా ప్రయోగించింది. ఇది 2500 మైళ్ళు పోతుందట.

తిరిగి కాశ్మీర్‌కు గ్రహాందౌత్యం?

అమెరికా, బ్రిటిష్‌ల సమిష్టి ఆలోచన

న్యూయార్కు, అక్టోబరు 24: బ్రిటిష్ ప్రతినిధి సర్ పియర్ సన్‌డిక్సన్ అమెరికా ప్రతినిధి శ్రీ జేమ్స్ వర్‌డ్సు వర్‌లు నేడు భారత రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్‌ను కలుసుకొని, కాశ్మీర్‌ను గూర్చి తాము సమిష్టిగా తయారు చేస్తున్న ప్రతిపాదనల స్వరూపం ఏమిటో, కొంతగా రుచి చూపించినట్లు తెలుస్తున్నది.

ఈ ముగ్గురు దాదాపు 2 గంటల పాటు మంతనాలు సాగించారు. ముగ్గురు కాశ్మీర్‌ను గురించి తమ తమ భావాలను వ్యక్తం చేసుకున్నారు. అయితే, ఇప్పుడు అమెరికా బ్రిటన్‌లు తయారుచేస్తున్న ప్రతిపాదనయొక్క స్వరూపం ఏమిటో మాత్రం తెలియరావడం లేదు. కాని వీరు డా॥ ఫ్రాంక్ గ్రహాంను ఇంకోసారి భారతదేశం, పాకిస్తాన్‌లకు పంపించాలని అనుకుంటున్నట్లు మాత్రం తెలియవస్తోంది.

ఇప్పుడు బ్రిటన్ అమెరికాల ప్రతినిధులు ఇద్దరు వెళ్ళి, మీనన్‌ను కలుసుకున్నందువల్ల, కాశ్మీర్ విషయంలో, ఆంగ్లో అమెరికన్ సమిష్టి వ్యవహారం ఇంకా సాగుతూనే వున్నదని, కొందరు అంటున్నారు. కొందరు, ఇప్పుడు ఈ రెండు రాజ్యాలు కొంచెం మెత్తగా వ్యవహరించడానికి సిద్ధపడుతున్నాయని అంటున్నారు. మొత్తం మీద అంతా, ఈ రెండు రాజ్యాలు, కాశ్మీర్ సమస్యను సాగదీస్తూ "పొయ్యి మీద కుండ" లాగా దాన్ని వేగిస్తూనే వుండాలనే భావంలో వున్నట్లే, అనుకోవాలని అంటున్నారు.

డిక్సన్, వర్‌డ్సు వర్‌లతో మాట్లాడిన అనంతరం, శ్రీ మీనన్, అమెరికా ప్రధాన ప్రతినిధి శ్రీ హెన్రీ కాబట్ లాడ్జ్‌ని కలుసుకున్నారు.

ఇప్పుడు డా॥ గ్రహాం వచ్చి, ఏమి చేయగల్గింది, అర్థం కావడం లేదు. ఆయన పూర్వపు నివేదికలో చరిత్రలో భాగాలే పోయినాయి. ఆయన ఏదో నివేదికను, భద్రతాసంఘం ముట్టుకోనేలేదు.

సమితి ఇచ్చే ప్రమాణ పత్రాలను భారతదేశం గౌరవిస్తుంది. డా॥ గ్రహాంను ఎన్నిమర్యాదలు చెయ్యాలో అన్ని మర్యాదలు చేస్తుంది. అయితే కాశ్మీర్‌నుగూర్చి ఈయనతో చర్చిస్తుందాఅంటే, అది వేరే విషయం.

డా॥ గ్రహాం దౌత్యం?

డా॥ గ్రహాం, ఈ దౌత్యం, ఆదిలో, ఆగస్టు 18 తీర్మానం మొదటి భాగాన్ని గూర్చి సాగుతుందని అంటున్నారు. అంటే కాశ్మీర్‌లో సైన్యాల తగ్గింపును గురించి ముందు మాట్లాడతాడన్న మాట. ఈ విషయంలో భారతదేశం భావం ఏమిటో ఇదివరకే స్పష్టం అయిపోయింది. పూర్వం పరిస్థితులు, ఇప్పుడు పరిస్థితులు వేరువేరై పోయినాయిగాబట్టి, ఈ సైన్యాల తగ్గింపునుగూర్చి భారతదేశం ఇప్పుడు ఎంతమాత్రం చర్చించదు.

ఇక రాయిటర్ వార్తాసంస్థ ఇట్లా తెలియజేస్తోంది: చేదు జరిగే భద్రతా మండలి సమావేశంలో, అమెరికా, బ్రిటిష్‌ల ప్రతినిధులు మాట్లాడుతారు. ముందు బ్రిటిష్ ప్రతినిధి మాట్లాడ

4 వ పుట చూడుడు

ఖండాంతరవేధులు, కృత్రిమ గ్రహాలు...

శాంతికి ప్రత్యేకించాలి

న్యూయార్కు, అక్టోబరు 24: ఖండాంతర వేధులు, కృత్రిమ ఉపగ్రహాలను శాంతి, విజ్ఞానాలకోసం మాత్రమే ప్రత్యేకించాలని, సోవియట్ యూనియన్ తో బాటు, బాలుగు పాశ్చాత్య అగ్రరాజ్యాలకు, యుగోస్లావియా విజ్ఞప్తి చేసింది.

విశ్వరాజ్య సమితి పర్యవేక్షణ సమావేశానికి చెందిన రాజకీయపంథంలో యుగోస్లావియా ప్రతినిధివర్గం పై విధంగా ఒక తీర్మానాన్ని సమర్పించింది. ఈ పంథం ప్రస్తుతం, నిరాయుధీకరణ సమస్యను చర్చిస్తున్నది.

పై అయిదు అగ్రరాజ్యాలు, యితర దేశాలకు అణ్వస్త్రాలు పంపకుండా ఒక ఒప్పందం చేసుకోవాలనికూడా, యుగోస్లావియా, తనతీర్మానంలో పేర్కొన్నది.

అణ్వస్త్ర ప్రయోగాలను తక్షణం నిలిపివేసి, ఎవరూ యీ పరీక్షలను జరుపకుండా పర్యవేక్షణ కొనసాగించేందుకుగాను శాస్త్రజ్ఞులతో ఒక త్రిముఖ సంఘాన్ని నియమించాలని భారతదేశం మరొక తీర్మానాన్ని సమర్పించింది.

జపాన్, సోవియట్ యూనియన్లు గూడా, అణ్వస్త్ర పరీక్షలను నిలిపివేయాలంటూ వేరువేరు తీర్మానాలు దాఖలుచేశాయి.

డేనియల్ బోలెట్‌కు నోబెల్ బహుమానం

స్టాక్‌హోం, అక్టోబరు 24: కిరీరశాస్త్రానికీ, వైద్యశాస్త్రానికీ, 1957 నోబెల్ బహుమానం ఆచార్య జేనియల్ బోలెట్‌కు ఇచ్చారు. ఈయన స్విట్జర్‌లాండులో జన్మించారు.

దక్షిణ అమెరికాలో ప్రాచీనభారతీయ జాతివారు బాణాగ్రాలకు పూసే విషం ఈయన కృత్రిమంగా తయారుచేశారు. ఈ ఔషధం కండరాలకు సడలింపు ఇనూ మైదురపు కలిగిస్తుంది. ప్రస్తుతం దీనిని ఈ ప్రయోజనం కోసం వాడుతున్నారు.

టర్కీ - సిరియా తగాదా

సమితి అధ్వర్యంలో పరిష్కారం కావాలని నెహ్రూ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, అక్టోబరు 24: ప్రపంచంలో శాంతిని సంరక్షించడానికి సమితిని బలపరచడం అవసరమని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ నేడు రామలీలా మైదానంలో, విశ్వరాజ్యసమితి దినోత్సవ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ విశదంచేశారు.

ఇంతవరకు ఒకటి రెండు పెద్దయుద్ధాలను రాకుండ సమితి ఆపగల్గిందని, ఇప్పుడు గూడా అట్లాగే, టర్కో-సిరియన్ వివాదాన్ని గూడా శాంతియుతంగా పరిష్కారం అయ్యేట్లు చేయగలదని, శ్రీ నెహ్రూ తాము భావిస్తున్నట్లు కూడా చెప్పారు.

ఈసభలో శ్రీ నెహ్రూ ఒకగంటకు పైగా మాట్లాడారు. ఆహారసమస్య, ముంధ్రాలు, రామనాథపురం కొట్లాటల వరకువున్న అన్నిసమస్యలను గురించి మాట్లాడారు. సిరియా-టర్కీ తగాదాను గూర్చి మాట్లాడుతూ ఈలా అన్నారు: ఈ సిరియా టర్కీ తగాదా పెద్దసమస్యగా తయారైపోయింది. ప్రపంచంలోని పెద్దరాజ్యాలలో రష్యా, సిరియాను, అమెరికా టర్కీని బలపరుస్తూ ముందుకురావడంతో ఈ సమస్య మరీ కష్టమైనదైపోయింది. ఇప్పుడు గనుక యుద్ధమే ప్రారంభమైతే, అది ఘోరమైనయుద్ధంగా తయారైపోతుంది. క్రిందటిసారి జరిగిన ప్రపంచయుద్ధం, ఇప్పుడు జరిగితే, ఈయుద్ధం ముందు చిన్నపిల్లల ఆటవలుగా వుంటుంది.

"ఇప్పుడు మనం జీవిస్తున్న ఈ రోజులే చాలా గడ్డురోజులుగావున్నాయి. ఎప్పుడు యుద్ధం వస్తుందో, ఎప్పుడు ప్రపంచం నాశనమైపోతుందో అన్న భయంతో మనం బ్రతికవలసివస్తోంది. ఒక పెద్దఅగాధం ఓరను మనం నిలబడ్డట్లుగా వుంది. నిజంగా సమితిఅంటూ లేకపోతే, ఎప్పుడో ఈ ప్రపంచం, అగాధంలో పడివుండేది. ఇక సిరియాకు సంబంధించినంతవరకు, సమితిలో నడుస్తున్న సమాలోచనలు జయప్రదం అవుతాయని, వీటివల్ల ఈవ్యవహారం శాంతియుతంగా పరిష్కారంఅవుతుందని ఆశిస్తున్నాను.

సమితిలో ఆసియాకు ప్రాతినిధ్యం తక్కువ

సమితి, ఆసియారాజ్యాలకు తగినంత ప్రాతినిధ్యం లేనందుకు శ్రీ నెహ్రూ కొంత విమర్శగా మాటాడారు. అట్లా ప్రాతినిధ్యంవున్నా, లేకపోయినా, అంతా సమితి సూత్రాలను అనుసరించడమేగాక, సమితిని బలపరచవలసినిగూడా వున్నదని విశదం చేశారు.

రామనాథపురంలో జరిగిన అల్లర్లు, పంజాబులో సాగుతున్న హిందీ రక్షణ ఉద్యమము, జాతికి అవసరాలుగా తయారైనాయని శ్రీ నెహ్రూ అన్నారు. తాను పెట్టుకున్న ఆదర్శాలదగ్గరకు దేశం రావాలంటే, ఇంకా చాలాకాలం పడుతుందని వీటివల్ల వ్యక్తం అవుతున్నదని చెప్పారు.

ఈ బహిరంగసభను, ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం తాలూకు, సమితి సంఘం ఏర్పాటు చేసింది. సభకు జాతి సుశీలనయ్యర్ అధ్యక్షత వహించారు. కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఢేబర్, ఇతర నేతలు రాయబారులు, మంత్రులు పురప్రముఖులు చాలా మంది పాల్గొన్నారు. సమితిలో ప్రాతినిధ్యం వహించివున్న 82 దేశాల పతాకాలు, సమితి పతాకాన్నీ, సభలో వేదిక మీదనుంచి ఎగురవేశారు. శ్రీ నెహ్రూ శాంతిపతాకాలను ఆకాశంలోకి వదిలారు. ఇది సమితి 12 వ వార్షికోత్సవం గనుక, 12 పావురాయిలను వదిలారు. అందులో ఒక పావురం పైకి ఎగిరిపోక, శ్రీ నెహ్రూ తలమీద వాలి కూర్చుంది. అప్పుడు సభలో అంతా హర్షధ్వనులు చేశారు. శ్రీ నెహ్రూ దాన్ని, చేతులోకి తీసుకొని నిమిరి, తిరిగి ఆకాశంలోకి వదిలిపెట్టారు. శ్రీ నెహ్రూ ఉపన్యాసాన్ని ప్రారంభించేముందు, శాంతినిగూర్చి పాటలు, అవ్వ పాడారు. నినాదాలు చేశారు. ఒకనినాదంలో, ప్రపంచ శాంతికోసం శ్రీ నెహ్రూ చెస్తున్నకృషి ఉద్గడింపబడింది.

సమితిలో కొన్ని లోపాలు

శ్రీ నెహ్రూ తమ ప్రసంగంలో ఈలా అన్నారు: "విశ్వరాజ్య సమితి దినోత్సవాలు ఈరోజున ప్రతిదేశంలోను జరుగుతున్నాయి. భారతదేశంలో మనం గూడా ఈ ఉత్సవాలు జరుపుకుంటున్నాము. ఈ సందర్భంలో సమితి ఏమి సాధించిందో, ఏమి సాధించలేకపోయిందో, సమీక్ష చేసుకోవడం ఉచితంగా వుంటుంది. అంతర్జాతీయమైన సమస్యలనుగురించి, విచారించడానికి, వాటికి పరిష్కార మార్గాలను వెదకడానికి ప్రపంచంలో సర్వస్వతంత్ర దేశాల ప్రతినిధులు న్యాయస్థానంలో సమావేశమై పనిచేస్తున్నారు. అదినుధ్యాంతరహితంగా చర్చలు సాగుతున్నాయి. ఎన్నో సమస్యలకు పరిష్కారమార్గాలు కన్పించడం లేదు. భారతదేశానికి ప్రత్యేకం సంబంధించిన రెండు సమస్యలుగూడా ఇట్లా పరిష్కారం కాని వాటిల్లో

(4 వ పుట చూడుడు)

పరిహారం ఇస్తాం కనుక అనవసర విమర్శలు తగవు

కడప సభలో ముఖ్యమంత్రి విజ్ఞప్తి

కడప, అక్టోబరు 23: "సోషలిస్టు సమాజ వ్యవస్థను రూపొందించాలనే ఆశయం పర్యవసానాలే భూమి సంస్కరణలూ, బస్సు రవాణా పరిశ్రమను జాతీయం చేయడమూ. పరిహారం చెల్లించడానికి ప్రభుత్వం సిద్ధంగాఉన్నదికనుక ఎవరి సొత్తునో ప్రభుత్వం స్వాధీనం చేసుకొనబోతున్నదనే విమర్శలు తగవు." అని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అన్నారు.

వజ్రకరూరుజాతీయ వికాసకేంద్రం ప్రారంభోత్సవం సందర్భంలో ఉరవకొండలో జరిగిన సభలో శ్రీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఇంకా ఇట్లా చెప్పారు: "ఒక్కొక్కరికి ఎంతభూమి ఉండవచ్చునని నిర్ణయించవచ్చు? ప్రస్తుతం భూమిపై ఆధారపడి జీవిస్తున్నవారిలో పనిలేనివారికి ఇతరత్రా ఏయే వృత్తులను సూచించాలి - అనే సమస్యలను పరిశీలించడానికి వీలుగా, ఇరవై ఎకరాలకు మించిన భూస్థితిగలవారు ఎంతమంది ఉన్నారు. తెలుసుకుందామనే భూస్థితి వివరాలను అధికారులకు తెలియజేయవలసినదిగా ఆదేశించటం జరిగింది."

రాష్ట్రంలో అమలులోకి రానున్న భూమి సంస్కరణల స్వరూపాన్ని సూచిస్తూ ముఖ్యమంత్రి ఇట్లా అన్నారు: "రాష్ట్రంలో రకరకాల భూములున్నవి. వివిధ జిల్లాలలో నూ భూమిసారంలో చాలా తేడాలున్నవి. వాటి ఖరీదులో తేడాలున్నవి. కనుక ప్రస్తుత భూస్థితి ఆధారంగా ఇంతకంటే ఎక్కువభూమి ఎవరికీ ఉండరాదని నిర్ణయించడం సాధ్యంకాదు. పాలు పరి ఆదాయం ఆధారంగానే భూమి గరిష్ఠప్రమాణాన్ని నిర్ణయించవలసి ఉంటుంది. ఒక్కొక్క కుటుంబానికి సాలుకు రు 5 వేల ఆదాయం ఉంటే కొంచెం నిబ్బరంగా జీవితం వర్తిమానం ఉంటుంది అనుకుంటాము. ఈ సంగతి సందర్భాలన్నీ తెలుసుకుని నిర్ణయించిన గడువులోగా భూస్థితి వివరాలను అధికారులకు తెలియజేయవలసినదిగా భూస్వాములకు విజ్ఞప్తి చేస్తున్నాను. లేకపోతే ప్రభుత్వం కఠినచర్యలు తీసుకోవలసి వస్తుంది. అందరికీ సంతృప్తికలిగేటు చిత్తశుద్ధితో భూమి సంస్కరణలను అమలు జరిపే కృషిలో ప్రజలు సహకరిస్తారని ఆశిస్తున్నాను."

జాతీయ వికాస కార్యక్రమాల లక్ష్యాలను ముఖ్యమంత్రి వివరించి, వాటిని జయప్రదం చేయవలసినదిగా ప్రజలకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

సభకు శాసన సభ్యుడు శ్రీ సందా నారాయణప్ప అధ్యక్షత వహించారు. అభివృద్ధి పథకాలను జయప్రదం చేసే కృషిలో ప్రజలు సహకరిస్తారని హామీ ఇచ్చారు. శాసన సభ్యుడు శ్రీ రాజారాం వందన సమర్పణ చేశారు.

ఆ గ్రామ పంచాయతీ బోర్డు, తాలూకా కాంగ్రెసు తీర్తర 30 సంఘాలు ముఖ్యమంత్రికి స్వాగత విజ్ఞప్తులను సమర్పించినవి. ఉరవకొండకు మంచినీటి సప్లయి పథకాన్ని, మంజూరు చేసి వైద్య సౌకర్యాలను ఏర్పాటు చేయవలసినదిగా వాటిలో ముఖ్యమంత్రిని కోరారు. బస్సు రవాణాపరిశ్రమను ప్రభుత్వంజాతీయం చేయనున్నందుకు సంతోషం ప్రకటించారు. (స్వ: వి.)

గుంటవల్లిలో బందిపోటు: పోలీసుల అరెస్టు

కిరసనాయల్ మంటల్లో ఒక మనిషి సజీవదహనం

హైదరాబాదు, అక్టోబరు 24: గుంటవల్లి గ్రామంలో మొన్న సోమవారంనాడు జరిగిన బందిపోటు సందర్భంలో, ప్రభుత్వ రిజర్వుపోలీసుదళానికి చెందిన నలుగురు కాన్‌స్టేబిల్స్‌ను అరెస్టుచేశారు.

ఈ గ్రామం మహబూబ్‌నగర్ జిల్లా షాద్‌నగరం తాలూకాలోనిది.

సోమవారం రాత్రి సుమారు 10 మంది బందిపోట్లు, గుంటవల్లిలో సాహుకారు మూయయ్య ఇంటిపై దాడిచేసి నగలు, రొక్కం దోచుకొన్న తరువాత, మూయయ్యపైనా, ఆయన సోదరిపైనా కిరసనాయలుపోసి నిప్పంటించారట. మూయయ్య ఆ మంటలకు ఆహుతి అయినాడు. ఆయన సోదరిని, స్పృహలేని స్థితిలో హైదరాబాదు జనరల్ ఆసుపత్రిలో చేర్చారు.

మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు సూపరింటెండెంటు స్వయంగా ఈ నేరాన్ని దర్యాప్తు చేస్తున్నారు.

దొమ్మినేరంలో కాన్‌స్టేబిల్స్ అరెస్టు

బందిపోటు జరిగినట్లు వార్త తెలియగానే, పోలీసులవల్ల ఐదుగురిని అరెస్టు చేశారు. ఆ ఐదుగురు జీవితసింగ్, దేవరత్నం, రాంబిహార్, హరిసింగ్, చందర్ సింగ్. ఇందులో మొదటి నలుగురు హైదరాబాదు ప్రత్యేక రిజర్వు దళానికి చెందినవారు, కాంద్రాయణ గుటదళమిది. ఇంకో కాన్‌స్టేబిల్ నలుగురు లంబాడీలు పరారీలో ఉన్నట్లు తెలిసింది.

ఈ బందిపోటు జరిగినప్పుడు పోలీసు పటేల్ కూడా మూయయ్య యింట్లో ఈ బ్యాడని, పోలీసుపటేల్‌ను, ఆ యింట్లోవాళ్ళను బందిపోట్లు కొట్టి, ఆతరువాత మూయయ్యపైన, ఆతని సోదరి యశోదమ్మపైనా కిరసనాయలుపోసి నిప్పంటించారని తెలిసింది. పండిబంగారు నగలు, రొక్కం అంతా రూ. 5 వేల దాకా దోచుకొని పోయారు.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం హామీగల డిబెంచర్లు

ఆంధ్ర కోఆపరేటివ్ సెంట్రల్ ల్యాండ్ మార్టిగేజ్ బ్యాంకు లిమిటెడ్;

టెలిగ్రామ్స్: "ANMOR BANK" పోస్టు బాక్సు నెం. 257. హైదరాబాద్-1.

ప్రెసిడెంట్: శ్రీ భోగరాజు వెంకటరత్నం.

చెల్లించిన మూలధనము, రిజర్వులు రు. 37.37 లక్షలు.

ఈ సిరుల డిబెంచర్లకు చందాలు తీసుకొనబడును.

	ఇష్యూపరిమితి	ఇష్యూధర
4½% 1963-65 డిబెంచర్లు	రు. 45 లక్షలు	100%
4½% 1967-72 డిబెంచర్లు	రు. 55 లక్షలు	100%

ఈ డిబెంచర్లకు చందాలు 19-10-57 నుంచి 25-11-57 వరకు తీసుకొనబడును. 4½% డిబెంచర్లకు దాదాపు రు. 45 లక్షలున్నా, 4½% డిబెంచర్లకు దాదాపు రు. 55 లక్షలున్నా వచ్చినచో ఆ తేదీకి ముందుగనే సమస్తాన్ని ముగింపబడును.

ఈ డిబెంచర్లు ఇండియను ట్రస్టు చట్టము ప్రకారము ట్రస్టు సెక్యూరిటీలు, 1928 సం॥ ఇన్సూరెన్సు చట్టము క్రిందనూ, 1949 సం॥ బ్యాంకింగు కంపెనీల చట్టము క్రిందనూ సెక్యూరిటీలు. మెచ్యూరిటీ తేదీనాడు ఈ డిబెంచర్ల సొమ్ము చెల్లించుటకుగాను ఒకనిధి ఏర్పాటు చేయబడును.

దరఖాస్తులతో పూర్తి సొమ్ము చెల్లించవలెను. ఇతర వివరములనూ దరఖాస్తు ఫారములనూ బ్యాంకు కార్యదర్శి నుండిగాని, బ్రోకర్ల వద్దనుండిగాని పొందవచ్చును.

మోచర్ల దత్తాత్రేయులు, కార్యదర్శి.

బెంగుళూరు, హైదరాబాదు పీలుపు మనుసరించి రాశ!

కవిరాజ్ పండిత, దుర్గాదత్త శర్మ. వైద్య వాచస్పతి ప్రపంచ ప్రఖ్యాత "నవరత్నకల్ప" కనిపెట్టినవారు మీ బాధల తీర్చుటకు విచ్చేసెదరు.

బెంగుళూరు : తిరుగు ప్రయాణంలో 25 సా॥ 26 ఉ॥ సా॥; మద్రాసు ఉడ్‌లాండ్ హోటల్ నెం. 5 సంపంగిటాంక్ రోడ్ ఫోన్ : 2161.

హైదరాబాదు : ప్రతి నెల 27 వ తేది తాజ్ మహల్ హోటల్, కింగ్‌కోఠీరోడ్. ఫోన్: 5591.

పంప్రదింపువేళలు ఉ॥ 7-30 నుండి 12-30 సా॥ 4 నుండి 7-30.

పై వేళల గమనించి విలువైన వైద్య సలహా పొందుడు. వేళలు తప్పకుండుటకు వీరు విమానంలో వెళ్లుదురు.

"నవరత్న కల్ప వాడండి"

వక్రాలు, మాణిక్యాలు. ముత్యాలు పగడాలు, వజ్రాలు, గోమేధికములు, నీలమణులువగైరా కొమ్మిది విలువగల రాళ్లు కలిసినది.

అజీర్ణవ్యాధులు, శ్వేతకుష్ఠు. బోదకాలు. భగందరము, బొల్లి, నాడీవ్రణము, మూల వ్యాధి, ఉబ్బసం, రక్తదోషం, మొదలగు అన్నివిధములైన దీర్ఘవ్యాధులు. మొండి వ్యాధులు నివారణకు, ఆరోగ్యమును చేకూర్చుటకు అద్భుతౌషధముఇదిఒక్కటే.

ఆర్డరుకు ఉచిత లిటరేచరుకు :

NAVRATNA KALPA PHARMACY
Jullundur City (India)
Grams : 'Navratna"

గడియారములకు / పైప్ పీసులకు కమిషనుతో పద్దతిన ఆర్డర్లు సంపాదించుటకు ఏజెంటు కావలెను. కేటలాగునకు, కేలండరుకు వ్రాసి ఉచితంగా పొందండి.
Morison Watch Co; No. 232, D.NaorojiRoad,Fort,Bombay-1

టెండరు నోటీసు

తిరుమల తిరుపతి, దేవస్థానముల ట్రాన్సుపోర్టు డిపార్టుమెంటుకు, యీ క్రింద తెలిపిన సామానులు, సప్లయి చేయుటకుగాను, సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

(1) స్వదేశీ (Indian Assembled) లేక విదేశీ (Home Built) షెవర్‌లెట్స్ P-6 V ఇంజను యూనిట్లు—6.

(2) షెవర్‌లెట్స్ P-4V ఇంజను యూనిట్లు—1.

(3) భోర్తు 1947 మోడలు 158" W. B. ట్రక్కుకుగాను రియర్ ఆక్సిల్ యుసెంబ్లీలు—6.

(సం) సి. అన్నారావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.
తి. తి. దేవస్థానములు, తిరుపతి.

నోటీసు

మల్లికార్జున్ డిపార్టుమెంటు
ఆంధ్రప్రదేశ్

పనిపేరు: నల్లగొండ జిల్లా, ఉత్తర విజయపురి హిల్ కాలనీవద్ద 10 "ఎ.ఇ." టైపు, 24 "ఎ" టైపు (12 బ్లాకులు), 58 "బి" టైపు (29 బ్లాకులు), 12"సి" టైపు (3 బ్లాకులు), 24 "డి" టైపు (4 బ్లాకులు) మరియు 2 నాన్ గజిటెడ్ ఆఫీసర్లకు హాస్టలు కట్టుట.

(1) పైన ఉదహరించిన పనికి సీలు చేసిన టెండర్లు శ్రీ టి. స్కెల్ల డివిజను ఎక్జిక్యూటివ్ యింజనీరు వారి చే 22-11-1957 సాయంత్రము 4 గంటల వరకు దక్షిణ విజయపురిలోవారి ఆఫీసు వద్ద తీసుకొనబడును.

(2) ఈ పనికిగాను టెండరుఫారములకు అప్లికేషనులు 6-11-57 లోపుగ అందవలెను.

(3) టెండరుఫారములు 9-11-57 తేదీ తరువాత సప్లయి చేయబడును.

(4) ప్రథమ ధరావతు రు.18,500లు

(5) అదనపు ధరావతు రు.18,500లు

(6) టెండరు ఫారముల ఖరీదు రు. 20.40

(ఇరువది రూపాయల పలుబది నయాపైసలు). ఏ పరిస్థితులలోను ఈ డబ్బు వాపసు యివ్వబడదు.

(7) కంట్రాక్టుపరిమితి:-6 మాసములు

(8) పని విధానము :-యల్. యస్.

(సం) ఏ. యస్. కామేశ్వరరావు,
ఎక్జిక్యూటివ్ యింజనీరు,
టన్నెలు డివిజను.

కోరుకొల్లు

కలిదిండి ఫీర్కా అభివృద్ధి కేంద్ర విద్యాధికారి శ్రీ కె. నారాయణరావు గ్రామ హరిజనవాడలో వయోజన విద్యా తరగతులకు ప్రారంభోత్సవం చేశారు.





'ZEPHROL'
Trade Mark Brand
ఆదిగ్గును
'జెఫ్రాల్' కాఫ్ సిరప్‌తో
ఆపుచేయండి
Manufactured by: MAY & BAKER LTD
Distributed by: MAY & BAKER (INDIA) PRIVATE LTD
Bombay • Calcutta • Gauhati • Madras • New Delhi

అంతర్జాతీయ అణుశక్తి సంస్థ

స్థాపనపట్ల భారత ప్రతినిధి ప్రశంస

వియన్నా, అక్టోబరు 23: అంతర్జాతీయ అణుశక్తిసంస్థ గట్టిపునాదులలో యేర్పడిందనీ, బలే ఈ పునాదులు మాత్రమే సరిపోవనీ, ఇక ఈసంస్థ ఇతర దేశాలకు సహాయంచేసేరీతిలో వ్యవహరించవలసి వుంటుందనీ భారత ప్రతినిధి డాక్టర్ బి. రాజన్ అన్నారు. ఈసంస్థ సమావేశం నేటితో ముగిసింది.

ఈసంస్థ కార్యక్రమంలో వివిధ దేశాల ప్రతినిధులూ కనపరచిన సహకార, సుహృద్భావాలు ఇలాగేవుంటాయని ఆశిస్తున్నాననీ, ఇందువల్ల లోక కల్యాణాన్ని సాధించవచ్చుననీ ఆయన అన్నారు.

విభేదాలు లేకికొని రావాలని కొంతమంది ప్రయత్నించినా, ఈ సంస్థలో సహకార వాతావరణానికి ఎంతమాత్రం భంగం కలగలేదని సోవియట్ అణుశక్తి వినిమయసంఘాధ్యక్షుడు వి. యస్. ఏమల్యానోవిక్ అన్నారు.

అణుశక్తి శాంతి విధానాల కుపయోగించడంలో వెనుకబడిన దేశాల విద్యార్థులకు తమదేశంలో శిక్షణ ఇచ్చేందుకు అంగీకరిస్తామని పశ్చిమజర్మనీ ప్రతినిధి తెలిపారు. పాకిస్తాన్ ప్రతినిధి కూడా మాట్లాడారు.

ఈసంస్థ సమావేశానికి అన్నిదేశాలూ పరిశీలకులను పంపవచ్చునని తీర్మానాన్ని ఆమోదింప చేయాలని తూర్పు యూరప్ దేశాల ప్రతినిధులు మూడవ సారికూడా ప్రయత్నించారు. కాని ఈ తీర్మానానికి వ్యతిరేకంగా 32 మందీ, అనుకూలంగా 12మంది ఓటుచేయడంతో వీగిపోయింది.

ఇరాక్, ఇరాన్‌ల ఒప్పందం

టెహరాన్, అక్టోబరు 24: బాగ్దాద్ సంధిలోబడి రాజకీయ ఆర్థిక సైనిక రంగాలలో పరస్పర సహకారంతో వ్యవహరించవలసిన ఆవశ్యకత ఉన్నదని ఇరాక్, ఇరాన్ దేశాలు అంగీకరించినట్లు అధికారిత్యా తెలుస్తున్నది.

ఇరాక్ రాజు ఫైజల్, ఇరాన్ చక్రవర్తి ఇక్కడ జరిపిన సంభాషణల ఫలితంగా ఈ ఒప్పందం కుదిరినది.

వాణిజ్య సాంస్కృతిక ఒడంబడికలకు సంబంధించిన పరతులుపైకూడా ఉభయదేశాల రాజులకు అంగీకారం కుదిరినది. ఒడంబడికల ముసాయిదాలు తయారు చేయమని వారు తమ ప్రభుత్వాలను ఆదేశించారు. త్వరలో నే వాటిపై సంతకాలు జరుగుతాయి.

రాజులు నిన్న కాస్పియన్ సముద్రానికి రైలుబండిలో వెళ్లుతూ సంప్రతింపులు జరిపారు. ఉభయ దేశాల ప్రధాన మంత్రులు, విదేశాంగమంత్రులు కూడా వారి సంభాషణలలో పాల్గొన్నారు.

కోరు కొల్లు

కలిదిండి ఫీర్కా అభివృద్ధి కేంద్ర విద్యాధికారి శ్రీ కె. నారాయణరావు గ్రామ హరిజనవాడలో వయోజన విద్యా తరగతులకు ప్రారంభోత్సవం చేశారు.

విదేశాలకు ద్రవ్యం దొంగ రవాణా

ఒక క్యూబాన్, ఒక అమెరికన్, ఒక రష్యన్-పై నేరం

అమృత్‌సర్, అక్టోబరు 23 : థామస్ దానా, అనే క్యూబా దేశస్థుడు, తాను, విదేశీద్రవ్య నిబంధనల చట్టం 23 (బి) సెక్షను వ్యతిరేకించి, భారతదేశంనుంచి 8 లక్షల 50 వేల 9 వందల రూపాయలను, 10 వేల 1 అమెరికన్ డాలర్లను, 250 పాకిస్తానీ రూపాయలను పుచ్చుకొని, రిజర్వు బ్యాంకు అనుమతి లేకుండా, 1957 జూన్ 23 న పాకిస్తాన్‌కు పోవడానికి ప్రయత్నించిన మాట నిజమేనని నేడు అమృత్‌సర్ అడిషనల్ జిల్లా మేజస్ట్రేటు కోరులో ఆమోదించాడు.

దానాతోపాటు ఈ అభియోగంలో లియోరాయ్‌ఫ్రే అనే అమెరికా అతను, మేషేబరూక్ అనే రష్యా యూదు గూడా వున్నారు. దానా, తాను, విదేశీ ద్రవ్యనిబంధనల చట్టం 23 (బి) సెక్షనును పాటించనిమాట నిజమే అయినా, భారతప్రభుత్వాన్ని మోసంచేద్దామనిగాని, విదేశీ ద్రవ్య నిబంధనలచట్టం సెక్షను 8 (2) క్రింద వున్ననిషేధాన్ని తప్పించుకుందామని గాని, తనకు లేదని కోర్టుకు తెలియజేశాడు.

దానా, ఈడబ్బుపుచ్చుకొని, అమెరికావాడైన, లియోరాయ్ ఫ్రేతో అతారిమార్గంద్వారా కాబులో పాకిస్తానకు పోతూవుండగా, ఈ ఇద్దర్ని పోలీసులు, జూన్ 23 నాడే అరెస్టు చేశారు.

రాయ్‌ఫ్రే, తాను పైనేరాలు చేసినట్లు ఒప్పుకోలేదు. రష్యా యూదు, మేషేబరూక్‌ను బొంబాయిలో అరెస్టు చేసారు. వీళ్లిద్దరితో కలిసి, ఈ డబ్బున్నూ బయటికి చేరవేయడానికి కుట్ర పన్నినట్లు, ఇతనిమీద నేరం ఆరోపించారు. అయితే, మేషే, ఇందులో కుట్రఏమీ లేదన్నాడు. దానా, రాయ్‌ఫ్రేలు కూడా, కుట్ర ఆరోపణను తిరస్కరించారు.

దానా అనే అతను ఇంకో గమ్మత్తు గూడా చేశాడు. పోలీసులు తన్ను అరెస్టు చేయగానే, తాను బ్రస్సెల్సులో వున్న క్యూబా రాయబారి స్వంత కార్యదర్శిని అని చెప్పి, అట్లాగే నటించాడు. ఇవ్వాళ్ళ, అసిస్టెంటు కష్టమ్సు కలెక్టరు శ్రీ బి. జి. పారెస్, కోర్టువారికి, ఒకదరఖాస్తు ద్వారా, ఈదానా అనే అతను, బ్రస్సెల్సులోని క్యూబారాయబారి కార్యాలయానికి సంబంధించిన వాడు కాదని, అట్లా అని అతణ్ణి అరెస్టు చేసిన అనంతరం జరిపిన పరిశోధనవల్ల తేలిందని, నివేదించారు. ఇతని ప్రయాణ పత్రాన్ని ఇప్పించవలసిందిగా, క్యూబా రాయబారిని కోరినమాట అబద్ధమే అని, ఇప్పుడు, దానా, ఈ రాకపు, క్యూబా రాయబారి కార్యాలయానికి ఏమీ సంబంధం లేదని గూడా తేలిందని చెప్పుకున్నారు. "అభియోగి అయిన దానా, భారత దేశానికి దొంగ ప్రయాణ పత్రాలతో వచ్చినట్లు ఇందువల్ల తేలుతోంది. ఈ విషయాన్ని గురించి ఇంకా పరిశోధన జరిపించవలసివుంది. కాబట్టి ఈ అభియోగాన్ని వాయిదా వెయ్యాలి" అని శ్రీ పారెస్ కోరారు.

అభియోగి తరఫు న్యాయవాది, ఇందుకు అభ్యంతరం చెప్పారు. దానాతరఫున, రాయ్‌ఫ్రే తరఫున కోర్టులో ఒక దరఖాస్తు వేశారు. వీరు ఇప్పటికి 4½ నెలలనుంచి ఖైదులో వుంటున్నారు గనుక, ఈ వాయిదా ఇచ్చేందుకు వీలులేదని, అట్లా ఇవ్వడం న్యాయం లేదనిందులో విన్నవించుకున్నారు. అదిగాక, ఇప్పుడు దానామీద తెచ్చిన ఈ ఆరోపణ కొత్తదికి; దాన్ని దీనిలో ముడిపెట్టేందుకు వీల్లేదు కావలస్తే వేరే అభియోగం తెచ్చుకోవాలి అని చెప్పుకున్నారు.

మేజస్ట్రేటు, ఈ న్యాయవాది వాదాన్ని ఆమోదించి, కొత్తసాక్ష్యాన్ని తెచ్చి, ఇప్పుడు ఈ అభియోగంలో దఖలు పరిచేందుకు వీలులేదు అని నిర్ణయించారు.

అంతకుముందు, ఈ అభియోగాన్ని ఇక్కడ విచారించవచ్చా రాదా అని కొంత తర్జన జరిగింది. నేరస్తుల తరఫు న్యాయవాది, కుట్ర బొంబాయిలో జరిగిందంటున్నారు గనుక, బొంబాయి రాష్ట్రంలో కోర్టులకు తప్ప, ఇక్కడ అమృతసర్ కోర్టుకు, ఈ కుట్రను విచారించే హక్కు లేదని వాదించారు. వాది తరఫు న్యాయవాది, ఈ కుట్ర పూర్తి కావడం, ఇక్కడ అత్తారి సరిహద్దుల్లో జరిగిందనున్నారు గనుక, అమృత్ సర్ జిల్లాలో ఆ అత్తారివున్నది గనుకను, ఈ కోర్టుకు, ఈ అభియోగాన్ని విచారించే అధికారం వున్నదని వాదించారు. మేజిస్ట్రేటు, ఈముగురు అభియోగుల మీద నేరాన్ని ఆరోపించడానికి తగినంత సాక్ష్యం కన్పిస్తున్నది గనుక, వారిమీద విదేశీ ద్రవ్య నిబంధనల చటం 23 సెక్షను ను, 23 (బి) సెక్షనుతో కలిపే ఐ. పి. సి 167-81-బి సెక్షను ఉపయోగించి, నేరాన్ని ఆరోపించవలసిందిగా తేల్చారు.

చెరుకుపల్లి

కావూరు శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలలో నాటకప్రదర్శనలలో పాల్గొన్న శ్రీ బి. యల్. నారాయణ నటనాప్రతిభకు ప్రశంసా సూచకంగా సువర్ణఘంటమును, దుశ్శాలువలను, గ్రామస్థులు బహూకరించారు.

పశ్చిమపాక్ మిశ్రమ ప్రభుత్వం

లీగును చేర్చుకోవటానికి రిపబ్లికన్ల వైముఖ్యం

అమృత్‌సర్, అక్టోబరు 23 : థామస్ దానా, అనే క్యూబా దేశస్థుడు, తాను, విదేశీద్రవ్య నిబంధనల చట్టం 23 (బి) సెక్షను వ్యతిరేకించి, భారతదేశంనుంచి 8 లక్షల 50 వేల 9 వందల రూపాయలను, 10 వేల 1 అమెరికన్ డాలర్లను, 250 పాకిస్తానీ రూపాయలను పుచ్చుకొని, రిజర్వు బ్యాంకు అనుమతి లేకుండా, 1957 జూన్ 23 న పాకిస్తాన్‌కు పోవడానికి ప్రయత్నించిన మాట నిజమేనని నేడు అమృత్‌సర్ అడిషనల్ జిల్లా మేజస్ట్రేటు కోరులో ఆమోదించాడు.

దానాతోపాటు ఈ అభియోగంలో లియోరాయ్‌ఫ్రే అనే అమెరికా అతను, మేషేబరూక్ అనే రష్యా యూదు గూడా వున్నారు. దానా, తాను, విదేశీ ద్రవ్యనిబంధనల చట్టం 23 (బి) సెక్షనును పాటించనిమాట నిజమే అయినా, భారతప్రభుత్వాన్ని మోసంచేద్దామనిగాని, విదేశీ ద్రవ్య నిబంధనలచట్టం సెక్షను 8 (2) క్రింద వున్ననిషేధాన్ని తప్పించుకుందామని గాని, తనకు లేదని కోర్టుకు తెలియజేశాడు.

దానా, ఈడబ్బుపుచ్చుకొని, అమెరికావాడైన, లియోరాయ్ ఫ్రేతో అతారిమార్గంద్వారా కాబులో పాకిస్తానకు పోతూవుండగా, ఈ ఇద్దర్ని పోలీసులు, జూన్ 23 నాడే అరెస్టు చేశారు.

రాయ్‌ఫ్రే, తాను పైనేరాలు చేసినట్లు ఒప్పుకోలేదు. రష్యా యూదు, మేషేబరూక్‌ను బొంబాయిలో అరెస్టు చేసారు. వీళ్లిద్దరితో కలిసి, ఈ డబ్బున్నూ బయటికి చేరవేయడానికి కుట్ర పన్నినట్లు, ఇతనిమీద నేరం ఆరోపించారు. అయితే, మేషే, ఇందులో కుట్రఏమీ లేదన్నాడు. దానా, రాయ్‌ఫ్రేలు కూడా, కుట్ర ఆరోపణను తిరస్కరించారు.

దానా అనే అతను ఇంకో గమ్మత్తు గూడా చేశాడు. పోలీసులు తన్ను అరెస్టు చేయగానే, తాను బ్రస్సెల్సులో వున్న క్యూబా రాయబారి స్వంత కార్యదర్శిని అని చెప్పి, అట్లాగే నటించాడు. ఇవ్వాళ్ళ, అసిస్టెంటు కష్టమ్సు కలెక్టరు శ్రీ బి. జి. పారెస్, కోర్టువారికి, ఒకదరఖాస్తు ద్వారా, ఈదానా అనే అతను, బ్రస్సెల్సులోని క్యూబారాయబారి కార్యాలయానికి సంబంధించిన వాడు కాదని, అట్లా అని అతణ్ణి అరెస్టు చేసిన అనంతరం జరిపిన పరిశోధనవల్ల తేలిందని, నివేదించారు. ఇతని ప్రయాణ పత్రాన్ని ఇప్పించవలసిందిగా, క్యూబా రాయబారిని కోరినమాట అబద్ధమే అని, ఇప్పుడు, దానా, ఈ రాకపు, క్యూబా రాయబారి కార్యాలయానికి ఏమీ సంబంధం లేదని గూడా తేలిందని చెప్పుకున్నారు. "అభియోగి అయిన దానా, భారత దేశానికి దొంగ ప్రయాణ పత్రాలతో వచ్చినట్లు ఇందువల్ల తేలుతోంది. ఈ విషయాన్ని గురించి ఇంకా పరిశోధన జరిపించవలసివుంది. కాబట్టి ఈ అభియోగాన్ని వాయిదా వెయ్యాలి" అని శ్రీ పారెస్ కోరారు.

అభియోగి తరఫు న్యాయవాది, ఇందుకు అభ్యంతరం చెప్పారు. దానాతరఫున, రాయ్‌ఫ్రే తరఫున కోర్టులో ఒక దరఖాస్తు వేశారు. వీరు ఇప్పటికి 4½ నెలలనుంచి ఖైదులో వుంటున్నారు గనుక, ఈ వాయిదా ఇచ్చేందుకు వీలులేదని, అట్లా ఇవ్వడం న్యాయం లేదనిందులో విన్నవించుకున్నారు. అదిగాక, ఇప్పుడు దానామీద తెచ్చిన ఈ ఆరోపణ కొత్తదికి; దాన్ని దీనిలో ముడిపెట్టేందుకు వీల్లేదు కావలస్తే వేరే అభియోగం తెచ్చుకోవాలి అని చెప్పుకున్నారు.

మేజస్ట్రేటు, ఈ న్యాయవాది వాదాన్ని ఆమోదించి, కొత్తసాక్ష్యాన్ని తెచ్చి, ఇప్పుడు ఈ అభియోగంలో దఖలు పరిచేందుకు వీలులేదు అని నిర్ణయించారు.

అంతకుముందు, ఈ అభియోగాన్ని ఇక్కడ విచారించవచ్చా రాదా అని కొంత తర్జన జరిగింది. నేరస్తుల తరఫు న్యాయవాది, కుట్ర బొంబాయిలో జరిగిందంటున్నారు గనుక, బొంబాయి రాష్ట్రంలో కోర్టులకు తప్ప, ఇక్కడ అమృతసర్ కోర్టుకు, ఈ కుట్రను విచారించే హక్కు లేదని వాదించారు. వాది తరఫు న్యాయవాది, ఈ కుట్ర పూర్తి కావడం, ఇక్కడ అత్తారి సరిహద్దుల్లో జరిగిందనున్నారు గనుక, అమృత్ సర్ జిల్లాలో ఆ అత్తారివున్నది గనుకను, ఈ కోర్టుకు, ఈ అభియోగాన్ని విచారించే అధికారం వున్నదని వాదించారు. మేజిస్ట్రేటు, ఈముగురు అభియోగుల మీద నేరాన్ని ఆరోపించడానికి తగినంత సాక్ష్యం కన్పిస్తున్నది గనుక, వారిమీద విదేశీ ద్రవ్య నిబంధనల చటం 23 సెక్షను ను, 23 (బి) సెక్షనుతో కలిపే ఐ. పి. సి 167-81-బి సెక్షను ఉపయోగించి, నేరాన్ని ఆరోపించవలసిందిగా తేల్చారు.

నియోజక వర్గాల చట్టం రద్దు

కరాచీ, అక్టోబరు 21 : నియోజక వర్గాల చట్టాన్ని రద్దుచేసి, దేశం అంతటా ప్రత్యేకనియోజకవర్గాలను ప్రవేశపెట్టే ఉద్దేశ్యంతో వచ్చేనెల 15 ఆ ప్రాంతాల పాకిస్తాన్ పార్లమెంటు సమావేశం కావచ్చునని అధికారులు తెలియజేశారు. ఇలాంటి శాసనాన్ని రాష్ట్ర శాసన సభలతో సంప్రదించకుండా, పార్లమెంటు పరిశీలించవచ్చునా అన్న సందేహాన్ని చాలామంది న్యాయశాస్త్ర నిపుణులు వ్యక్తం చేస్తున్నారు.

పార్లమెంటు, రాష్ట్ర శాసనసభలతో సంప్రదించిన మీదట, యీ నియోజకవర్గాల అంశాన్ని పరిష్కరించాలని పాకిస్తాన్ రాజ్యాంగం గూడా నిర్దేశిస్తున్నది.

అయితే రాజ్యాంగం క్రిందటి సంవత్సరం తయారైంది కాబట్టి, యీ అంశంపై రాష్ట్ర శాసనసభల అభిప్రాయాలను తెలుసుకోవలసిన అవసరం లేదని కొందరు అభిప్రాయపడుతున్నారు.

కొత్త ప్రభుత్వం, యీ అభిప్రాయాన్నే స్వీకరించి, యీ విషయమై తన నిర్ణయాలను బట్టి వ్యవహరిస్తుందని కొన్ని వర్గాలవారు తెలుపుతున్నారు.

ప్రత్యేక నియోజకవర్గాలకు అవామీ ప్రతిఘటన

ఢాకా, అక్టోబర్ 21 : ప్రత్యేక నియోజకవర్గాలను తిరిగి ఏర్పాటు చేయాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రతిఘటించటానికి ఒక ఉద్యమాన్ని లేవదీయాలని జాతీయ అవామీ పక్షం నిర్ణయించింది.

సమావేశాలు, ఊరేగింపులు కరపత్రాల ద్వారా, కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని సమీకరించాలని తూర్పు పాకిస్తాన్ జాతీయ అవామీపక్షం సంయుక్త కార్యదర్శి శ్రీ అబ్దుస్ సమద్, పార్టీ అన్నిశాఖలను ఆదేశించారు.

పెషావర్‌కు భషానీ ప్రయాణం

జాతీయ అవామీపక్ష కేంద్ర సంఘం తొలి సమావేశానికి అధ్యక్షత వహించే నిమిత్తం పార్టీ నాయకుడు మౌలానా భాషానీ రేపు పెషావర్‌కు బయలుదేరి వెళ్తున్నారు. సమావేశం యీ 26 న ఆరంభం అవుతుంది.

శ్రీ భాషానీ నవంబర్ 10 పెషావర్ నుంచి కరాచీ వెళ్ళి అక్కడినుంచి పశ్చిమ పాకిస్తాన్‌లో పర్యటిస్తారని తెలుస్తున్నది.

13 వ మంత్రి ఫరీద్ అహమద్

కరాచీ, అక్టోబరు 23: తూర్పు పాకిస్తాన్ నిజామీ ఇస్లామీ పక్షానికి సంబంధించిన శ్రీ ఫరీద్ అహమద్‌ను, శ్రీ చుండ్రిగర్ 4 పక్షాల మిశ్రమ మంత్రి వర్గంలో 13 వ మంత్రిగా ఈ వేళ ప్రమాణస్వీకారం చేశారు.

శ్రీ ఫరీద్ అహమద్ వయస్సు 35 సంవత్సరాలు. పాకిస్తాన్ జాతీయ శాసనసభలో ఈయన ప్రముఖసభ్యులు. వీరిని మంత్రిగా నియమించడంతో నిజామీ ఇస్లామీపక్షం మిశ్రమ మంత్రి వర్గంతో చేతులు కలిపింది.

త్వరలోనే ఇంకొక మంత్రినికూడా నియమించవచ్చునని అనుకుంటున్నారు. ప్రధాని శ్రీ చుండ్రిగర్ రిపబ్లికన్ పక్షం హిందూ సభ్యుడు శ్రీ దత్తాతో ఈ విషయమై సంప్రతింపులు జరుపుతున్నారు.

శ్రీ ఫరీద్ మంత్రివర్గంలో ప్రవేశించడంతో ప్రధానమంత్రి కౌక, పశ్చిమ పాకిస్తాన్‌మంత్రులు ఏడుగురు, తూర్పు పాకిస్తాన్ మంత్రులు ఆరుగురు మంత్రి వర్గంలో ఉన్నారు. శ్రీ దత్తా మంత్రి వర్గంలో జేరడం నిజ్చయమే అని అనుకుంటున్నారు. శ్రీ దత్తా మంత్రి వర్గంలో జేరడంతో తూర్పుపాకిస్తాన్, పశ్చిమ పాకిస్తాన్ మంత్రుల సంఖ్య సమానంగా ఉండాలనే సిద్ధాంతానికి సాఫల్యం ఏర్పడగలదని అనుకుంటున్నారు.

రాష్ట్రవార్తలు

విజయవాడ

దేశీయ వైద్య సంఘ అధ్యక్షుల సభ జరిగింది. శ్రీ దాక్టర్ వెంకటరామానుజమూర్తి అధ్యక్షత వహించారు. శ్రీ అవనిగడ్డ నాగభూషణం స్వాగతమిచ్చారు. శ్రీ మోహన్ మాట్లాడుతూ ఆయుర్వేద సంస్థ ప్రథమ సమావేశ విశేషాలు తెలిపారు. ఆసవారిష్టల తయారీపై కేంద్ర విధిస్తున్న నిర్బంధాలను ఆ సమావేశం వర్జించిందనీ, ప్రభుత్వ దృష్టికి తీసుకు రావడానికి నిశ్చయించారనీ చెప్పారు. శ్రీ పిళ్లా అప్పలనరసయ్య పాత్రుడు శ్రీ దాశ్యం వెంకటరామానుజమూర్తి మాట్లాడారు. శ్రీ నాగభూషణం ఆయుర్వేద సంస్థ నిర్మాణంలో కొన్ని లోపాలు జరిగినవన్నారు.

* * *

పట్టణ ఉపాధ్యాయ సంఘ సమావేశం శ్రీ వి. ఆర్. బ్రహ్మానందరావు అధ్యక్షతనిస జరిగింది. శ్రీ కొండారెడ్డి (జాతీయ పౌరుపుపత్రాల సహోద్యోగి.) పౌరుపు ఉద్యమానికి సహకారం అర్థించారు. గ్రాంటు పొందాలంటే ఉపాధ్యాయులకుకూడా అదనపు కరవుబత్తెం రు 6 ఇవ్వాలని కోరుతూ తీర్మానించారు.

* * *

జనసంఘ కార్యకర్తలు యీ నెల 13 న సమావేశమై పురపాలక ఎన్నికలలో అనుసరించవలసిన విధానం నిర్ణయించడానికి ఒక కార్యాచరణసంఘం ఎన్నుకున్నారు. అధ్యక్షులు-శ్రీ బోసు వెంకటేశ్వరరావు, కార్యదర్శి-శ్రీ బాయన అప్పారావు, సభ్యులు-శ్రీయుతులు గుడివాడ రామారావు, మద్దూరి శ్రీ రామమూర్తి, త్రిపురమల్లు నాగేశ్వరరావు, పీతేపల్లి కాశీ విశ్వేశ్వర శర్మ.

* * *

శ్రీ కాకాని వెంకటరత్నం అధ్యక్షతన జిల్లా, తాలూకా, పట్టణ, కాంగ్రెసు సంఘాల అధ్యక్ష, కార్యదర్శుల సమావేశం యీ నెల 16 న పట్నాను కృష్ణాకాంగ్రెసు కార్యాలయంలో జరిగింది. శ్రీ చల్లపల్లి కాంగ్రెసు నియమావళి మార్పులను వివరించారు. శ్రీ వేమూల సూర్యయ్యవారి ప్రసంగం తెలుగులోకి తర్జుమాచేశారు. శ్రీ రేబాల బుచ్చిరామశేషయ్య శ్రేష్ఠి వందనసమర్పించారు.

గుడివాడ

సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. అప్పారావు తమ సిబ్బందితో యీనెల 9 రాత్రి ఒక ఇంటిపై దాడి చేసి 123 తులాలు గంజాయి పశపర్చుకున్నారు. ఇద్దరిని అరెస్టుచేశారు. లింగాల, మండివల్లి, దొండపాడు, గ్రామాలపై దాడి చేసి 2 గ్యాలన్ల సారా, 26 గ్యాలన్ల ఊట స్వాధీనపర్చుకున్నారు.

* * *

ముస్లిమ్ యువజనసంఘం అధ్యక్షుడు జనాబ్ ఎస్. కె. ఎస్. హుస్సేన్ సాహెబ్ అధ్యక్షతన ఈనెల 12 న బహిరంగసభ జరిగింది. మహమ్మదు ప్రవక్త జీవితవిశేషాలను శ్రీయుతులు వి. రామప్రభు, అబ్దుల్‌రబీబ్ సాహెబ్ గారలు వివరించారు. ఆటల పోటీలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులను శ్రీ అన్సారీ పంచిపెట్టారు. జనాబ్ షేక్ మదీన్ సాహెబ్ వందనసమర్పణ చేశారు.

* * *

శ్రీ యోగా, చిత్రదుర్గం, బళ్లారి, రాయచూరు, గుల్బర్గా, బీదర్, జిల్లాల విద్యార్థులకు విలువగుండేందుకు దక్షిణ భారత హిందీ ప్రచార సభ ఇక్కడ ఒక ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటుచేసింది. దీనికి యీనెల 16 న శ్రీ టేకూరు సుబ్రహ్మణ్యం ప్రారంభం చేశారు. శ్రీ టి. బి. శేషరావు నివేదిక చదివారు. శ్రీ డి. యస్. హనుమంతరావు సహకారానికి అభినందించారు. శ్రీ శ్రీకాంతశాస్త్రి పాఠ్యక్రమంలో హిందీస్థానం గురించి మాట్లాడారు. శ్రీ టేకూరు సుబ్రహ్మణ్యం అర్హతా పత్రాలు పంచిపెట్టారు.

జమ్మలమడుగు

ఉన్నత పాఠశాలలో శ్రీ కె. వరదారెడ్డి అధ్యక్షతన శ్రీ ఎల్. సంజీవరాయ గణిత ప్రదర్శనం చేశారు. అంధులైన వీరు ఫీజేలు వాయిస్తూ కోట్లసంఖ్యలో క్షేత్రగణితము, కాలముపని, యుక్తి లెక్కలు, నాలుగు సూత్రములు ఒక్క క్షణములో జవాబులు చెప్పారు. శ్రీ ఆర్. వి. శేషన్న మాట్లాడుతూ వారి మేధాశక్తిని ప్రశంసించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు వారిని సన్మానించారు.

* * *

బాలికోన్నత పాఠశాలలో ఆంధ్ర సారస్వతసమితికి శ్రీ కె. సుబ్బనరసింహశర్మ ప్రారంభోత్సవం జరిపారు. శ్రీ యం. మునయ్య అధ్యక్షతవహించారు. అధ్యక్షులు మాట్లాడుతూ స్త్రీలుకూడ పురుషులతోబాటు సారస్వత రంగంలో ముందంజవేసి భాషాభివృద్ధికి కృషి చేయాలనికోరారు. కుమారి ఐ. వెంకటలక్ష్మమ్మ వందన సమర్పించింది.

జగ్గయ్యపేట

శ్రీ గోపాలకృష్ణ సహకార పరపతి సంఘం సమావేశం శ్రీ అలాసపురి రాజయ్య అధ్యక్షతన జరిగింది. ఇక నుంచి గోపాలకృష్ణ విశాల సహకార సంఘంగా వ్యవహరించాలని, షేర్ మహమ్మద్ పేట, అనుమంచిపల్లె, చిల్లకల్లు, కాకారి అగ్రహారం, జయంతిపురం, గ్రామాల భూములు హామీపై కూడా అప్పులివ్వాలని నిశ్చయించారు. ఇందుకనుమతించాల్సిందిగా విజయవాడలోని సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రారును కోరుతూ తీర్మానించారు.

తురంగి

కమ్యూనిస్టు యూనిటీ సెంటరు ఆధ్వర్యాన యీనెల 16 న బహిరంగ సభ జరిగింది. శ్రీ సి. వి. కె. రావు అధ్యక్షత వహించారు. వారు ప్రసంగిస్తూ నిరుద్యోగ సమస్య వానాటికీ తీవ్రరూపం దాల్చుతోందని ప్రభుత్వం ఏమీచేయలేక పోత

పాలేరుపై వంతెన కట్టడానికి 550 వేలు

రాష్ట్రప్రభుత్వం మంజూరు

హైదరాబాదు, అక్టోబరు 24: హైదరాబాదు మచిలీపట్నం రోడ్డుపైన నల్గొండ జిల్లాలోని పాలేరుపై వంతెనను పునర్నిర్మించడానికి ప్రభుత్వం రూ 550 వేలు మంజూరుచేసింది.

ఇటీవలి వరదలవల్ల ఈవంతెన బాగా దెబ్బ తిన్నది. రోడ్డునుకూడా అక్కడక్కడ మరమ్మతు చేయించే విషయం కూడా ప్రభుత్వము శ్రద్ధగా ఆలోచిస్తున్నదని రహదార్ల శాఖ మంత్రి శ్రీ ఎం. నరసింగరావు చెప్పారు.

ఈ రోడ్డు మునగాలలంక ప్రాంతములో 8 మైళ్ళమేర, జగ్గయ్యపేట వద్ద 7 మైళ్ళు, కంకిపాడు పామర్రుల మధ్య 16 మైళ్ళు మొత్తం 81 మైళ్ళమేర కొడిపోయింది.

శ్రీకాకుళం నుంచి విజయవాడ దాకా, రోడ్లను, వంతెనలను తనిఖీ చేసి శ్రీ నరసింగరావు మంగళవారం నాడు రాజధానికి వచ్చారు.

19వ తేదీన ఇచ్ఛాపురంలో ఒరిస్సా ప్రభుత్వ రహదార్ల శాఖామంత్రి శ్రీ లింగరాజ పాణిగ్రాహిని కలుసుకుని, శ్రీ నరసింగరావు ఆంధ్ర ఒరిస్సా రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాలలోని రోడ్ల మరమ్మతు విషయం చర్చించారు.

ఇచ్ఛాపురం మళ్ళింపు రోడ్డు అనేక చోట్ల రెండు రాష్ట్రాలకు సంబంధించినదుతుంది. అందుచేత రెండు రాష్ట్ర ప్రభుత్వాలు తమకు పట్టదన్నట్లుగా ఈ రోడ్డును నిర్లక్ష్యం చేశాయి. ఉభయప్రభుత్వాలు ఈ రోడ్డును చక్కగుమేర, అభివృద్ధి చేసి బాగా నిర్వహించాలని, యీ మంత్రులు అంగీకరించారు ఈ రోడ్డు మొత్తం నిడివి 8 మైళ్లు కిలోమీటర్లు. ఇందులో సగం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించాల్సి ఉంటుంది.

గోస్తనీ వంతెనలు

విజయవాడ వద్ద గోస్తనీ నదిపైన కట్టే రెండు వంతెనలు నవంబరు 15 వ తేదీ కల్లా పూర్తిఅవుతాయని, చంద్రావలిపై కట్టే మరో వంతెన పాలకొండవద్ద నాగావళిపై కట్టే వంతెన వచ్చే జూన్ నాటికి సిద్ధం కావచ్చని శ్రీ నరసింగరావు చెప్పారు.

వాలేరులోని వైద్య కళాశాల అధికారులు కళేబర అవయవనిర్మాణ విభాగానికి ప్రత్యేక భవనాలు కావాలని, కళాశాలలోని 600 మంది విద్యార్థులకు ఇరకాటం ఎక్కువ వసతి చూపాలని అడిగారు. ఈ విషయం సానుభూతితో పరిశీలిస్తామని శ్రీ నరసింగరావు హామీ ఇచ్చారు. విశాఖపట్నం ప్రాంతంలో భవనాల నిర్మాణం, శ్రీకాకుళంలో కలెక్టరు కార్యాలయ భవన నిర్మాణం చురుకుగా సాగుతున్నందుకు సంతృప్తి పడ్డారు. మాచ్‌ఖండ్ ప్రాజెక్టుకు వెళ్లి, అక్కడ ప్రస్తుతం యేర్పాటు చేస్తున్న మూడు టర్బైన్‌లను చూచారు. ప్రాజెక్టు పని బాగా జరుగుతున్నందుకు సంతృప్తి వెల్లడించారు.

పంపాబాదులో కుటీర పరిశ్రమల కేంద్రం

ప్రధాన కార్యదర్శిచే ప్రారంభం

హైదరాబాదు, అక్టోబరు 23:— ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. పి. పాయ్ శనివారంనాడు పంపాబాదులో కుటీర పరిశ్రమలు, పరిశ్రమల కేంద్రానికి ప్రారంభోత్సవం జరిపారు.

పరిశ్రమలశాఖ డైరెక్టరు శ్రీ కె. వి. విద్యాసాగర్ ప్రధాన కార్యదర్శికి స్వాగతంఇచ్చి కేంద్ర నిర్వహణ వివరాలను తెలియజేశారు.

వృత్తివారీగా జనాభా వివరాలను సేకరించి వారికి ఏదో ఒక పరిశ్రమలో శిక్షణకు అవకాశం కల్పించటం సమాజ వికాస కేంద్రాలలో కుటీర పరిశ్రమల కార్యక్రమంలోని ప్రత్యేకతగా వుంది. పంపాబాదు కేంద్రంలో కమ్మరం, వడ్రంగం, చేనేత, తోళ్ళపరిశ్రమలో శిక్షణకు అవకాశం వుంది.

ఒకప్రక్క అంబర్ చర్కామీద పడకటం చూసి ప్రధాన కార్యదర్శి మెచ్చుకున్నారు. రోజుకు రెండు రూపాయలు సంపాదించుకుంటున్నానని, పడికిన నూలును ఖాదీసమితి తీసుకుంటోందని తెలుసుకొని చాలాసంతోషించారు.

ఆంధ్ర విద్యార్థి విజ్ఞాన సమితి

మద్రాసు, అక్టోబర్ 24: ఆంధ్ర విద్యార్థి విజ్ఞాన సమితి సాంస్కృతిక వారోత్సవముల సందర్భమున, సంగీత, వ్యాసరచన, నృత్యపోటీలు మద్రాసు సి. పి. టి. యం. కళాశాల పానగల్లు హాలులో నవంబరు 2, 3, 9 తేదీలలో జరుగును. సాంస్కృతిక వారోత్సవములు నవంబరు 7 తేదీ నుండి 11 తేదీ వరకు జరుగును. ఈ సందర్భములో నాట్యము, ఏకాంకిక నాటికలు ఏకపాత్రాభినయములుండు పోటీలు జరుగగలవు. ఆంధ్ర, శ్రీవేంకటేశ్వర, ఉస్మానియా విశ్వవిద్యాలయములలోని కళాశాలలవిద్యార్థులు పాల్గొనవచ్చును. పై పోటీలలో పాల్గొను విద్యార్థులు తమ దరఖాస్తులను నవంబర్ 2 తేదీలోగా కార్యదర్శికి చేరునట్లు పంపాలి.

చెన్నరాయస్వామి గుడి రిజర్వాయర్

అనంతపురం, అక్టోబరు 22: చెన్నరాయస్వామిగుడిరిజర్వాయరును ముఖ్యమంత్రి నిన్న తనిఖీచేశారు. నిర్మాణం దాదాపు పూర్తికావచ్చిందని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డికి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ తిమ్మరాజు వివరించారు.

చెన్నరాయస్వామిగుడి రిజర్వాయరు తనకల్ ఫిర్కాకు ఉపయోగపడుతుంది. ఇది మధ్యరకం ప్రాజెక్టు, రెగ్యులేటర్ తూములకు తలుపులను అమర్చటం మాత్రమే ఇక జరగవలసిన పని. మిగతా నిర్మాణమంతా దాదాపు పూర్తిఅయిందని ముఖ్యమంత్రికి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ తిమ్మరాజు చెప్పారు. ప్రస్తుతం వానలు లేక రైతులకు ఇబ్బందిగావున్నది. కనుక పాపాఘ్నినది నీటిని ఇక్కడ నిలవచేసి ఆహారధాన్యాలను పండించే చేలకు సప్లయిచేసే యేర్పాట్లు జరుగుతున్నవి. ఈ రిజర్వాయరు నిర్మాణం పర్యవసానంగా గ్రామాలు మునిగిపోవడం, కుటుంబాలు నిర్వాసులు కావడంవంటి వేమీ జరగవు.

వీలైతే రెండువపంటను పండించటానికి వీలుగా ఇప్పుడు అక్కడ తాత్కాలికంగా నిర్మించదలచిన గోడల ఎత్తును ఇప్పుడు సంకల్పించిన దానికంటే మూడు అడుగులు పెంచేటట్టు ఉత్తరువులు జారీ చేయవలసినదిగా ముఖ్యమంత్రికి ఈ ప్రాజెక్టు వల్ల ప్రయోజన పడే పన్నెండు గ్రామాల రైతులు విజ్ఞప్తి చేశారు,

రెండు నెలల్లో ప్రాజెక్టు నిర్మాణమంతా పూర్తి అయ్యేటట్టు చూడవలసినదిగా, అట్లా సాధ్యం కాకపోతే నీటి ఎద్దడినుంచి రైతులను కాపాడడానికి వీలుగా తాత్కాలికంగా గోడలను నిర్మించ వలసినదిగానూ ఇంజనీర్లను ముఖ్యమంత్రి ఆదేశించారు.

తనకల్ గ్రామంలో గ్రామ పంచాయతీ, ఫిర్కా కాంగ్రెసు, గీత కార్మికులూ, ఇంకా ఇతర సంఘాలూ ముఖ్యమంత్రికి విజ్ఞప్తులను సమర్పించినవి. ఆ ప్రాంతంలోని దాదాపు 25 గ్రామాలకు ఉపయోగపడేటట్టు తనకల్‌లో ఉన్నత పాఠశాలను ఏర్పాటు చేయించ వలసినదిగా విజ్ఞప్తులలో ముఖ్యమంత్రిని కోరారు. పోలీసు సేవను వ్యవసాయశాఖ డిమాన్‌స్ట్రేటరు తపాలా కార్యాలయాలకు ఉచితంగా భవనాలను ఇస్తామని వాగ్దానం చేశారు. వ్యవసాయ వసరాలకు విద్యుచ్ఛక్తిని సప్లయి చేయించవలసినదిగా విజ్ఞప్తి చేశారు. రోడ్లను వేయించడానికి ఆర్థిక సహాయం ఇప్పించవలసినదిగా కోరారు. ప్రభుత్వ కార్యాలయాలకు కావలసిన భవనాలను ఉచితంగా ఇస్తే ఉన్నత పాఠశాలను ఏర్పాటు చేయించే సంగతిని ఆలోచిస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఉన్నత పాఠశాలను ఏర్పాటు చేసేందుకు విరాళాలను త్వరగా సేకరించవలసినదిగా గ్రామస్థులకు విజ్ఞప్తి చేశారు. (స్వ.వి.)

మెట్టభూములకు గరిష్ఠప్రమాణం నిర్ణయించరాదు

ప్రభుత్వానికి విజ్ఞప్తి

ఏలూరు, అక్టోబరు 20: నమ్మకంలేని జలధారాలపై ఆధారపడి సేద్యం చేయవలసినఆంధ్రప్రాంతంలో మెరకభూములకు భూమిసంస్కరణలను వర్తింపచేయవద్దనీ, గరిష్ఠప్రమాణం నిర్ణయించవద్దనీ ప్రభుత్వానికి సర్కారు జిల్లాల మెరక భూముల రైతులమహాసభ విజ్ఞప్తిచేసింది. శ్రీ కె. వి. ఆర్. కొండలరావు అధ్యక్షతవహించారు.

మెట్టభూములకు కూడా గరిష్ఠప్రమాణం నిర్ణయించక తప్పదని ప్రభుత్వం భావించితే శ్రీ లక్కరాజు సుబ్బారావు సంఘం నివేదికలోని సూచనలప్రకారం చేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరారు. ఆ సూచనలకు భిన్నంగా ఇప్పుడు నిర్ణయంచేయటం మెట్టభూముల రైతులకు అన్యాయమే చేయటం అవుతుందని తీర్మానంలో వివరించారు. సర్కారు జిల్లాలలోని మెట్టభూముల రైతుల సంఘానికి ఈక్రింది కార్యవర్గం ఎన్నికైనారు: అధ్యక్షుడు-శ్రీ కె.వి. ఆర్. కొండలరావు, ఉపాధ్యక్షుడు-శ్రీ ఇనుగంటి పాపారావు, ప్రధాన కార్యదర్శి శ్రీ దిగవల్లి వెంకటరత్నం, సహాయ కార్యదర్శి శ్రీ మానం వెంకట రామయ్య. (స్వ. వి.)

శ్రమదానం

భీమవరం, అక్టోబర్ 23: ఈ పట్టణంలోని రెండవ వార్డు ప్రజలూ, ఉపాధ్యాయులూ, పురపాలక సంఘ ఉద్యోగులూ కలిసి ఎల్. జి. చానలు వంతెనను బాగుచేశారు. కట్టను వెడల్పు చేసి బాటను నిర్మించారు.

సభలు-సమావేశాలు

గుంటూరుజిల్లా గ్రామోద్యోగుల సంఘ కార్యవర్గ సమావేశం ఈనెల 29వ తేదీ మధ్యాహ్నం గుంటూరులో శాసన సభ్యుడు శ్రీ బి. వి. శివయ్య అధ్యక్షతను జరుగుతుందని కార్యదర్శి శ్రీ బి. వెంకటేశ్వరరావు ప్రకటించారు.

* * *

ఆంధ్రరాష్ట్ర కిసాన్ సమ్మేళనం కార్యవర్గ సమావేశం ఈనెల 31వ తేదీన హైదరాబాదులో జరుగుతుందని అధ్యక్షుడు శ్రీ గొర్రెపాటి వెంకట సుబ్బయ్య ప్రకటించారు.

సహకార సేద్యానికి, భూసంస్కరణలకు సంబంధంలేదు

భారత్ కిసాన్ సమ్మేళన్ అధ్యక్షుడు రంగా ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబరు 24: "ప్రణాళికల రచనా సంఘంతో ఒక్క విషయంలో నాకు తేడా వుంది. అది భిన్న భూఖాముందులను నిర్మూలించి వారి స్థానే సహకారక మతాలను, గ్రామ పంచాయతీ భూస్వామ్యాన్ని ఏర్పాటు చేయాలనే సూచన. ఈ సూచనకు భూసంస్కరణలకు సంబంధం లేదని నా అభిప్రాయం. కనుక నన్ను భూసంస్కరణలకు వ్యతిరేకినని రాజకీయ పక్షాలకు చెందిన వారు ప్రచారం చేయటం న్యాయంకాదు." అని భారత కిసాన్ సమ్మేళనం అధ్యక్షుడు శ్రీ యన్. జి. రంగా ఒక ప్రకటన చేశారు.

ప్రకటనలో వారు ఇంకా ఇల్లా అన్నారు: "నేను భూ వసతికి గరిష్ఠ ప్రమాణం నిర్ణయానికి వ్యతిరేకిని కాను. కనీస కమతానికి అయిదు రెట్లు వుండాలని చెపుతూ వచ్చాను. ద్వితీయ ప్రణాళికలో రచనా సంఘం భూ వసతి ప్రమాణాన్ని ఆరు రెట్లు వుంచటానికి అంగీకరించింది. కనుక ఈ విషయంలో వారితో నాకు పేచీలేదు. రైతు వారీ ప్రాంతాల్లోని కౌలుదార్లకు రక్షణ కల్పించాలని 1955 నుండి చెపుతూవున్నందున ఆ విషయంలో కూడా వారితో నాకుతిగాదాలేదు. నేడాల్లా చిన్న భూస్వాములను నాశనం చేసి వారి స్థానే కనీస కమతాలను సహకార సేద్యాన్ని, గ్రామ పంచాయతీ భూస్వామ్యాన్ని ఏర్పాటు చేయాలనే సూచనతో నాకు తేడా వస్తున్నది. దీనికి భూసంస్కరణలకు సంబంధంలేదని నా అభిప్రాయం. కనుక రాజకీయ పక్షాలకు చెందిన కొందరు నన్ను భూ సంస్కరణలకు వ్యతిరేకినంటూ ప్రచారం చేయటం న్యాయంకాదు. భూ సంస్కరణల చరిత్రను గమనించేవారికి 1931 నుండి జమీందారీల రద్దుకు, దళారీలరద్దుకు, కౌలుదార్ల రక్షణకు, భూవసతి గరిష్ఠ ప్రమాణం నిర్ణయానికి నేను ఎన్ని అష్టకష్టాలుపడి పనిచేశానో తెలుస్తుంది.

ఈ సందర్భంలో చిన్న భూస్వాములను నిర్మూలనం చేయాలనే ప్రతిపాదన అసలు భూసంస్కరణ క్రిందకు వస్తుందా, అది అభ్యుదయ కరమైనా చర్య అవునాకాదా అనే విషయాన్ని పరిశీలించవలసి వుంది.

ప్రత్యామ్నాయ వృత్తులను చూపించకుండా గిట్టుబాటుగా లేదని చెప్పి వానినిహడా తీసివేసి సహకార కమతంగానో, గ్రామపంచాయతీ కమతంగానో ఏర్పడి బలసిందిగా చిన్నభూస్వాములను కోలటంలో న్యాయమేమిటో అర్థం కాకుండా వుంది. సంఖ్యలో తక్కువైనా నిస్సహాయులైన వ్యవసాయ కూలీలకు సహాయం చేసేవిషయంలోనే అసమర్థతను రచనా సంఘం చూపించింది. భూమి పునర్విభజనవల్ల వ్యవసాయకూలీల్లో అయిదు నెలల నిరుద్యోగ సమస్య పరిష్కారం కాదనిరచనాసంఘమే అంగీకరించింది.

ఈ పరిస్థితులలో భూస్వాములను వున్న కొద్ది జీవనోపాధిని వదులుకొని సహకార కమతం; పంచాయతీ కమతంపేర నిరుద్యోగులలో కలిసి పొమ్మనటం సంస్కరణ కాజాలదు. అభివృద్ధి పందాకూడా కాదు.

పోయే చిన్న భూస్వాములు చాలా కొద్దిమందిగా వుంటారనీ, కనీస కమతాలుగా మార్చి గరిష్ఠ ప్రమాణం నిర్ణయించటంవల్ల రైతుల సమస్య తీరిపోతుందనే దురభిప్రాయం ఒకటి వుంది. 1953-54 లో రచనా సంఘం తయారు చేయించిన కమతాల వివరాలే ఈ అభిప్రాయాన్ని బలపర్చవు. ఆంధ్ర ప్రాంతంలో 15 యకరాలలోపు వున్న కుటుంబాలు 90%, బొంబాయిలో 81%, మధ్యప్రదేశ్‌లో 87% మదరాసులో 91% రాజస్థాన్‌లో 2% వున్నాయి. మొత్తం కమతాలన్నింటిలో సాగుభూమిలో 40 నుండి 50% భూమి వీరిక్రింద వుంది. కనీస కమతాలుగా పెద్ద కమతాలుంగా ఏర్పాటు చేసినందువల్ల తక్కువ మందికి పని లభిస్తుంది.

భూవసతికి గరిష్ఠ ప్రమాణం నిర్ణయించే విషయంలో కౌలుదార్లకు రక్షణ కల్పించే విషయంలో అభిప్రాయ భేదం ఏమీ లేదు. దాదాపు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఇందుకు అవసరమైన శాసనాలు చేశాయి లేకపోతే చేస్తారు. కౌలుదారీ శాసనాలవల్ల 15 యకరాలలోపు వారికి, ప్రత్యేక పరిస్థితులలో తప్ప స్వంతి వ్యవసాయమే చేసుకుంటారు గనుక, ఏమీ ఇబ్బంది రాదని శేఖులవల్ల తెలుస్తోంది. ఇంతవరకు ఎక్కడా గరిష్ఠ ప్రమాణం కనీస కమతానికిమూడు రెట్లకు తక్కువ మూడవరాలేదు. 80 యకరాలకు లోబడినవారు 94 నుండి 97% వరకు వుంటారు. కనుక రచనా సంఘం ప్రతిపాదనలు 8 నుండి 6% భూకమతాలకు మాత్రం వర్తిస్తాయి. మాకందరికీ ఇది సమ్మతమే కాని రచనా సంఘానికి కావలసింది ఇది కాదు. స్వంతసేద్యం చేసుకునే నూటికి 80 నుండి 90 వరకు వున్న చిన్న భూస్వాముల నిర్మూలనా కార్యక్రమానికి పూనుకు నేముందు, సహకార కమతాలు, పంచాయతీ కమతాలను ఏర్పాటుచేసేముందుసోవియట్ రష్యా, చైనాలో కూడా రైతులను అయిదేళ్ళలోపు భూమిని స్వంతిసేద్యం కోసం వుంచుకోనిచ్చారనే విషయాన్ని మరచిపోతున్నారు. చిన్న భూస్వాములు ఎక్కువ పండించగలరని కూడా తేలింది. మన భూస్వాములలో ఈ తరగతి క్రిందకి వచ్చేవారు నూటికి 51 నుండి 67 వరకు వుంటారు. కనుక వీరిని నిర్మూలించటం సంస్కరణ ఎల్లా అవుతుందో, అభ్యుదయకర్య ఎల్లా అవుతుందో అర్థం కాదు.

ఈ సందర్భంలో 10 ఎకరాలలోపు కమతాలు తమ రాష్ట్రంలో 98% వరకు వున్నందున సహకార సేద్యం పనికిరాదంటూ కేరళ కమ్యూనిస్టు ముఖ్యమంత్రి బెలిబు చ్చిన అభిప్రాయాన్ని గమనించటం అవసరం.

చెరుకు, జనుము, ప్రత్తి పండే భూములకు గరిష్ఠప్రమాణం అవసరం లేదనీ, పటణాల్లో ఆస్తికి పరిమితి అవసరం లేదనీ రచనాసంఘంచేసే ప్రతిపాదనలను ఎవరైనా ఎల్లా సమర్థించగలరు?

మాకు చిన్న భూస్వాములను నాశనంచేసే సంస్కరణలుగాక వారిని బలపరచే సంస్కరణలు కావాలి. మాకు భూమి అభివృద్ధిసంఘాలు, సలహా సహకారసంఘాలు కావాలి."

అంతర్జాతీయ రెడ్‌క్రాస్ మహాసభ

ఆహ్వానానికి 83 దేశాల ఆమోదం

న్యూఢిల్లీ, అక్టోబరు 24: అంతర్జాతీయ రెడ్‌క్రాస్ మహాసభలో పాల్గొనేందుకు 83 దేశాలు ఆమోదించాయని భారత రెడ్‌క్రాస్ సంస్థ అధ్యక్షురాలు రాజకుమారి అమృత్ కౌర్ తెలిపారు.

ఇదివరలో ఈసమావేశాలలో పాల్గొన్న అత్యధిక దేశాల సంఖ్య 68. కమ్యూనిస్టు చైనా, ఫార్మోజా ప్రభుత్వాలకు రెండింటికీ ఆహ్వానాలు పంపామనీ, మరొకరికి పంపిన ఆహ్వానానికి ఉభయులూ నిరసన తెలిపారనీ ఫార్మోజా ఈ సమావేశానికి హాజరు కారాదని నిశ్చయించిందనీ, కాని చైనా పాల్గొంటుందనీ ఆమె తెలిపారు.

ఈ సమావేశం ఇక్కడ సోమవారం నుండి ప్రారంభం ఔతుంది. అణ్వస్త్రాలవల్ల ప్రజలకు ప్రమాదంలేకుండా ఉండే విషయమై ఈ సమావేశం ఒక క్రొత్త విధానాన్ని రూపొందిస్తుందని తెలుస్తోంది. ఈ సమావేశం నిర్ణయాలను అమలు జరిపేందుకు పశ్చిమదేశాల ప్రభుత్వాలు సమావేశం జరపాలని వీరు విజ్ఞప్తి చేస్తారని అనుకొంటున్నారు.

సాంఘిక సేవా మహాసభ వార్షికోత్సవం

మదరాసు, అక్టోబరు 23: సాంఘిక సేవా సహాసభ పదవ వార్షికోత్సవం డిసెంబరు 28 నుండి 1958 జనవరి ఒకటి వరకు ఇక్కడ రాజాజీ హాల్లో జరుగుతుంది. బరోడా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షురాలు శ్రీమతి హంసా మెహతా అధ్యక్షతవహిస్తారు.

వార్షిక చర్చలలో సుమారు ఏడు వందలు మంది సాంఘిక సేవకులు, ప్రభుత్వోద్యోగులు, సాంఘిక శాస్త్రవేత్తలు పాల్గొంటారు.

'నా అభిప్రాయంలో సాంఘిక సేవ' అనే విషయ చర్చకు మదరాసు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు డాక్టరు ఎ. లక్ష్మణస్వామి మొదలియార్ అధ్యక్షతవహిస్తారు. రెవ రెండు ఆర్. ఆర్. కైతాన్, డా॥ జె. ఎస్. బుల్సారా స్వామి రంగనాథానంద శ్రీ ఎస్. కె. జే, మద్రాసు మతి గురువు, శ్రీమతి సులేస్తాన్, ఆర్. బి. బిల్మోరియా చర్చలో పాల్గొంటారు.

సామ్యవాద వ్యవస్థలో సంక్షేమ విధానం, కార్యక్రమాలు; ప్రణాళికాబద్ధమైన ఆర్థికాభివృద్ధి నూతన సంక్షేమ అవసరాలు, సంక్షేమ కార్యక్రమాల అమలులో స్థానిక సంస్థల పాత్ర అనే మూడు అంశాలపై చర్చ జరుగుతుంది. ఈ చర్చా సమావేశాలకు అధ్యక్షత వహించటానికి శ్రీ సి. సుబ్రహ్మణ్యం, శ్రీ వి. కె. ఆర్. వి. రావు, ఢిల్లీ మునిసిపల్ కమిషనర్ శ్రీ పి. ఆర్ వాయ్ అంగీకరించారు.

ఈ సమావేశంతోపాటు సాంఘిక సంక్షేమ మంత్రుల సమావేశం కూడా జరుగుతుంది.

ఈ మహాసభ నిమిత్తం ఆర్థికమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం అధ్యక్షుడుగా ప్రముఖులతో కూడిన ఆహ్వాన సంఘం ఏర్పడింది. అనేక ఉప సంఘాలుగా చీలి ఏర్పాట్లు చేస్తున్నారు.

ప్రధాన సమావేశం మౌంటురోడ్‌లోని పూర్వపు శాసన సభాభవనంలో జరుగుతుంది. ఉప సమావేశాలు ప్రక్కన వున్న గదుల్లో జరుగుతాయి. శాసన సభ్యుల వసతి గృహంలో ప్రతినిధులకు బసలు ఏర్పాటు చేస్తారు.

నకిలీ సరుకు నిరాకరించండి



కోహినూరు కట్టు, ఎంబ్రాయిడరీ దారములు, శ్రేష్ఠత ఇతరులచే అనుకరింపబడుచున్నది. గావి లాభం కలుగిలేదు. మీరు దారములు కొనేటప్పుడు నకిలీలు కొనకుండుటకై, కోహినూరు లేబిలు గల దారములనే అడగండి, ఈ క్రిందివారు మాత్రమే మా అధికారం పొందిన ప్రతినిధులు:—

బొంబాయి 4. మెసర్సు. నహార్ చంద్ లల్లూచంద్ ప్రైవేట్‌లిమిటెడ్, కాంతిలాల్ హౌస్, 14, న్యూక్వీన్సు రోడ్.

ఢిల్లీ: మెసర్సు నహార్‌చంద్ లల్లూచంద్ ప్రైవేట్ లిమిటెడ్ సాదర్‌బజార్.

కలకత్తా: మెసర్సు నహార్ చంద్ లల్లూ చంద్ ప్రైవేట్ లిమిటెడ్, 7, స్వాలోలేన్.

బెంగుళూరు సిటీ: మెసర్సు నహార్ చంద్ లల్లూచంద్ ప్రైవేట్‌లిమిటెడ్. 95, మామూలుపేట.

మద్రాసు 8: మెసర్సు నహార్ చంద్ లల్లూ చంద్ ప్రైవేట్ లిమిటెడ్. 99, నైనప్పనాయకన్ వీధి, పార్కుటౌన్.

కోహినూరు మిల్సు కంపెనీ, లిమిటెడ్,
మేనేజింగ్ ఏజెంట్లు:
కిల్లిక్ ఇండస్ట్రీస్ లిమిటెడ్,
నూలు విక్రయమునకు సోల్ ఏజెంట్లు:
నహార్‌చంద్ లల్లూచంద్ ప్రైవేట్ లిమిటెడ్,

బయటికి వెళ్లుతున్నారా? జుట్టు ఆరబెట్టుకున్నారా?

తల ఆరకుండానే నూనె రానుకొని దువ్వుకోడం, జుట్టుకు సహజమైన అందాన్ని చేకురేలా పోగొట్టుకొని, అది రాలిపోయేటట్టు చేసుకోవడమన్న మాట. మీరు త్వరగా బయటికి వెళ్లబోతూ వుంటే కుదుళ్లకల్లా అంటేటట్టుగా జబకుసుమ్ రానుకొని, మామూలుగా దువ్వుకోండి. మీ జుట్టుకు ఇది తగిన పోషణ. వెంటనే తలారాస్నానం చేయవలసిన అవసరం లేదు. జబకుసుమ్ చక్కని వాసన మనస్సుకు ఉల్లాసం చేకూరుస్తుంది. వైద్యానికి జబకుసుమ్ సాటిలేనిది. మీ జుట్టుకు, సరాలకు కూడా పుష్టికలిగించే శక్తి దీనికి వుంది.



AK-80 Telugu

'అనాసిన్'
నొప్పిని జయించుటకు
నాలుగు మందుల కూడిక

1. క్వినైన్ సల్ఫేట్ 2. పినాసిటిన్
3. కఫిన్ 4. అసిటల్ సాలిసిలిక్ ఏసిడ్

'అనాసిన్'—గొప్ప దాదానివారణి—వైద్యానికంగా కూర్చబడిన నాలుగుమందులను గలిగియున్నది, అవి నరముల ముఖ్యస్థానములందు సంయుక్తకర్యను జరిపి, తలనొప్పులు, జలుబులు, జ్వరము, దంతబాధ, కండ నొప్పులనుండి దూరిగా, సురక్షితమైన శీఘ్రవిముక్తిని గలిగించును. దాదానివారణకు 'అనాసిన్' కంటె అతివేగముగా పనిచేయునట్టిది మరేదీ లేదు. పేర్కొనుటకు 'అనాసిన్' కంటె అతి సురక్షితమైనట్టిది మరేదీ లేదు. జ్ఞాపకముంచుకొనుడు! 'అనాసిన్' వైద్యుని లోపరయోగము వంటిది. అది గుండెలకు హానిగాని కడుపు ఉబ్బరముగాని కలిగించదు. 'అనాసిన్' లక్షలాది జనులకు బాధానివారణ ఎండుకనగా ప్రతిబాధనున్ను 'అనాసిన్' ను కొనగలరు.
ఒక ప్యాకెట్ వెల 12 నయా పైసలు మాత్రమే.

నాలుగు మందుల సూత్రమైన 'అనాసిన్' వాడుడు

కాప్రి పేన్సర్స్ అండ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్. రిజిస్టర్డు ఉపయోగకులు. ఒక ప్యాకెట్ వెల 12 నయా పైసలు మాత్రమే.

వ్యాపార కేంద్రములకు

అడిపోసర్ వెళ్లుచున్నాడు



అనేక విధములైన పెట్రోలియం పదార్థములుగా శుద్ధీకరించిన తర్వాత, టాంకులలో నింపబడి, ట్రక్కులలోను, వేగన్లలోను సంచారముచేసి తుదకు మార్కెటునకు కొని రాబడుచున్నాను. యిచ్చట వివరించు మార్కెటు మీరు సాధారణముగా తలచు నంతగాదు. రిపైనరిలో నుండి, నన్ను ఉపయోగవరచు మీ వద్దకు వచ్చునంత వఱకు చేయు నా సంచారమునే నూనె వాండ్రు మార్కెట్ అనెదరు. 60 సంవత్సరముల కంటె ఎక్కువ కాలముగా ఇండియా దేశమందంతటను శ్రేష్ఠమైన పెట్రోలియం పదార్థముల సమకూర్చు వాణిజ్యశాస్త్ర నిపుణులే నా యొక్క భవిష్యత్తును నిర్ణయించెదరు.

స్టేనవాక్‌వారు అనేక లకల గ్యాలన్లు కిరోసిన్, గ్యాసోలిన్ మరియు ఇండ్రస్టియల్ ఫ్యూయలును, భారతదేశ ప్రజలకు సమకూర్చియున్నారు.

నన్ను ఏ విధముగా అందరికిని నమకూర్చుచున్నారు ఈ విషయమును గుఱించి ముందు ఈ పత్రికలో తెలిపెదను.

స్టేన్‌వేక్—అభివృద్ధిక నామ చిహ్నము

స్టాండర్డ్-వాక్యూమ్ ఆయిల్ కంపెనీ-యు.ఎస్.ఎ. లో స్థాపించబడినది. కంపెనీ పత్రం పరిమిత

గంటల పంచాంగం

హేమలంబ సం॥ కార్తిక శు॥ చతుర్థి
1957 సం॥ అక్టోబరు 26 శనివారం
శ॥ చతుర్థి రా 2-9 అనూ 6-15 జ్యేష్ఠ రా 5-55 వర్జ్యం 11-47 ల 13 22 శు. శు॥ పంచమి అక్టోబరు 27 ఆదివారం ఆ॥ పంచమి రా 1-51 మూల పూర్తి వర్జ్యం 14-5 ల 15-43 శు. వర్జ్యం రా 4-45 ల.

ఆంధ్రపత్రిక

ఒక శేయది యొనరించికి
పరవర యుపకియము తన మనంబున కను దా
దొరులకు దని పేయుటనికి
పరాయణము పరమదర పథముం బెల్లన్
(మహాభారతము)

హేమలంబ సం॥ కార్తిక శు॥ చతుర్థి
శనివారం

ప్రపంచ ప్రజాపరిషత్

ఐక్యరాజ్యసమితికి పన్నెండు సంవత్సరాలు నిండినవి. సుస్థిర ప్రపంచశాంతిని స్థాపింపలేక పోయినా ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ చెప్పినట్లుఐక్యరాజ్య సమితి ఒకటి రెండు మహా సంగ్రామాలను నివారింప కలిగినది. రాజకీయ రంగంలోకంటే సాంఘిక,సాంస్కృతిక రంగాల్లో ఐక్యరాజ్యసమితి అనేక విజయాలను సాధించినది. ఇండోనీషియాలో హాలెండు సైనిక చర్యలను ఆపుచేసి స్వతంత్ర ఇండోనీషియా అవతరణకు దోహదం చేసింది ఐక్యరాజ్యసమితి నియమించిన సామరస్య సంఘం. అలాగే కొరియాలో అంతర్యుద్ధాన్ని ఆపుచేయకలిగింది. క్రిందటి సంవత్సరం ఈజిప్టుపై జరిగిన దురాక్రమణను ఆపి ఇజ్రేల్, బ్రిటన్, ఫ్రాన్సుల సేనల ఉపసంహరణను సాధించినది. కాశ్మీరులో యుద్ధ విరమణను సాధించడంలో సమితి ఉపసంఘం నిర్వహించిన భూమిక అల్పమైనదిగాదు.

వెనుకబడిన దేశాల అభివృద్ధికి సమితి సంస్థలపరంగా జరిగిన సహాయం అంత ఎక్కువ కాకపోయినప్పటికినీ వివిధ రాజ్యాలమధ్య సహకారం, సామరస్యం పెంపొందడానికి ఈ కార్యక్రమం తోడ్పడినది. ఐక్యరాజ్యసమితి ఆర్థిక, సాంఘిక సంఘం నిర్వహిస్తున్న సాంకేతిక సహాయక కార్యక్రమం వెనుకబడిన దేశాలకు ఎంతో సహాయకారిగా వుంటున్నది. అదే విధంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ అధ్వర్యాన శీతజ్వర నిరోధక కార్యక్రమాలు, ఇతర చికిత్సా కార్యక్రమాలు ఎంతో జయప్రదంగా అమలు జరుగుతూ వున్నవి. ఆర్థిక విషయాల్లో అంతర్జాతీయ ద్రవ్యనిధి, ప్రపంచ బ్యాంకు ఆర్థికంగానూ, పారిశ్రామికంగానూ వెనుకపడిన దేశాలకు చేస్తున్న సహాయం గణనీయమైనది. అభివృద్ధి కార్యక్రమాలను అమలు జరపడానికే గాక వివిధ దేశాల ద్రవ్యమానం మారకం విలువను స్థిరంగా వుంచడానికి ఈ రెండు సంస్థలు ఎంతో సహాయం చేస్తున్నవి. సాంఘిక రంగంలో కాందిశీకులకు పునరావాసం కల్పించడంలోనూ,పిల్లల పోషణ సంరక్షణ విషయంలోను సమితి సంఘాలు ప్రశంసనీయమైనకృషి చేస్తున్నవి.

ప్రపంచ ఆహార సమస్యా పరిష్కారానికి ఆహార వ్యవసాయ సంఘం, సాంకేతిక సహాయ కార్యక్రమం తోడ్పడుచున్నవి. రాజకీయ రంగంలో ఐక్యరాజ్య సమితి చెప్పుకోతగ్గ ఫలితాలను సాధింపలేకపోయినా ఇతర రంగాల్లో మాత్రం నానా జాతి సమితికంటే ఎక్కువ ప్రయోజనకరంగానూ, ఫలప్రదంగానూ కృషి చేస్తున్నది. ఐక్యరాజ్యసమితిని బలపరచి, ఆ ప్రపంచసంస్థ నైతిక బలాన్ని వృద్ధి చేయడం అవసరం. ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ రాజధానిలో జరిగిన ఐక్యరాజ్య సమితి దినోత్సవసభలో ఇదే విషయాన్ని వివరించారు. ఐక్యరాజ్యసమితి నిర్మాణంలోనూ, నిర్వహణలోనూ కొన్ని లోపాలు వున్నవి. ముఖ్యంగా చైనా ప్రాతినిధ్యానికి సంబంధించిన సమస్య ఇంతవరకూ పరిష్కారం కాకుండానే వున్నది. ఈ సమస్యా పరిష్కారానికి ఇటీవల కూడా భారత ప్రతినిధులు ప్రయత్నించారు. కాని బ్రిటన్, అమెరికాల ప్రతిఘటనవల్ల ఈ ప్రయత్నాలు ఫలించలేదు. ఇలాంటి ప్రధానమైన సమస్యలు శీఘ్రంగా పరిష్కారం కాని పక్షంలో సమితి మనుగడకే ప్రమాదం ఏర్పడవచ్చును. ఐక్యరాజ్య సమితి ప్రపంచ ప్రజాసభగా రూపొందాలంటే ఈ సమస్యలు పరిష్కారం కావాలి. సమితి పదమూడవ సంవత్సరంలో అయినా ఈ వ్యవహారాలు పరిష్కారం కాగలవని ఆశిస్తున్నాము.

ముఖ్యమంత్రి సలహా

"నాకు గాని, మరొకరికిగాని విజ్ఞప్తులు చేసినంత మాత్రాననే దాదాపు కోటి రూపాయిలు చేసే మీ వేరుసెనగ పంటకు రానున్న ప్రమాదం తప్పిపోదు." ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ సీలం సంజీవరెడ్డి కదిరి తాలూకా రైతుల విజ్ఞాపనలకు ఇచ్చిన సమాధానం ఇది. కదిరి తాలూకాలో ఋతుమాన పరిస్థితులు అనుకూలంగా లేనందువల్ల "దాదాపు లక్ష ఎకరాల్లో వేరుసెనగ పంటకు మిడతల బెడద దాపురించింది." మంత్రులకు, అధికారులకు విజ్ఞాపనలు చేయడంవల్ల మిడతల బాధ తొలగిపోతుందని రైతులు ఆశించియుండరు. మిడతలనుంచి పంటను రక్షించుకోగల శక్తి లేకపోవడంవల్లనూ, పంట మిడతల పాలైతే, ఆ తరువాత జీవనోపాధి లేకుండా పోతుందని, రైతులు ముఖ్యమంత్రికి తెలుపుకున్నారు. వేరుసెనగ పంటకు పట్టిన తెగులును నిర్మూలించి పంటను కాపాడే శక్తి ప్రభుత్వానికి లేదు. కాకపోతే వ్యవసాయశాఖవారు సకాలంలో చర్యలు తీసుకోవడంవల్ల పంటకు జరిగే నష్టాన్ని కొంత వరకు తగ్గించవచ్చును. కనుకనే ముఖ్యమంత్రి "అవసరమైతే మరికొందరిని నియమించి అయినా క్రిమిసంహారానికి వెంటనే చర్యలు తీసుకోవలసింది"గా వ్యవసాయశాఖాధికారులను ఆదేశించారు.

ప్రకృతివల్ల సంభవించే విపత్తులనుంచి పైరును సంరక్షించడం సామాన్య రైతులకు సాధ్యంగాదు. వ్యవసాయ పరిశోధనల ఫలితాలు ప్రజల్లో నిరివిగా ప్రచారం కావడంలేదు. వ్యవసాయశాఖవారి సలహాలు సహాయం కూడా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకూ అందుబాటులో వుండడం లేదు. కదిరి తాలూకాలో ముఖ్యమంత్రి ఉత్తరువుల ఫలితంగా వ్యవసాయశాఖవారు వెంటనే క్రిమిసంహార కార్యక్రమాన్ని ప్రారంభించి నప్పటికీ, పంటను పూర్తిగా సంరక్షించడం సాధ్యంగాదు. శ్రీ సంజీవరెడ్డిగారు స్పష్టం చేసినట్లు రైతులకు కలిగే కోటి రూపాయిల నష్టాన్ని ప్రభుత్వం తీర్చలేదు. కాకుంటే ఇప్పటి ప్రమాదం పూర్తిగా తొలగిపోయిన తర్వాత, తిరిగి పైరు చేయడానికి అవసరమైన విత్తనాలను ఉచితంగా రైతులకు ఇవ్వవచ్చును. వ్యవసాయ కార్యక్రమాన్ని యథాప్రకారం సాగించడానికి ప్రభుత్వం రైతులకు వడ్డీలేకుండా అప్పులు ఇప్పించవచ్చును. కదిరి తాలూకా రైతులు ముఖ్యమంత్రి నుంచి ఈ సహాయాన్నే కోరివుంటారు.

పంటలకు పట్టే తెగుళ్ళను సకాలంలో నిర్మూలించడానికి వ్యవసాయశాఖవారు చాలా వరకు తోడ్పడవచ్చును. కదిరి తాలూకా అనుభవంతో ముఖ్యమంత్రి, వ్యవసాయశాఖామంత్రి కూడా వ్యవసాయశాఖాధికారుల విధి నిర్వహణ విధానాలను పరిశీలించి, రైతులకు శీఘ్రంగా వీరి సహాయం, సలహా లభించేటట్లు చేయడానికి తగు ఏర్పాట్లు చేయవచ్చును. అది జరిగినప్పుడే రైతుల సమిష్టి కృషి కూడా ఫలిస్తుంది.

సిర్‌పూరు కాగితం మిల్లు

కార్మికులకు రు 10 లక్షలు బోనస్సు

హైదరాబాదు, అక్టోబర్ 25: సిరిపూర్ కాగితం మిల్లు కార్మికులకు, యజమానులకు ఈనెల 18 న కుదిరిన ఒప్పందం ప్రకారం, కార్మికులకు రు.10 లక్షలదాకా బోనసు లభించింది.

పనినుండి తాత్కాలికంగా తొలగించి, బరఖాస్తుచేసిన కార్మికులందరినీ పనిలో చేర్చుకున్నారు. సిరి సిల్క్ ఫ్యాక్టరీలో కూడా, ఇలా తొలగించిన కార్మికులనందరిని తిరిగి పనిలోకి తీసుకుని బకాయీ పడిన జీతాలు చెల్లించారు.

కార్మిక వ్యాయస్థానాలలో విచారణలో ఉన్న వివాదాలన్నీ ఉపసంహరించుకోవాలని, కాగితం మిల్లులోనూ, సిల్క్ ఫ్యాక్టరీలోనూ ఉత్పత్తి పెంచడానికి కార్మికులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని, ఈ ఒప్పందంలో ఉన్నది.

సిరి సిల్క్ ఫ్యాక్టరీ సిబ్బంది ఈనెల 19 న సమావేశమై, శ్రీ జ. సంజీవరెడ్డిని తమ సంఘానికి అధ్యక్షుడుగా ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిరిపూర్ కాగితంమిలు కార్మికసంఘం కూడా శ్రీ జ, సంజీవరెడ్డినే అధ్యక్షుడుగా ఎన్నుకొన్నది. ఈ సంఘానికి ఉపాధ్యక్షులు డబ్లు. పి. లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి అలెగ్జాండర్ నిజాం, సంయుక్త కార్యదర్శి శ్రీ సి. హెచ్. బాబూరావు, వ్యవహార కార్యదర్శులు శ్రీ వాదల మల్లయ్య, ఆర్. సీతారామయ్య.

సిరి సిల్క్ ఫ్యాక్టరీ సిబ్బంది సంఘ కార్యనిర్వాహక వర్గంలో ఈ దిగువ వారున్నారు. ఉపాధ్యక్షుడు బలరాం పాండే, ప్రధాన కార్యదర్శి అలెగ్జాండర్ నిజాం, సంయుక్త కార్యదర్శి పి. బాలయ్య, వ్యవహార కార్యదర్శి హాబీబ్ బేగ్, కోశాధిపతి ఆర్. సీతారామయ్య.

ప్రత్యేక నియోజక వర్గాలను తెస్తే...

ఉద్యమం ప్రారంభిస్తానని జపానీ హెచ్చరిక

లాహోర్, అక్టోబర్ 24: ప్రజల అభీష్టానికి విరుద్ధంగా పాకిస్తాన్ ప్రభుత్వం, ప్రత్యేక నియోజకవర్గాలను ప్రవేశపెట్టదలిచే ప్రస్తుత సమితి నియోజకవర్గాలను యథాతథంగా ఉంచటానికి ఉద్యమం ఆరంభిస్తానని, పాకిస్తాన్ జాతీయ అవామీ పక్షం అధ్యక్షుడు మౌలానా అబ్దుల్ హమీద్ భిషానీ హెచ్చరించారు.

తూర్పు పాకిస్తాన్‌లో అత్యధిక సంఖ్యాకులు సమితి నియోజకవర్గాలనే వాంఛిస్తున్నారనీ ప్రజలను కాదని ప్రభుత్వం, యీ ప్రత్యేక నియోజకవర్గాలను బలవంతంగా తీసుకొనివస్తే దానివల్ల తీవ్ర పరిణామాలుంటాయని పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ శ్రీ భిషానీ స్పష్టంచేశారు.

ఈ అంశంపై తాము, ఏ పక్షంతో అయినా సహకరించి పనిచేయటానికి సిద్ధంగా ఉన్నామని వీరన్నారు.

తెలంగాణలో వర్షం

మద్రాసు, అక్టోబరు 25 : తెలంగాణాలో కొంత విస్తారంగా వర్షం కురిసింది. కొన్నాళ్లుగా అక్కడక్కడా కొద్దిగా జల్లులు పడ్డాయి. రాయలసీమలో ఎక్కడా చినుకు లేదు. హనుమకొండలో 14 సెంటిమీటర్లు కురిసింది.

సిరియా రక్షణకు రష్యా హామీ

సిరియా మంత్రి ప్రకటన

బెయిరూట్, అక్టోబరు 24: "టర్కిష్ సైన్యాలు సరిహద్దు దాటి సిరియాలో ప్రవేశిస్తే రష్యా ఊరక ఉండ"దని సిరియా తాత్కాలిక రక్షణ మంత్రి శ్రీ ఖలీల్ ఎల్ అజం ప్రకటించారు.

రష్యాపై ఖరీ స్పష్టంగా ఉన్నదని ఆయన చెప్పారు.

దురాక్రమణకు గురి అయితే సిరియాకు రష్యా తోడ్పడడం అనివార్యమని సిరియా పార్లమెంటు అధ్యక్షుడు శ్రీ అక్రమ్ హౌరానీ చెప్పారు.

సిరియా ఫిర్యాదుపై సమితి సర్వసభ్య సమావేశంలో రేపు తిరిగి చర్చ ప్రారంభం అవుతుంది. మధ్యవర్తిత్వం నెరపడానికి చేసిన సూచనను ఆలోగా ఉపసంహరించుకొనవలసినదని సౌదీ అరేబియా రాజును సిరియా ప్రభుత్వం కోరినదని విదేశాంగశాఖ విల్లడించేసినది.

ఈ విషయమై సిరియా అధ్యక్షుడు శ్రీ కువాట్లీ గత రాత్రి డమాస్కస్‌లోని సౌదీ అరేబియా రాయబారి శ్రీ అబ్దుల్ అజీజ్ బిన్ ఖెయిద్‌తో చర్చలు జరిపారు. అతి తరువాత సౌపూద్ రాజుకు సిరియా ప్రభుత్వం సందేశం పంపినది.

"ఈ పరిస్థితిలో ఐక్యరాజ్య సమితి పరిశీలక సంఘాన్ని నియమించక తప్ప"దని సిరియా తాత్కాలిక విదేశాంగ మంత్రి శ్రీ ఖలీల్ కల్లాస్ చెప్పారు.

సిరియాతో స్నేహ సంబంధాలు కలిగి ఉండాలని సౌపూద్ రాజు కోరుతున్న కారణంచేతను, సౌదీ అరేబియాతో సన్నిహితమైన సంబంధాలు కలిగి ఉండాలని సిరియా కోరుతూ ఉన్న కారణంచేతను సిరియా కోరికను సౌపూద్ రాజు మన్నించగలరని అధికార వర్గాలవారు ఆశిస్తున్నారు.

రష్యాతో ఒప్పందం

అభివృద్ధి ప్రణాళికల విషయంలో సోవియెట్ యూనియన్‌తో జరుపుకొనే ఒడంబడికపై సంతకం పెట్టడానికి సిరియా మంత్రివర్గం తాత్కాలికరక్షణ మంత్రి శ్రీ ఖలీల్ అల్ అజమ్ అధ్యక్షతన క్రింద ఉన్న సంఘానికి అనుమతి ఇచ్చినదని అధికారిత్యా ప్రకటించారు.

ఈ ఒడంబడికే అనుసరించి రష్యా సిరియాకు సహాయంగా 13 కోట్ల పౌన్లు విలువ కలిగిన సరకులు సరఫరాచేస్తుంది. దానిలో 9 కోట్ల పౌన్లు 12 సంవత్సరాలలో సిరియా తిరిగి చెల్లిస్తుంది. తతిమ్మా సరకులు రష్యా సిరియాకు ఉచితంగా ఇచ్చినట్లు పరిగణించడం జరుగుతుంది. ఈ సహాయం ఆధారం చేసుకొని అమలుపరచే అభివృద్ధి ప్రణాళికల వల్ల సిరియా జాతీయ ఆదాయం మరి పదికోట్ల పౌన్ల వరకు పెరుగుతుందని అంచనా వేశారు. రైలు మార్గాలు, రహదారులు, యూఫ్రేటీస్ పాపుడామ్ మున్నగు భారీనిర్మాణ కార్యక్రమాలు ఏడు సంవత్సరాలలో పూర్తికాగలవని తెలుస్తున్నది.

ప్రధాని ప్రకటన

అమెరికా విమానాలు సరిహద్దు ఉల్లంఘించి ఉత్తర సిరియాలో ప్రవేశించినంత మాత్రం చేత సిరియా భయపడదని ప్రధాని శ్రీ సబ్రీ ఎల్ అస్సాలీ ఈ రోజున డమాస్కస్‌లో చెప్పారు. అమెరికా విమానాలు చాలరోజులుగా సిరియాలో ప్రవేశిస్తున్నట్లుసిరియా అధికారిత్యా చేసిన ప్రకటనలు గురించి మాట్లాడుతూ ఆయన పైవిధంగా చెప్పారు.

సమితి కార్యదర్శితో చర్చ

న్యూయార్కు, అక్టోబరు 24 : సిరియా విదేశాంగ మంత్రి శ్రీ సాలా ఎద్దీన్ బీతర్, సిరియా ప్రతినిధి వర్గ ఉపనాయకుడు డాక్టర్ జైనుద్దీన్ ఈ రోజున సమితి ప్రధానకార్యదర్శి శ్రీ డాగ్ హామర్ షెల్డ్‌ను కలుసుకొన్నారు.

టర్కీ, సిరియాల సరిహద్దు పరిస్థితి పరిశీలించడానికి సమితి పరిశీలక సంఘం నియమించాలంటూ సిరియా చేసిన సూచన గురించి వారు చర్చించారని తెలుస్తున్నది. సిరియా సరిహద్దుకు సమితి కార్యదర్శిని పంపాలని పశ్చిమరాజ్యాలు చేసిన సూచన గురించికూడా వారు చర్చించి ఉండవచ్చునని అభిజ్ఞ వర్గాలవారు చెప్పారు.

పరిశీలక సంఘం నియామకాన్ని టర్కీ ప్రతిఘటిస్తున్నది. దానివల్ల టర్కీ ఎన్నికల ఫలితాలు తారుమారు కావచ్చునే భయం టర్కీకి ఉన్నది. పైగా సంఘంలో సోవియెట్ యూనియన్ పట్ల సానుభూతి కలిగిన సభ్యుడు ఒకడు ఉన్నాడు. రష్యా ప్రచారానికి అనుకూలమైన సంగతులు ఏమైనా బయట పడతాయేమో అనికూడా టర్కీ భయపడుతున్నది.

సిరియా విషయంలో ఈ లాంటి సంఘం నియమిస్తే ఆల్జీరియా విషయంలోకూడా ముందు ముందు పరిశీలక సంఘం నియమించవలసి వస్తుందని పశ్చిమరాజ్యాలు భయపడుతున్నవి.

సౌపూద్‌రాజుతో టర్కీ ప్రతినిధుల చర్చలు

లండన్, అక్టోబరు 24: టర్కీ, సిరియాల వివాదంలో మధ్యవర్తిత్వం నెరపడానికి సౌదీ అరేబియారాజు చేసిన సూచనగురించి టర్కీ ప్రతినిధులు నేటి ఉదయం సౌపూద్ రాజుతో చర్చించారని అంకారా రేడియో ప్రకటించినది. ఈ చర్చలు ఇంకా కొనసాగనున్నవి.

సోవియెట్ సైన్యవిన్యాసాలు

టర్కీ సరిహద్దుకు సమీపంగా ఉన్న కాకాసస్ ప్రాంతంలో సోవియెట్ సైన్యాలు ఇటీవల జరిపిన విన్యాసాలలో అణ్వస్త్రాలు ఉపయోగించినట్లు కైరో రేడియో నేడు ప్రకటించినది.

అమెరికా విమానాలచే సరిహద్దు అతిక్రమణ

కైరో, అక్టోబరు 24: అమెరికా విమానాలు ఇప్పటికి చాలరోజులుగా సరిహద్దు ఉల్లంఘించి సిరియాలో ప్రవేశిస్తూ ఉన్నవని సిరియా సైన్యాధ్యక్షుడు జనరల్ అఫీఫ్ బిజ్రీ ఈ రోజున ఆరోపించారు.

కైరో రేడియో ప్రతినిధితో మాట్లాడుతూ, సిరియా సరిహద్దులో టర్కీ సైన్యాల సమీకరణ ఇంకా జరుగుతున్నదని, టర్కీ సైన్యాలు సిరియాపై ఆకస్మికంగా దాడిజరిగే ప్రమాదం ఇంకా ఉన్నదని జనరల్ బిజ్రీ చెప్పారు.

రష్యా, సిరియాల ఆర్థిక ఒప్పందం

డమాస్కస్, అక్టోబరు 24 : సోవియెట్ యూనియన్ ఎలాంటి షరతులు విధించకుండా సిరియాకు ఆర్థిక సహాయం చేసే సందర్భంలో ఈ ఉభయ దేశాల మధ్య ఒడంబడికపై ఏ నిమిషమైనా సంతకాలు జరుగుతాయని తెలుస్తున్నది. సిరియా మంత్రివర్గం ఒడంబడిక ముసాయిదాను ఆమోదించినట్లు కూడా తెలుస్తున్నది.

కృష్ణమాచారి రాక

న్యూఢిల్లీ, అక్టోబరు25: ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ఈ ఉదయం తిరిగి వచ్చారు. వీరు, అమెరికా సంయుక్తరాష్ట్రాలు, కెనడా, బ్రిటన్, పశ్చిమ జర్మనీలలో పర్యటించారు.

వీరు ప్రయాణం చేస్తున్న ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ విమానం కైరోనుంచి, బొంబాయి వెళ్లకుండా సరాసరి యిక్కడికే వచ్చింది.

విమానాశ్రయంలో వీరు మీనాం పహించారు. తమ పర్యటన విశేషాలను ముందు కేంద్రప్రభుత్వానికి నివేదిస్తానని శ్రీ కృష్ణమాచారి అన్నారు.

'అక్కడ మీరు బ్రహ్మాండమైన పనిచేశారు' అని వీరికి స్వాగతం చెప్పటానికి వచ్చిన అమెరికా రాయబారి శ్రీ ఎల్స్‌వర్త్ బంకర్ అన్నారు.

వెళ్ళేటప్పుడు ఎలాంటి ఆశలు గూడా పెట్టుకోలేదనీ అయితే నిరాశతో మాత్రం తిరిగి రాలేదనీ ఆర్థిక మంత్రి తెలియజేశారు. ఈ పర్యటన మూలంగా కొంతి అనుభవం గడించానన్నారు.

అక్కడ అంతా ప్రశాంతంగానే ఉన్నదంటూ, యిక్కడ మాత్రం ఏదో గందరగోళంగా ఉన్నట్లు కనిపిస్తున్నదని విలేఖరులతో అన్నారు.

పరిశ్రమలమంత్రి శ్రీ మనూభాయ్ షా, వాణిజ్యమంత్రి శ్రీ నిత్యానంద్ కనుంగో విదేశీ రాయబారులు, తిదితరులు విమానాశ్రయానికి వచ్చారు.

తిరిగి కాశ్మీర్‌కు గ్రహాందౌత్యం?

1 వ పుట తరువాయి

తాడు. తాము ఏమి మాట్లాడదలచుకున్నది, ఈ రెండు దేశాల ప్రతినిధులు, భారత, పాకిస్తాన్, ప్రతినిధులకు స్థూలంగా తెలియజేశాయి. ఆయితే తమ తీర్మానాన్ని మాత్రం, ఈ సమావేశంలో ప్రతిపాదించరు.

కాశ్మీర్‌ను గురించి ఎవరు, ఏమి తీర్మానాన్ని తేచ్చినా, భారతదేశం వైఖరిలో ఎటువంటి మార్పు గానిరాదని, కాశ్మీర్‌లో పాకిస్తాన్ దురాక్రమణ రద్దయిపోతేతప్ప, మరో విషయాన్ని గూర్చి భారతదేశం మాట్లాడదని రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్ నేడు విశదం చేశారు. తిరిగి సైన్యాల తగ్గింపు మొదలైన కొడిదారి పద్ధతులను భారతదేశం ప్రతిఘటిస్తుందని స్పష్టం చేశారు. "భద్రతామండలి, పచ్చేవారంలో రెండుమూడుసార్లు కలుసుకొని, ఈ చర్చను పూర్తిచేస్తుందని నేను ఆశిస్తున్నాను" అన్నారు.

అయితే అమెరికా, బ్రిటన్‌లకు ఈ దురాక్రమణ వ్యవహారాన్ని పైకి తెచ్చే ఉద్దేశంవున్నట్లు లేదు. వారు మధ్యవర్తి ద్వారా దీన్ని శాంతియుతంగా పరిష్కారం చేయిదామని ఆలోచనలు చేస్తున్నట్లు పరిశీలకులు పేర్కొంటున్నారు. శ్రీ కృష్ణమీనన్ మాత్రం నేడు ఒక టెలివిజన్ గోష్ఠిలో "దురాక్రమణ ఎక్కడ జరిగినా దురాక్రమణే. దాన్ని క్షమించేందుకుగాని, కప్పిపుచ్చేందుకుగాని వీల్లేదు. అదురాక్రమణ ఫలాన్ని గటిపరుచుకునేట్లు అవకాశం ఇచ్చేందుకు అంతకంటే వీలు లేదు" అని భారతదేశం వైఖరిని స్పష్టంచేశారు.

ఇజ్రేల్‌కు బ్రిటిష్ నౌకల ప్రయాణం రద్దు

న్యూఢిల్లీ, అక్టోబరు 24: ప్రస్తుతం పశ్చిమాసియాలో దోర్వడిన పరిస్థితిని బట్టి అపార్థం చేసుకొంటారేమో నన్న భయంతో ఇజ్రేల్‌కు బ్రిటిష్ యుద్ధ నౌకలు పంపడంలేదు. ఇదివరలో పంపాలనుకొన్న ఐదు యుద్ధనౌకలకు బదులు ఒక విధ్వంసక నౌకను మాత్రం పంపింది. ఈ నౌక ఇవాళ హైఫా రేవుకు వచ్చింది.

టర్కీ సిరియా తగాదా: నెహ్రూ విజ్ఞప్తి

[1 వ పుట తరువాయి]

వున్నాయి. ఒకటి, కాశ్మీర్ సమస్య; రెండోది దక్షిణ ఆఫ్రికాలో జాతి భేద సమస్య; ఇతర సమస్యలలో ఆల్జీరియా స్వాతంత్ర్యంసమస్య వుంది. అక్కడ ప్రజలు స్వాతంత్ర్యంకోసం నిర్విరామంగా పోట్లాడుతున్నారు. ఈమధ్య సిరియావ్యవహారం ఒకటి పైకివచ్చింది. ఇవి అన్నీ పెద్దసమస్యలు; వీటిని ఈ సమితి పరిష్కరించలేకపోతున్నప్పుడు, ఇది ఏమి సాధించింది? అని అంతా అడగడానికి వీలు వుంది. అందుకే, సమితి ఏమి సాధించిందో గూడా ఈ సందర్భంలో చూడాలి. సమితి అంటూ లేకపోతే, ప్రపంచం ఏమిఅయిపోయివుండేదో గూడా ఆలోచించాలి.

పెద్దయుద్ధాలను రాకుండా చేసింది

"సమితిపుట్టి ఇప్పటికి 12 సంవత్సరాలైంది. ఈ 12 సంవత్సరాలలోను ఇది రెండు పెద్దయుద్ధాలను రాకుండా నివారించగలిగింది. అందులో అనుమానం ఏమీ లేదు. సమితి ఆశించే లేకపోతే, ఈ ప్రపంచం ఇప్పటికన్నా ఎంతో అధ్వాన్నంగా తయారై వుండేది.

"సమితిగూర్చి విమర్శ చేసేప్పుడు ఒక్క విషయాన్ని మనస్సులో పెట్టుకుని మరీ విమర్శించాలి. ఈసమితిలో ప్రాతినిధ్యంవున్న దేశాలన్నీ స్వతంత్రదేశాలు; పేటిప్రభుత్వాలు వాటికి, పేటి విధానాలు వాటికి వున్నాయి. పైగా ప్రపంచంలో ఉద్రేకాలు, భయాలు, అనుమానాలు, ద్వేషాలు, అన్నీ వున్నాయి. వీటిని సమితి సృష్టించిందనడానికి లేదు. అయితే ఆ సమితిలో ఈ భావాలన్నీ కొంతవరకు ప్రతిఫలిస్తూ వుంటాయి. ప్రపంచం తెలివిని పడుతూవున్నకొద్దీ తన తప్పులను తాను గ్రహిస్తూ వున్నకొద్దీ, సమితి బాగుపడుతూ వుంటుంది. శక్తివంతం అవుతూ వుంటుంది. ప్రపంచశాంతిని సాధించడానికి సమర్థం అవుతుంది.

"ప్రపంచంలో నేను చాలా దేశాల్లో తిరిగాను. జపానుకు వెళ్ళాను. అంతకు ముందు స్కాండినేవియా దేశాలకు పోయాను. ఏ దేశం వెళ్ళినా ప్రజలు నా యందు ఎంతో ప్రేమను, అనురాగాన్ని చూపించారు. ఈ ప్రేమ, ఈ అనురాగం అంతా నన్ను గురించి మాత్రమే పుట్టింది అంటే అర్థంలేదు. భారతదేశం అనుసరిస్తున్న శాంతి విధానాలకు నేను ప్రతినిధిని గాబట్టి, ఆదేశాల ప్రజలు, శాంతిని ప్రేమిస్తున్న వాళ్ళు గనుక, నాయందు ఆ ప్రేమను, ఆ అనురాగాన్ని చూపించారు. అంతే గాని, నా యందు కాదు. ఇక భారతదేశం శాంతి వాణిని ప్రపంచంలో అన్ని దేశాలు వింటున్నాయి. జపాను, చైనా, రష్యా, అమెరికా, ఒక దేశం ఏమిటి, అన్ని దేశాలు వింటున్నాయి. ఈ అన్ని దేశాలలోని కోట్లకొద్దీ ప్రజలు ఈ శాంతివాణిని వింటున్నారు; గౌరవిస్తున్నారు.

"అందువల్ల మనం ప్రపంచ శాంతిని ఆకాంక్షించి, ఏ అనాసక్త విదేశాంగ విధానాన్ని అనుసరిస్తున్నామో, అది సవ్యమైనది అని తేలుతోంది. ఇంతకన్నా సవ్యమైనటువంటి సహేతుకమైనటువంటి విధానం ఇంకోటి లేదు. ఇది ఇవ్వాళ్లే ఈ దేశం కొత్తగా కనిపెట్టి అనుసరిస్తున్న విధానం ఏమీ కాదు. ఈ విధానంలోని మూలసూత్రాలను, ఈ దేశం అశోకచక్రవర్తికాలం నుంచీ, అనుసరిస్తూనే వుంది. ఆ అశోకచక్రవర్తే, ఈ మహా శాంతి మూత్రాలను ప్రపంచంచేశారు.

"ఇందులో మనం అక్కడో తప్పు, ఇక్కడో తప్పు చెయ్యవచ్చు. కాని ప్రధానంగా మనం అనుసరిస్తున్న విధానంలో మాత్రం మార్పు అంటూ ఎప్పుడూ వుండదు. ఇది చాలా ఋజువైన విధానం; ప్రపంచంలో శాంతికామి దేశాలమీద, దీనిప్రభావం బాగా పడుతోంది. ఎప్పుడూగూడా ప్రపంచంలో యదార్థమైన, ఋజువైన, పద్ధతికే విజయం లభిస్తుంది. ఇప్పుడు మనం అనుసరిస్తున్న విధానంలో, ప్రపంచ సమస్యలను, సవ్యంగా తేల్చడానికి, అయిన సరంజామా అంతా వుంది. ప్రపంచంలో ప్రజలంతా శాంతిని కోరుతున్నారు. ఆ శాంతి వాంఛకు ఈ మన విధానం ప్రతిబింబంగా వుంది. దేశాలు, ప్రభుత్వాలు ఎట్లాపోతే ఏమి, ప్రజలుమాత్రం, ప్రపంచం అంతటా శాంతిని కోరుతున్నారు.

"నేను ఏ దేశం వెళ్ళినా, ఆ దేశానికి, మనకు, అంగీకారం కుదిరిన అంశాలను గురించి మాత్రమే మాట్లాడ్డం పద్ధతిగా పెట్టుకున్నాను. ఇట్లా మనకు బహు దేశాలతో స్నేహసంబంధాలు అధికం కావడానికి వీలు ఏర్పడింది. ఇట్లా అని, ఇతర దేశాలతో మనకు, అభిప్రాయ భేదాలు వుంటే, వాటిని అట్లా వదిలివేస్తానని అర్థం కాదు. వాటినిగూర్చి చర్చిస్తాను. కాని సవ్యమైన మార్గాన్ని అనుసరించడంవల్ల ఎప్పుడూ, స్నేహసంబంధాలు పెరుగుతాయి. ఎన్నో విషయాలనుగూర్చి, చాలావరకు ఏకార్థమతిత్వం ఏర్పడుతుంది.

"భారతదేశం సైనికకూటాలను, విజీగీషు మండలాలను ఆమోదించడంలేదు. ఎందుచేతనంటే, వీటికంటే మనకు స్వాతంత్ర్యం ప్రధానమైంది. స్వతంత్రంగా ఆలోచించడం, స్వతంత్రంగా పనిచేయడం, మనకు కావాలి. మనకు ఒకళ్ళతో పోరాటం సాగించాలనిలేదు. అందరి సాహచర్యాన్ని మనం వాంఛిస్తున్నాము. నిజంగా దురాక్రమణం మన స్వాతంత్ర్యాన్నే, అమ్ముకుంటే, ఎక్కడ నిలుస్తాము?"

"నాకు కన్పిస్తున్నంతవరకు, ఈ దేశంలో ఇప్పుడేకాదు. మరో పందఏళ్ళకైనా, ఏ ప్రభుత్వం అయినాసరే ఇప్పుడు మనం అనుసరిస్తున్న విధానాన్నే అనుసరించవలసి వుంటుంది. అంతకన్నా ఇంకోమార్గం లేదు. ఈ విధానం మారేందుకు వీలు ఎక్కడా కన్పించదు. ఈ ఒక్క విధానాన్ని అనుసరించడంవల్లనే ఈ దేశం శక్తిని పొందగల్గుతుంది. ఈ విధానాన్ని కాదన్నరోజున ఈ దేశం తనకుతాను కాకుండాపోతుంది.

మహాత్మాగాంధీ, లక్ష్యాలు ఎంతో ముఖ్యమైనా, ఆ లక్ష్యాలను సాధించేందుకు ప్రయోగించవలసిన ఉపాయాలు గూడా అంతే ముఖ్యం అని మనకు చెప్పారు. ఇది ఒక్క వ్యక్తుల పరంగా నేగాక, దేశాలపరంగా, జాతుల పరంగా గూడా పడుతుంది. ఈ సూత్రాన్ని అనుసరించే దేశాలు, మొదట కొంచెం దెబ్బతిన్నట్లు కన్పించవచ్చు; చివరికి విజయం ఆ దేశాలకే లభిస్తుంది. ఆ దేశాలకు అపజయం అంటూ ఎన్నడూ వుండదు.

మహాత్మాగాంధీ అహింసా తత్వాన్ని బోధించారు. ఆయన బోధించిన దాన్ని చూచుకొని మనం గర్విస్తున్నాము. ఆయన చెప్పిన ముఖ్య సూత్ర

వ్యోమాస్త్రాల అభివృద్ధి

అమెరికా బ్రిటన్‌ల సహకారం కోసం నిపుణుల నియామకం

వాషింగ్టన్, అక్టోబరు 24 : వ్యోమాస్త్రాల అభివృద్ధి రంగంలో అమెరికా, బ్రిటన్‌ల సహకారానికి నిర్దిష్టమైన సూచనలు చేసే నిమిత్తం అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్, బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ ఈ రోజున నిపుణులతో రెండు సంఘాలు నియమించారని అధికారరీత్యా ప్రకటించారు.

శ్రీ ఐసెన్‌హోవర్, శ్రీ మాక్మిలన్ గత రాత్రి మూడున్నర గంటలసేపు సంప్రతింపులు జరిపారు. ఈ రోజున తిరిగి సమావేశమై వారు తమ చర్చలు కొనసాగించారు.

ఆ ఉభయులు నేటి ఉదయం సమావేశమైన తరువాత అధ్యక్షుని భవనం నుంచి వెలువడిన ప్రకటనలో "అణ్వస్త్రాల రంగంలో అమెరికా, బ్రిటన్‌లకు ఉండవలసిన సంబంధం గురించి, సహకారం గురించి" అణ్వస్త్రాల సంఘం సూచనలు చేయగలదనిఉన్నది. అణ్వస్త్రాల సంఘానికి బ్రిటిష్ ప్రభుత్వ అణుశక్తి శాఖాధిపతి సర్ ఎడ్వర్డ్ ప్లాండెక్, అమెరికా అణుశక్తిసంఘాధ్యక్షుడు శ్రీ లూయీ ఎల్. స్ట్రాస్ నాయకత్వం వహిస్తారు.

వ్యోమాస్త్రాల సంఘానికి బ్రిటిష్ రక్షణశాఖ శాశ్వత కార్యదర్శి సర్ రిచర్డ్ పవెల్, అమెరికా రక్షణశాఖ ఉపకార్యదర్శి శ్రీ డోనాల్డ్ క్వార్టర్స్ నాయకత్వం వహిస్తారు. "సైనిక రక్షణ విషయంలోను, ముఖ్యంగా వ్యోమాస్త్రాలు, రాకెట్లకు సంబంధించిన సమస్యలు గురించి సూచనలు చేయ"మని ఈసంఘాన్ని కోరినట్లు కూడా ఆ ప్రకటనలో ఉన్నది.

శ్రీ ఐసెన్‌హోవర్, శ్రీ మాక్మిలన్ ప్రస్తుతం కొనసాగిస్తున్న సంభాషణలు సమాప్తం కావడానికి ముందుగానే ఉభయ నిపుణుల బసాలు తమ సూచనలు చేయగలవని వైట్‌హౌస్ సమాచారశాఖ కార్యదర్శి శ్రీ జేమ్స్ హాగర్టీ విలేకరులతో చెప్పారు.

ఈ నిపుణుల సంఘాలు శాశ్వతంగా పనిచేసే సంఘాలా అని విలేకరులు ప్రశ్నించారు. దానికి ఇప్పుడు సమాధానం చెప్పలేనని శ్రీ హాగర్టీ అన్నారు. ఇప్పటి సమావేశాలు ముగిసిన తరువాత కూడా నిపుణుల సంఘాలు తమ పరిశీలన కొనసాగించే అవకాశం లేకపోలేదని ఆయన సూచించారు.

భూయోక్త అధ్యక్షులు కాక ఆయా సంఘాలలో ఇంకా ఎవరెవరు సభ్యులుగా ఉంటారని ప్రశ్నించగా "వారు నిపుణుల పేరలో తీసుకొనవచ్చు"నని శ్రీ హాగర్టీ చెప్పారు. ఆసంఘాలు నేటి అమెరికా సమావేశం అవుతాయని ఆయన చెప్పారు.

నేటి రాత్రి వైట్‌హౌస్‌లో జరుగనున్న విందుకు ఉభయ దేశాల విదేశాంగ మంత్రులను, ఉన్నతాధికారులను కూడా ఆహ్వానించినట్లు, ఆ విందులో చర్చలు కొనసాగుతాయని ఆయన ప్రకటించారు.

నిపుణుల సంఘాల సమావేశాలకు కాని, ఆసంఘాలు చేసే సూచనలు పరిశీలించడానికి కాని కాంగ్రెసు సభ్యులను ఆహ్వానిస్తారా అని విలేకరులు ప్రశ్నించారు.

(మాక్ మేహాన్ చట్టం క్రింద అమెరికా ప్రభుత్వం మిత్రదేశాలకు రక్షణకు సంబంధించిన రహస్యాలు వెల్లడి చేయడానికి వీలులేదు.)

"ఈ రంగాలలో కొత్తగా చట్టాలు చేయవలసిన ఆవశ్యకత ఉన్నదని బ్రిటిష్‌వారు మేము కూడా గుర్తించాం"మని శ్రీ హాగర్టీ చెప్పారు.

అధికోత్పత్తికి జాతీయ ఉద్యమము

నవంబర్ 1, 2 తేదులల్లో గోష్ఠి ఏర్పాటు

న్యూఢిల్లీ, అక్టోబరు 24 : ఏ ఏ సిద్ధాంతాలు ప్రాతిపదికగా, జాతీయ అధికోత్పత్తి ఉద్యమము కొనసాగేది నవంబర్ 1, 2 తేదీలలో యిక్కడ జరుగుతున్న ఒక గోష్ఠిలో నిర్ణయించటం జరుగుతుంది. ఒక భారతవాణిజ్య, పరిశ్రమలశాఖ దీనిని ఏర్పాటు చేస్తున్నది.

జాతీయ సంస్థలలోని కార్మిక, యజమానుల ప్రతినిధులు, కేంద్రశాఖలు, ప్రణాళికా సంఘం, రాష్ట్ర ప్రభుత్వాలు తదితర నిపుణులు యీగోష్ఠిలో పాల్గొంటారు. భారీ పరిశ్రమలశాఖ మంత్రి శ్రీ యస్. యస్. పా దీనిని ప్రారంభిస్తారు.

పత్రికా సంస్థల ఇన్‌స్పెక్టరు నియామకం

మదరాసు, అక్టోబరు 25: మదరాసు ప్రభుత్వం పత్రికాసంస్థల ఇన్‌స్పెక్టరు నియామకాన్ని మంజూరుచేసింది. పత్రికా రచయితల చట్టం, దాని క్రింద తయారయ్యే నిబంధనలు, వేతన నిర్ణయ మండలి నిర్ణయాలను పూర్తిగా పత్రికలు అమలు జరుపుతున్నదీ లేనిదీ గమనించే ఈ ఉద్యోగి ప్రధానకార్యాలయం మదరాసులో వుంటుంది.

మదరాసు కార్మికమంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్ నిన్న రాష్ట్ర కార్మిక సలహాసంఘంలో పత్రికా యజమానులతో తాము జరిపిన సంప్రదింపుల ప్రస్తావ వచ్చినప్పుడు ఈ విషయాన్ని తెలియజేశారు.

కార్మిక వివాదాల చట్టంక్రింది నిబంధనలను అనుభవం, కాలాన్నిబట్టి సంస్కరించే విషయంకూడా మదరాసు ప్రభుత్వం ఆలోచనలో వున్నట్లు కార్మికమంత్రి తెలియజేశారు.

"కరువు వస్తుందన్న భయం అనవసరం"

రాయలసీమ రైతులకు విజ్ఞప్తి

అనంతపురం, అక్టోబరు 23 : "కరువు వస్తుందేమోనన్న భయాన్ని పూర్తిగా విస్మరించండి. నీటిఎద్దడి పరిస్థితిని ధైర్యంగా ఎదుర్కోండి. ఈ ప్రాంతంలో ప్రధాన వాణిజ్య పంట అయిన వేరుసెనగ పూర్తిగా దెబ్బతిని పోకుండా సకాలంలో తగిన ఏర్పాట్లు చెయ్యండి." అని రాయలసీమ ప్రజలకు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి విజ్ఞప్తిచేశారు.

అనంతపురం జిల్లాలో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి రెండు రోజులు పర్యటించారు. వ్యవసాయావసరాలకు విద్యుచ్ఛక్తిని సప్లయి చేయించి కరువు బాధితులకు సహాయం ఏర్పాటు చేయించవలసినదిగా పలుగ్రామాలలో ముఖ్యమంత్రికి విజ్ఞప్తులను సమర్పించారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులద్వారా ఇప్పటికంటే ఎక్కువ పంటలు పండించేందుకు రాయితీలు కృషిచేయవలసినదిగా రైతులకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. రాయలసీమ జిల్లాల్లో ముఖ్యమంత్రి అయిదురోజులు పర్యటించారు. వేరుశెనగకు మిడతల బెడద దాపురించింది. జొన్నలు బాగానే పండేటున్నవి. ఇక ఒకటి, రెండు వానలు కురిస్తే జొన్నలకు దిగులుండదని ముఖ్యమంత్రి అన్నారు. మిడతల బెడదను నివారించడమనేది అసాధ్యమైనపనికాదన్నారు. అయితే రైతులు జాగ్రత్తపడి పంట అంతా చెడిపోకుండా సకాలంలో తగు ఏర్పాట్లు చేయడం అవసరమని ముఖ్యమంత్రి వివరించారు. ఋతుమానం పరిస్థితులు కొంచెం ఆందోళన కలిగిస్తున్నా రాయలసీమ అంతటా పెద్ద పెట్టున సహాయకార్యక్రమాలను జరపవలసినంతటి ప్రమాదం మేమీ లేదని ముఖ్యమంత్రి విశదంచేశారు. ఇంకా ఇట్లా చెప్పారు : "వానలు కురవలేదని నిస్పృహపడి 'సహాయం' 'సహాయం' అని ప్రజలు ఆందోళనచేయడం బాగా లేదు. నీటి ఎద్దడి పరిస్థితులను తమ ప్రయోజనాలకు వినియోగించుకోవాలని కొన్ని రాజకీయపక్షాలు ప్రయత్నిస్తున్నవి. ఆ ఉద్దేశంతోనే గొరంతే పరిస్థితిని కొండంత ప్రమాదంగా చిత్రిస్తున్నారు. కరువుకంటే కరువు వస్తుందనే భయం ప్రమాదకరమైనది. అటువంటి భయానికి వ్యక్తి చెప్పి సమైక్యంగా కరువు నివారణకు అవిరళకృషి చేయవలసినదిగా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రజలందరికీ సరిపోయే ఆహారధాన్యాలున్నవి. సహాయకేంద్రాలవంటివాటిని ఏర్పాటు చేయవలసిన పరిస్థితి ఏమీ లేదని స్పష్టంగా చెబుతున్నాను."

పరిస్థితిని ఎప్పటికప్పుడు జాగ్రత్తగా గమనించి, మిడతల బెడద నివారణకు చేయగలిగిన సహాయమంతా రైతులకు చేయవలసినదిగా అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. (స్వ. వి.)

మచిలీపట్నం రేవు

మరో మట్టి త్రవ్వకం యంత్రం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 23: మచిలీపట్నం రేవుకు మరో మట్టి త్రవ్వకం (డ్రెడ్జరు) యంత్రాన్ని పంపాలని రాష్ట్రప్రభుత్వం ఆలోచిస్తున్నదని, రహదార్ల శాఖామంత్రి శ్రీ ఎం. వరసింగరావు ఇవాళ చెప్పారు.

శ్రీ వరసింగరావు ఈ నెల రెండు, మూడు వారాలలో, కాకినాడ, మచిలీపట్నం రేవులు తనిఖీచేసి వచ్చారు.

ఆయన ఇంకా ఇలా చెప్పారు: "కాకినాడరేవులో ఇప్పుడు మూడు త్రవ్వకంయంత్రాలు పనిచేస్తున్నాయి. రేవు అధికారులు, వర్తకులు, అఖండ గౌతమి అనే త్రవ్వకం యంత్రాన్ని ఐదారు నెలలపాటు మచిలీపట్నం రేవుకు పంపాలని అడిగారు. ఈ విషయాన్ని ప్రభుత్వం తిప్పకుండా సానుభూతితో ఆలోచిస్తుంది. మచిలీపట్నంరేవుకు ఒక 'టగ్' (నౌకలను రేవుకు లాక్కొని వచ్చే పడవ)ను యేర్పాటుచేయాలని ప్రభుత్వం అనుకొంటున్నది. ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో, ఇందుకు వీలు కల్పించడమైంది.

800 టన్నుల పడవలను మచిలీపట్నం రేవులో నిర్మించడానికి సదుపాయాలు కల్పించాలని వాణిజ్యమండలి అర్థించింది. ఈఅభ్యర్థనను కూడా ప్రభుత్వం జాగ్రత్తగా ఆలోచిస్తుంది.

కాకినాడ రేవులో సరుకులు త్వరగా పంపించి వేయడానికి ఇంకా, ఎక్కువ వాగన్లు సప్లై చేయించాలని రేవు అధికారులు అడిగారు. ఇప్పుడు రోజుకు సగటున 25 వాగన్లను రైల్వే అధికారులు ఇస్తున్నారు. రోజూ 100 వాగన్లు సప్లై చేయించాలని వాణిజ్యమండలివారడిగారు. రేవు అధికారి అభిప్రాయం కూడా ఇలాగే ఉంది. ఈ విషయమై కేంద్ర ప్రభుత్వానికి వ్రాస్తాము.

'రైల్వే అధికారులకు చెందిన కొంత భూమి ఇనుప ఖనిజం, తదితర సామగ్రి వేరుచేసి పెట్టకోడానికి రేవు అధికారులకు ఇవ్వాలి. రైల్వే అధికారులు యిందుకు ఒప్పుకొంటే, ఇతరత్రా రైల్వేకు స్థలం చూపించే విషయం ఆలోచించవచ్చు. ప్రభుత్వానికి స్థలాలున్నవి. వాటిని రైల్వే అధికారులకు బదలాయించవచ్చు.'

అణ్వస్త్ర యుద్ధం

పశ్చిమ రాజ్యాల సైన్యాధికారుల సమాలోచనలు

మెల్బోర్న్, అక్టోబరు 23: ఆగ్నేయాసియాలో అణ్వస్త్ర యుద్ధానికి సంబంధించిన సమస్యలు గురించి బ్రిటన్, అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజీలాండ్ కేంద్రాల ఉన్నత సైన్యాధికారులు రహస్య సంభాషణలు ప్రారంభించారని 'మెల్బోర్న్ హెరాల్డ్' పత్రిక ఈ రోజున ప్రకటించినది.

విక్టోరియాలో జరుగుతున్న ఈ సంభాషణలలో 110 మంది ఉన్నతసైన్యాధికారులు పాల్గొంటున్నారు.

అణ్వస్త్ర పరీక్షల నిషేధానికి జపాన్ కృషి

న్యూయార్క్, అక్టోబరు 23: అణ్వస్త్ర పరీక్షల నిషేధం పట్ల సమితి ఆమోదం పొందేందుకుగాను జపాన్ విదేశాంగ మంత్రి శ్రీ ఫూజియామా వివిధ దేశాల ప్రతినిధులతోను సంప్రదింపులు జరుపుతున్నారు. భారతరక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్, ఈజిప్టు విదేశాంగ మంత్రి డాక్టర్ ఫౌజీ, బ్రిటిషు ప్రభుత్వ ఉపమంత్రి శ్రీ ఫూజియామా మాట్లాడారు.

అణ్వస్త్ర పరీక్షల నిషేధాన్నిగూర్చి శ్రీ మీనన్‌తో ఈయన కిప్పక మాట్లాడి ఉంటారని జపాన్ వర్గం అన్నారు.

ఫ్రాన్స్ కూడా అణ్వస్త్రాలు పరీక్షిస్తుందట

న్యూయార్క్, అక్టోబరు 23: అణ్వస్త్ర పరీక్షలు నిలిపివేయడానికై అంతర్జాతీయ వప్పందం కుదరని పక్షంలో, ఫ్రాన్స్‌కూడా అణ్వస్త్రాలు పరీక్షించడానికి సిద్ధంగా ఉందని, అణ్వస్త్రాలకు ఉపయోగించే సామగ్రిని ఫ్రాన్స్ తయారుచేస్తున్నదని, జాలెస్‌మోక్ నిన్న వెల్లడించారు. నిరాయుధీకరణ వ్యవహారంలో ఫ్రెంచి నిపుణుడు ఈయన.

"అణుశక్తి పదార్థాలను శాంతి ప్రయోజనాలకే ఉపయోగించ గలమని మా ఆశ. అయితే, మిగతావారు అణ్వస్త్రాలు పేర్చుకొంటుంటే, మేము ఊరుకొనేది లేదు. వారిలాగానే మేమూ చేస్తాం" అన్నారాయన.

తను 1950-51 లో ఫ్రెంచి రక్షణ మంత్రిగా ఉన్నప్పుడు, 8 వేల మైళ్ళ పోయే రాకెట్‌ను సహారా ఎడారిలో పరీక్షచేసి పెడతామని అమెరికాకు ఫ్రాన్స్ చెప్పిందని వెల్లడించారు. ఐతే 8 వేల మైళ్ళ పోయే రాకెట్‌ను ఫ్రాన్స్ ఇప్పుడుగాని, లేక ఇదివరకు ఎప్పుడైనా గాని పేల్చిందో లేదో చెప్పనని ఇది సైనిక రహస్యాలలో ఒకటని ఆయన అన్నారు.

కొన్ని ఏళ్ళ పాటు పెద్ద అభివృద్ధి పనులకు స్వస్తి

ధనాభావమే కారణమని ముఖ్యమంత్రి వివరణ

అనంతపురం, అక్టోబరు 23 : "కొత్త పన్నులు విధిస్తే చెల్లించగల స్థితిలో ప్రజలులేరు. పోనీ కేంద్ర ప్రభుత్వం నుంచో, ప్రజల వద్దనో అప్పులు సేకరించుదామంటే,అందుకు కూడా అంత అవకాశం కనిపించదు. కనుక ఎంత ప్రయోజనకరమైన వైనానరే కొన్ని సంవత్సరాలపాటు పెద్దపెద్ద అభివృద్ధి పనులను రాష్ట్రప్రభుత్వం కొత్తగా ప్రారంభించదు." అని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి చెప్పారు.

కళ్యాణదుర్గం తాలూకా కంచియారు గ్రామంలో జాతీయ వికాస కేంద్రానికి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. సభకు శాసనసభ్యుడు శ్రీ కె. వి. వేమారెడి అధ్యక్షతవహించారు. జాతీయాభివృద్ధి కార్యక్రమాలవల్ల గ్రామాలలోని ప్రజలలో కొత్తగా చైతన్యం వచ్చిందనీ, చిన్న చిన్నలోపాలున్నా, అభ్యున్నతి సాధనకు ప్రజలను ఈ పథకాలను ఉత్సాహపరుస్తున్నవనీ ముఖ్యమంత్రి అన్నాయి.

ధనాభావంవల్ల కొన్ని సంవత్సరాల పాటు పెద్ద పెద్ద అభివృద్ధి పనులను రాష్ట్రప్రభుత్వం కొత్తగా ప్రారంభించే అవకాశం కనిపించదంటూ గ్రామాలన్నింటికీ అత్యవసర సౌకర్యాలు ఏర్పడేదాకా, ఎన్ని వ్యయప్రయాసాలకు గురికావలసి వచ్చినాసరే— గ్రామాల అభ్యున్నతికి వినియోగపడే పథకాలను మాత్రం అమలుజరిపి తీరుతామని ముఖ్యమంత్రి స్పష్టంచేశారు. అభివృద్ధి పనులలో అధికారులతో సహకరించ వలసినదిగా గ్రామాలలోని ప్రజలకు ముఖ్యమంత్రి విజ్ఞప్తిచేశారు. ఆనవసర వివాదాలను కట్టిపెటి సమైక్యంగా కృషిచేసి, ప్రభుత్వం ఇచ్చే సహాయంవల్ల వీలైనంత ఎక్కువ ప్రయోజనం పొందవలసినదిగా అభ్యర్థించారు.

అభివృద్ధి కేంద్ర కార్యాలయానికీ, అభివృద్ధి పనులను వివరించే వస్తుప్రదర్శనకూ ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు.

జాతీయవికాస కార్యక్రమాల ప్రయోజనాలను శ్రీయుతులు పి. రామాచార్యులు, కె. శాంతిప్పగారలు వివరించారు.

తాలూకా కాంగ్రెసు సంఘాలూ, ఇతర సంఘాలూ ముఖ్యమంత్రికి హృద్యగత వినతిపత్రాలను సమర్పించినవి. శ్రీ బి. ఓబయ్య వందన సమర్పణ చేశారు. (స్వ. వి.)

ఆకాశవాణి ప్రత్యేక కార్యక్రమం

విజయవాడ, అక్టోబరు 24: ముక్త్యాల పుట్టపర్తి చికిత్సా కేంద్రం ప్రారంభోత్సవంలో, ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రసంగం, తదితర కార్యక్రమాలను ఆకాశవాణి విజయవాడ కేంద్రం 26 వ తేదీ రాత్రి గం 7.50 ప్రత్యేక వార్తా సమీక్షగా ప్రసారం చేస్తుంది.

ఈ కార్యక్రమాన్ని 357.1 మీటర్ల మీద వినవచ్చు.

ఉత్తర సుమత్రాకు ఇండోనీషియా దళాలు

జకర్తా, అక్టోబరు 23 : ఉత్తర సుమత్రాలోని మెదాన్‌కు ఇండోనీషియా దళాలను పంపారు. ఈమధ్య ఈ ప్రాంతంలోని సైనిక వర్గాలలో కలిగిన మార్పు పరిణామాల దృష్ట్యా సైన్యాన్ని పంపారని తెలిసింది. అది వారంనాడు తాము మెదాన్‌కు వెళ్ళడానికీ, సైన్యాన్ని పంపడానికీ సంబంధం లేదని ఇండోనీషియా ముఖ్య సైనికోద్యోగి అబ్దుల్ హారిస్ నసుషీన్ అన్నారు.

ఉత్తర సుమత్రాలో కర్నల్ థామస్ గింటింగ్స్ తిరిగి అధికారం చేపట్టగలరని ఇండోనీషియా సైనిక శాఖ ప్రతినిధి ఒకరు అన్నారు. ఈ ప్రాంతంలోని సైనికవర్గాలలో కలిగిన పరిణామాలవల్ల కర్నల్ గింటింగ్స్ మెదాన్‌నుండి పరిసర ప్రాంతానికి వెళ్లిపోయారని ఇక్కడి పత్రికలలో వార్తలు వెలువడ్డాయి.

బెంగాల్ బీహార్‌లకు లక్షటన్నుల బియ్యం

ఆంధ్ర మిల్లులవారి సంసిద్ధత

హైదరాబాదు, అక్టోబరు 24 : పశ్చిమ బెంగాల్, బీహార్ రాష్ట్రాల్లో, ఆహారకొరత యేర్పడిన ప్రాంతాలకు లక్ష టన్నుల బియ్యాన్ని యీ డిసెంబరులోగా పంపడానికి ఆంధ్ర మిల్లర్లు సంసిద్ధంగా ఉన్నారు. ఈ బియ్యం యావత్తూ ఆ ప్రాంతాలలో స్వేచ్ఛగా వ్యాపారం సాగించే వారికి పంపుతారట.

ఆంధ్రప్రదేశ్ బియ్యం మిల్లు సంఘ కార్యదర్శి శ్రీ ఎం. వి. రత్నం ఈ విషయమై, ఇవాళ ఒక ప్రకటన చేస్తూ ఆంధ్రలో బియ్యం మిల్లర్ల వద్ద, రైతుల వద్ద ఎగుమతి చేయడానికి 120 వేల టన్నుల బియ్యం నిలవ ఉండదని, బహిరంగ పంట రాబడంతో, ఈ నిల్వ 150 వేల టన్నులదాకా పెరుగుతుందని దక్షిణ ఆహార మండలానికి ఈడిసెంబరు దాకా కావలసిన బియ్యం 50 వేల టన్నుల కంటె ఎక్కువ ఉండదని, కాబట్టి ఈ మండలం వెలుపలి ప్రాంతాలకు ఎగుమతి చేయడానికి లక్షటన్నులు మిగిలి ఉంటుందని తెలియజేశాయి.

ఆంధ్రలో మిగిలి ఉన్న బియ్యాన్ని బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు రవాణా చేయడానికి, లిగినన్ని వాగన్లు ప్రభుత్వం సప్లైచేయాలని శ్రీ రత్నం ఈ ప్రకటనలో అర్థించారు.

మద్రాసు ఎగువ శాసన సభకు ఎన్నికలు

మద్రాసు, అక్టోబరు 25: మద్రాసు ఎగువ శాసనసభ సభ్యత్వం గరిష్ఠసంఖ్య 50 నుంచి 63 వరకు పెంచి ఉన్నందువల్ల దిగువ శాసనసభ నుంచి 5 గురు సభ్యులను ఎన్నుకోవలసి ఉన్నది. ఈ అయిదుగురు సభ్యుల ఎన్నికకుగాను అభ్యర్థిపత్రాలు దాఖలుకు నవంబరు 4 వరకు గడువు ఉన్నది. ఎన్నిక నవంబరు 16 వ తేదీన జరుప నిశ్చయించి ఉన్నారు.

రాజ్యసభలో మద్రాసు అభ్యర్థి అయిన శ్రీ యస్. హెచ్. రాజీవామా చేసివందువల్ల ఏర్పడ్డ ఖాళీని భర్తీచేయటానికి కూడా అదేరోజున ఎన్నిక జరుగుతుంది.

మీ సొమ్మును
సెంట్రల్ బ్యాంక్
వారి
మూడు యేండ్ల క్యాష్‌సర్టిఫికేట్లలో
పెట్టుబడి పెట్టి
సం॥ నకు 4% వంతున చక్రవడ్డీ సంపాదించండి
చెల్లించిన ప్రతి రు. 88.90 లకు
3 యేండ్లలో మీకు రు. 100.00 వస్తుంది
నిబంధనలకు మీ ప్రాంచిలకు వ్రాసి పొందవచ్చును.
సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్.
SISTAS — BC - 6.

టెండరు నోటీసు
నాగార్జునసాగర్ డామ్
ఈ క్రింద వివరించిన పనులకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, డ్రిల్లింగ్ & గ్రౌటింగ్ డివిజన్‌వారిచే 10-11-57 తేదీన సా॥ 3 గంటలవరకు నాగార్జునసాగర్ డామ్, లేఫ్ట్‌బ్యాంక్, విజయపురి వార్తుపోస్టు, హైదరాబాదు (మార్గం) నందలి వారి ఆఫీసువందు సీలువేసిన టెండర్లు దాఖలుచేసికొని, అదేదినము సా॥ 4 గంటలకు విప్పి పరీక్షించెదరు.
టెండరుఫారములు, యితర డాకుమెంట్లు 25-10-57 నుండి 8-11-57 వరకు సెట్టు 1 కి రు. 4.08 వంతున చెల్లించి, ఇంజనీరు వారి ఆఫీసునుండి పొందవచ్చును.

పరుస నెం.	పని పేరు	బయానా సొమ్ము	పనిపూర్తి చేయవలసిన కాలం
1.	వర్కుషాపు ప్రాంతములోపల గారేజీలు కట్టుటకు అవసరమైన నిర్మాణపు పనులకు	రు.184/-	1 నెల

కంట్రాక్టు ఫారము : K. 2.



TRAYONS
రేయాన్ నూలు
ట్రేయోఫేన్
పేపరు
అద్భుతమైన ప్యాకింగ్ సామగ్రి....
దేశ అభ్యుదయానికి తయారు చేయబడుతున్నవి
"ట్రేఫూన్స్" రేయాన్ నూలుతో తయారైన గుడ్డలు వాగ్యతకు, మన్నికకు పేరొందినవి.
"ట్రేయాన్స్" రేయాన్ నూలు 100, 120 & 150 టిర్స్‌లో దొరకును.
"ట్రేయోఫోన్" (సెల్యులోస్ (టాన్స్‌పరెంట్ ఫిల్మ్) ఆధునికమైన ప్యాకింగుకు ఆదర్శమైన సామగ్రి.
మీ సామగ్రి ఆరాతా ఆధునిక పద్ధతిలో ప్యాకింగు చేయండి.
"ట్రేయోఫోన్" 20" × 30" సైజులో లక్షకట్టె 500 పేజ్ షీటులో దొరకును.
స్టాకిస్టులు
రేయోన్ ట్రేడర్స్
ప్రైవేట్ లిమిటెడ్,
27, కోరల్‌మర్చంట్ వీధి, మద్రాసు-1.
ఫోన్ : 2548 Grams : "CELYARN"
బ్రాంచీలు : సేలం, మధురై, కోయంబత్తూరు.
హైదరాబాద్‌లో డీలర్లు : ఆర్. కుప్పస్వామి అండ్ కో, పాన్‌బజార్, సికింద్రాబాద్.

ఆంధ్రపత్రిక
సచిత్ర వారపత్రిక
30-10-57 బుధవారం
60 పేజీలు 25 నయాపైసలు
ఈ సంచికలో ఆకర్షణలు:
అత్తగారూ - ఆచారాలూ
—సినీతార శ్రీమతి భానుమతి
ఇప్పటికి తిరుగుతున్న కృత్రిమ చంద్రగోళం
(వ్యా సం)
పార్వతి [కథ] —కుమారి నందుల సుశీలాదేవి
ప్రకృతి పరిష్కారం [కథ] —గాడేపల్లి సీతారామయ్య
యథాపూర్వం [కథ] —కనక్ ప్రవాసి
బడ్జెట్ ప్రసంగం [కథ] —జి. రామకృష్ణ
గుండ్రని భూలోకం [కథ] —తెన్నేటి అహల్యాదేవి
మోచేతి పద్మమ్ము...[వనితాలోకం] —భారవీకల్యాణి
కార్తికదీపాలు [,,] —బి. ఎస్. లక్ష్మి
కోటి విద్యలు... [,,] నారాయణం పుణ్యావతి
క్షీరాన్నప్రియుడు [కథ]
—వేదిద వెంకటసత్యనారాయణమూర్తి
ఉత్తరం రాసిపెట్టాలంటే [కథ] —కృష్ణశ్రీ
ఇంకా న్యూఢిల్లీ లేఖ, పత్రికా ఫలితాలు, వనితాలోకం, విక్రమార్కుడి మార్కుసింహాసనం, సినిమా వగైరా.

రైతులకు ఆర్థికరక్షణ కల్పించాలి

వినోబా వ్యాఖ్యానంపై రంగా వివరణ

నిడుబ్రోలు, అక్టోబరు 22: "దేశంలో రైతుల ఆర్థిక వ్యవస్థకు గల ప్రాముఖ్యాన్ని గుర్తించి, ఇతర ఆర్థిక వ్యవస్థలకు ఇచ్చినట్లుగానే తగిన రక్షణ, ప్రోత్సాహం, హామీ కలిగించటం అవసరమనే విషయాన్ని కాంగ్రెసువాదం, ప్రభుత్వం గుర్తించాలి. ఈ విషయాన్నే ఇటీవల బందరులో జరిగిన కిసాన్ మహాసభలో నేను వివరించాను. అంతేకానీ వినోబాజీ భూదానయాత్రను బలహీనపరచాలని నా భావం కాదు" అని పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎన్. జి. రంగా ఇటీవల శ్రీ వినోబాభావే తమపై చేసిన వ్యాఖ్యానాలకు సమాధానంగా ప్రకటించారు.

శ్రీ రంగా చేసిన ప్రకటనలో ఇంకా ఇలా ఉంది: "మాలో పలువురు పంచాయతీలను, సహకార సంఘాలను నెలకొల్పి, వాటి అభివృద్ధికి పాటుపడినవారున్నారు. అందువల్ల ఈ సంస్థలలో ఉంటే లోటుపాట్లు ఏమిటో తెలుసుకునేందుకు నాకు అవకాశం కలిగింది. వీటినే నేను ఆ మహాసభలో వివరించాను. శ్రీ వినోబాకు కూడా ఈ లోటుపాట్లు తెలిసి ఉన్నట్లయితే, గ్రామాలలో ప్రస్తుతం రైతుల అధీనంలోఉన్న భూములన్నింటినీ పంచాయతీలకు అప్పగించి, సేద్యంచేయించటం మంచిదని భావించి ఉండేవారు కాదేమో. ఏన్నో పంచాయతీలు ఇప్పుడు పొరుగు ఎడల తిమకుగల స్వల్ప బాధ్యతలను, వచ్చే కొద్ది ఆదాయాలను సక్రమంగా నిర్వహించటంకానీ, వినియోగించుకోవటంకానీ చేయలేకపోతున్నాయి. ప్రజల సాంఘిక జీవనంలో ఏకమత్యానికి చెరువు కలిగించే కీకులు, కుల తత్వాలు మొదలైనవి పంచాయతీ రాజకీయాలలో విస్పష్టంగా ప్రకటితమవుతున్నాయి. వీటివల్ల అల్పసంఖ్యాకవర్గాలవారికి అనేక ఇబ్బందులుకూడా కలుగుతున్నాయి. చాలా కోట్ల పంచాయతీలు ఆదాయాన్ని సద్వినియోగం చేసుకోలేకపోవటమేకాక, అభివృద్ధి కార్యక్రమాలలో గ్రామీణుల సహకారాన్ని పొందలేక పోతున్నాయి. అధిక సంఖ్యాకవర్గాలకు అల్పసంఖ్యాకవర్గాలకు మధ్య సహకారసంబంధాలను నెలకొల్పలేకపోతున్నాయి. ఇటువంటి పరిస్థితులలో వాస్తవిక దృష్టితో పరిశీలించే రాజకీయవాదులెవరైనా సరే గ్రామాలలోని భూములన్నింటినీ పంచాయతీలకు అప్పగించినందువల్ల కలిగే ప్రమాదాన్ని గుర్తించకపోరు."

"పంచాయతీలంటేనూ, సహకార సంఘాలంటేను జాతీయ అభిమానం ఉన్నది. 1933-35 సంవత్సరాలలో గుంటూరు జిల్లాలో పంచాయతీ ఉద్యమానికి జాతీయత్వం వహించి, మొత్తం 900 గ్రామాలకుగాను 700 గ్రామాలలో పంచాయతీ సంఘాలు ఏర్పాటు కావటానికి నేను సహాయపడ్డాను. అనేక ప్రాథమిక సహకార సంఘాల అభివృద్ధికోసం కృషిచేయటమేకాక రాష్ట్ర స్థాయిలో ఏర్పడిన సహకార సంఘాలలో కూడా పనిచేశాను. కిసాన్ ఉద్యమంలో వాతోపాటు పనిచేస్తున్న అనేకమంది ఇతరులకుకూడా ఈ విధమైన అనుభవం ఉంది. అందువల్ల వీటిలోగల బాగుపోగులేమిటో మాకు కొంతవరకు తెలుసు. రైతుల దైనందిన ఆర్థిక కార్యక్రమాలకు సంబంధించిన బాధ్యతలను పంచాయతీలకు అప్పగించరాదని మేము విశ్వసిస్తున్నాం. చేతేతి పారిశ్రామికులు వారి ఇండ్లలో ఉండి సొంత పరికరాలతో స్వతంత్రంగా పనిచేసుకోవటానికి సహకారోద్యమం అవకాశం కల్పించింది. రైతులకుకూడా ఇలాంటి సహకారోద్యమమే కావాలని మేము కోరుతున్నాం."

పంచాయతీలు భూములను సేద్యం చేయించటానికి మేనేజర్లను నియమించక తప్పదు. ఈ ఉద్యోగులపై అటు పంచాయతీలు, ఇటు రాష్ట్ర ప్రభుత్వం కూడా పెత్తనం చేస్తాయి. వినోబాజీ, తాము సేవాసహకార సంఘాలు నెలకొల్పాలని మాత్రమే కోరుతున్నామనీ, భూమి సహకార సంఘాలు కావాలనటం లేదని చేసిన వివరణ అమూల్యమైనది. ప్రభుత్వాన్ని మేము కోరుతున్నదికూడా అదే. ప్రభావనికూడా ఇటీవల సేవా సహకార సంఘాలను వినియోగించుకోవటానికి సంసిద్ధత ప్రకటించారు. అయినప్పటికీ రైతులకు ఇంకా భయం తొలగలేదు."

"భారతదేశంలోని రైతులు, ముఖ్యంగా దక్షిణదేశంలోని వారు వివిధరకాల సేవా సహకార సంఘాలను ఏర్పాటు చేసుకుంటున్నారు. గ్రామంలోని భూములను కొన్ని భాగాల క్రింద విడగొట్టి ప్రత్యేకంగా వ్యవసాయం చేయటం మంచిదేనని వినోబాజీ అంగీకరిస్తున్నప్పుడు, గ్రామీణులకు విడివిడిగా స్వల్పమైన భూమి ఉన్నట్లయితే వారు ఉత్సాహంతో శక్తి వంచనలేకుండా పనిచేసి ఎక్కువ పంట పండించగలుగుతారని భావించటం కష్టమైనపనికాదు. రైతులు తమ సొంత భూమిలో పనిచేసేటప్పుడు సహకార సంఘాల యాజమాన్యంలోకన్నా, పంచాయతీల యాజమాన్యంలోకన్నా బాగా పనిచేయగలుగుతారు. సేవాసహకార సంఘాలు, పంచాయతీలు వీరికి మరికొన్ని వసతులు కలిగించి, దేశ పురోభివృద్ధికీ, రైతుల ఆర్థిక స్వాతంత్ర్యానికీ, సాంఘిక సంక్షేమానికీ సహాయ పడవచ్చు."

"బందరులో జరిగిన కిసాన్ సభలో రైతులను సత్యాగ్రహానికి సంసిద్ధం కావాలని మాత్రమే నేను విజ్ఞప్తి చేశాను."



శ్రీ గుమ్మడిదల వెంకటసుబ్బారావు షష్టిపూర్తి ఇటీవల అమలాపురంలో జరిగింది. కూర్చున్నవారిలో శ్రీయుతులు అయ్యంకి వెంకటరమణయ్య, జె. వి. బి. రామశ్రు, చెరుకువాడ వరసింహం, నడింపల్లి రామభద్రరాజు, జొన్నలగడ్డ మల్లపరాజు, కె.సి. వెంకటరత్నం, జి. రామచంద్రరావు, డి.వి. కృష్ణారావు, సుబ్బారావు దంపతులుఉన్నారు.

పటేలు, పటేల్ తల్లి దండ్రులు హతం

రణధీర్ సింగ్ గుల్‌గుల్‌వారా పోరాటం

భోపాల్, అక్టోబరు 24: గుల్‌గుల్‌వారా పటేల్‌ను, అతని తల్లిని, తండ్రిని, గూడా పోలీసులు గతరాత్రి జరిగిన పోరాటంలో కాల్చి చంపివేసినట్లు అక్కడ నుంచి వచ్చిన వార్తల వల్ల తెలుస్తున్నది.

ఈ పోరాటంలో పటేలు రణధీర్ సింగ్ చెల్లెలు గూడా తుతగ్రాత్రురాలైనట్లు తెలుస్తున్నది. ఆమెను వెంటనే ఆస్పత్రికి చేర్చారు. అయితే, ఆమె స్థితి ఏమీ బాగుండలేదు.

పోలీసులు నిన్న సాయంత్రం పటేలు ఇంటిమీద గ్రనేడ్లు, బాష్పవాయు గోళాలు ప్రయోగించారు. అప్పుడుగాని పటేలు అందులోంచి బయటికి రాలేదు. ఇంటికి నిప్పు అంటుకున్న తర్వాత తల్లితో, తండ్రితో, చెల్లెలుతో బయటికివచ్చి పోలీసులమీద, కొల్పులు మొదలు పెటాడు. పోలీసులు ఎదురుకొల్పులు ప్రారంభించారు. ఈ కొల్పులలో అతను, అతని తల్లితండ్రులు, చనిపోయారు. చెల్లెలుకు దెబ్బలు తగిలాయి.

ఇంతకుముందు పటేలు తుపాకికి బలి అయిపోయిన, హెడ్ కాన్‌స్టేబులు భపాకు నేడు భోపాలులో దహన సంస్కారాలుజరిగాయి. రాష్ట్రపోలీసు ఉద్యోగులు అతని శవాన్ని భోపాల్ వీధులలో ఊరేగిస్తూ, తీసుకుపోయారు. రాష్ట్రప్రభుత్వము, గవర్నరు, పోలీసుబలం, పూలమాలలు అర్పించారు. దహన సంస్కారాలకు గవర్నరు అంగరక్షకుడు శ్రీ టి. బి. ఆగా హాజరైనారు.

ఈ పోరాటంలో చనిపోయిన పోలీసులు మునురు కుటుంబాలకు, పింఛను, పారితోషికాలేగాక, పోలీసు అభివృద్ధి నిధిలోంచి గూడా కొంత డబ్బును మంజూరు చెయ్యగలరని తెలుస్తోంది.

పురుషోత్తపురం

నెల తే 16 వ శ్రీ టి. ఎస్ సోమయాజులు బ్రాంచి పోస్టాఫీసుకు ప్రారంభించేశారు. శ్రీ చాగంటి సుబ్బారావును బ్రాంచి పోస్టు మాస్టరుగా నియమించారు.

ప్రజల సహకారం లేకపోతే ఫలితం శూన్యం

అభివృద్ధి ప్రణాళికల అమలుపై ముఖ్యమంత్రి విజ్ఞప్తి

సంజామల, అక్టోబరు 19: "ప్రణాళికల కోసం ప్రభుత్వం ఎన్ని కోట్ల రూపాయలు వెచ్చించినా, ప్రజల సహకారం, సానుభూతీ లేకపోతే ఫలితం శూన్యమే నని కోయిలకుంట్ల తాలూకా సంజామల గ్రామంలో జాతీయాభివృద్ధి ప్రణాళిక కేంద్రాన్ని ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అన్నారు.

జిల్లాకాంగ్రెసు కార్యదర్శి శ్రీ మదుగు సుబ్బారెడ్డి, శాసనసభ్యులు శ్రీయుతులు పిడతల రంగారెడ్డి, కె. విజయభాస్కరరెడ్డి, ఇ. అయ్యపురెడ్డి, టి. జి. తిమ్మయ్య పెట్టి సెంటరా ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, స్థానిక పరిపాలన మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఇక్కడికి వచ్చారు. జిల్లాకాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పి. వెంకటసుబ్బయ్య, నంద్యాలపుర పాలకసంఘం అధ్యక్షుడు శ్రీ ఆత్మకూరు నాగభూషణం, శ్రీయుతులు ఆర్. వి. శేషాద్రి, వైసాని సత్యనారాయణ, గడ్డం సుబ్రహ్మణ్యంగుప్త, మహానందిరెడ్డి, జిల్లాపోలీసు సూపరింటెండెంటు శ్రీ పి. వెంకటేశ్వర్లు, జిల్లా ప్రణాళికలశాఖాధికారి శ్రీ జి. నారాయణసెట్టి, మహిళా సంక్షేమశాఖ ఉద్యోగి కుమారి తారాబాయ్ మొదలైనవారు స్వాగతం చెప్పారు.

ముఖ్యమంత్రికి కర్నూలుజిల్లా కలెక్టరు శ్రీ పి. సి. జేమ్స్ స్వాగతం చెప్పారు. జిల్లాలో జరిగిన అభివృద్ధి పనులను వివరించారు. పంచాయతీబోర్డు తరపున ముఖ్యమంత్రికి స్వాగతిపత్రం సమర్పించారు. ముఖ్యమంత్రిని పథకాలకు శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య పరిచయంచేశారు.

డబ్బు ప్రజలది

సంజామల ఫోర్టాలో జాతీయ వికాస కేంద్రం ఏర్పడు తున్నందుకు సంతోషం ప్రకటించి ముఖ్యమంత్రి ఇట్లా చెప్పారు: "ఈ కేంద్రంలో ఖర్చుచేసే డబ్బంతా ప్రజలదని మీరందరూ గమనించాలి. శ్రేయోదాసంలో మీఅందరూ పాల్గొనాలి. డబ్బు సరిగ్గా ఖర్చయ్యేటట్లు చూడడమేకాక, మితంగా ఖర్చయ్యేటట్లు కూడా జాగ్రత్తపడితేనే గ్రామాలలోని ప్రజల నితిగతులు బాగుపడతివి. కనీసం మన పిల్లలయినా సుఖపడాలనే దృష్టితోనే కదా ఈవాడు అభివృద్ధిపనులను జరిపిస్తున్నాము. ఆ దృష్టితోనే ప్రజలందరూ ప్రభుత్వంతో సహకరించడం అవసరం. ప్రజల సహకారం లేకపోతే ఏపనీ జరగదు."

"రాయలసీమ జిల్లాలలో ముఖ్యంగా కడప కర్నూలు జిల్లాల్లో హత్యిలెక్కువ అని పోలీసుశాఖ వివేదికలు వివరిస్తున్నవి. ఇటువంటి అఘాయిత్యాలను మానెయ్యాలి."

"కర్నూలు నుంచి వచ్చేటోవలో చేలల్లోని పంటలను చూచి చాలాబాధపడాను. పేరుశెనగ పాడైపోయింది. జొన్న ఇంతివరకూ బాగానే ఉన్నది మరి. ఈవారంలో వాన కురవకపోతే జొన్నపంట కూడా పాడైపోతుంది."

"కరువంటే భయపడవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను. ధైర్యంగా ఎదుర్కొనాలి. కరువు ప్రాంతంగా మారితే ప్రభుత్వం తప్పకుండా సహాయ పడుతుంది."

"విమర్శించడం అందరికీ చేతనైంది. కానీ, నిర్మాణాత్మకంగా ఏమీ చెప్పలేరు. ప్రజలకు ఉపయోగపడే పథకాలను సూచించలేరు. ఎవరు మంత్రి అయినా మరి ఏ మంత్రివర్గం వచ్చినా డబ్బులేకపోతే పనులు జరగవు."

"అప్పు తెచ్చి విద్యుచ్ఛక్తి పథకాలను అమలు జరుపుతున్నాం. ప్రాజెక్టులను నిర్మిస్తున్నాం"

భూమి సంస్కరణలు

"భూమి సంస్కరణల సమస్యపై కొందరు వ్యతిరేక ప్రచారం ప్రారంభించారు. ఈ సంస్కరణలవల్ల పాలకులు నష్టపోతే రైతులకు ప్రయోజనమే జరుగుతుంది. ప్రభుత్వం స్వాధీనం చేసుకునే భూమికి రాయలసీమ, పశ్చిమ ప్రాంతాలలో రైతులకు ఇచ్చే పరిహారం ఆయా భూముల సారాన్ని బట్టి ఉంటుంది. ఏ వందఎకరాలకు మించిన భూమోకల భూస్వాములు భూమి సంస్కరణలంటే భయపడాలికానీ, వ్యవసాయమే వృత్తిగా జీవించే రైతులకు భయం అనవసరం."

"కార్మికుల స్థితిగతులను బాగు చెయ్యాలనీ, ఆదాయాన్ని గ్రామాల అభ్యున్నతికి వినియోగించాలనే ఉద్దేశంతోనే బస్సు రవాణా పరిశ్రమను జాతీయం చేస్తున్నాం. అంతేకానీ బస్సుల యజమానులంటే మాకు ద్వేషమేమీ లేనేలేదు."

"శిస్తుల వసూలునూ, రుణాల వసూలునూ వాయిదా వేసి కరువు ప్రాంతంగా ప్రకటించవలసినదిగా విజ్ఞప్తులలో కోరుతున్నారు. మనకు మనమే కరువు ప్రాంతం అని అనుకోడం మంచిదికాదు."

"ఒక వేళ అటువంటి ప్రమాదమేవస్తే చేయగలిగిన సహాయం ప్రభుత్వం తప్పకుండా చేస్తుంది. కరువు వస్తుందని భయపడవద్దు."

శ్రీయుతులు అల్లూరి సత్యనారాయణరాజు, కాసు బ్రహ్మానందరెడ్డి గారలకు పంచాయతీబోర్డు తరపున స్వాగతపత్రాలు శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య సమర్పించారు.

ప్రజల సహకారం కలుపుకురావాలికనుక జాతీయవికాస పథకాలను అమలు జరపడం చాలా కష్టమని స్థానిక పరిపాలనాశాఖమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అన్నారు. అభివృద్ధి పనులలో సహకరించవలసినదిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

సమస్యానికి సముచితరీతిని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సత్యనారాయణరాజు సమాధానం చెప్పారు. శ్రీయుతులు బి. వి. సుబ్బారెడ్డి, కె. విజయభాస్కరరెడ్డి, మద్దూరి సుబ్బారెడ్డి, పి. పి. తిమ్మారెడ్డి, నివర్తి వెంకటసుబ్బయ్యగారలు కూడా ప్రసంగించారు.

ఆరోగ్య, పశువైద్య, వ్యవసాయ, మహిళా సంక్షేమశాఖలు, వస్త్రప్రదర్శనశాలలు ఏర్పాటుచేసినవి. చేనేతవస్త్రాల విక్రయశాలలూ, ఖద్దరు విక్రయశాలలూ కూడా ఏర్పాటైనవి.

కుమారి కిమంతి కమణి, మల్లన్న బృందం వినోదప్రదర్శనలు జరిపారు. మంత్రుల గౌరవార్థం జరిగిన విందులో అధికార అనధికార ప్రముఖులు పాల్గొన్నారు.

కృష్ణాలో బస్సు రవాణా జాతీయంవాయిదా పడదు

అనుకొన్నంత బాగా నిర్వహించలేకపోయినా పర్వాలేదని ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాదు, అక్టోబరు 24: "కృష్ణాజిల్లా బస్సురవాణాను జాతీయం చేయకుండా వాయిదా వేయడను నేది అసంభవం. ఇప్పుడు అటువంటి ప్రసక్తి లేదు. డబ్బుపరిమితినిబట్టి మేము అనుకొన్నంత బాగా దీన్ని అమలుజరుపలేకపోవచ్చు. అయినా ఫరవాలేదు" అని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఇవాళ పత్రికావిలేఖరులు సమావేశంలో ఖచ్చితంగా చెప్పారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"ఈవిషయంలో ప్రభుత్వ విధానాన్ని ప్రజలు సంపూర్ణంగా బలపరుస్తున్నారు. ఛార్జీలు పెరుగుతాయనే భయంతో, బస్సురవాణాను జాతీయం చేయడానికి ప్రజలు ఉత్సాహం చూపడం లేదనేమాట నిజంకాదు. అంతేగాక, రవాణాను జాతీయం చేయడంవల్ల ఒకేఒక వర్గానికి దెబ్బతగులుందనేమాట కూడా నిజంకాదు. పైకి మాత్రం రవాణాను కేవలం ఒక వర్గాన్ని దెబ్బతీయడానికి తలపెట్టారన్న భావం ఒకటి యేర్పడినా, ఏవర్గానికి దెబ్బతగులుందని అంటున్నారో, ఆవర్గంలో నూటికి 90 మంది ప్రభుత్వ నిర్ణయాన్ని బలపరుస్తున్నారు. ఒక్క బస్సు యజమానులు తప్ప, ఎవరూ ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకించడం లేదు. విపరీతమైన లాభాలు గుంజితేలేకగా డబ్బు చేసుకొంటున్న పద్ధతి చూస్తుండడం చేత, అసలు బస్సుల యజమానులంటేనే ప్రజలలో అసహ్యం ప్రబలింది. బస్సుయజమానులను ఎవరూ సమర్థించరు. మహా అయితే, వారి కుటుంబంలో మరీ అప్రులైన వారు బలపరుస్తారేమో. ఈ పానుభూతి, ఆ కుటుంబాలలోనే తతిమ్మవారిలో కన్పించదు.

"ఇక్కడి తెలంగాణాలో మాకు 80 మొదలు 50 దాకా మిరులు బస్సులుంటాయి. ఈరోడ్డు రవాణాశాఖ బస్సులను, కృష్ణాజిల్లాలో కొన్ని నిర్దిష్టమైన మార్గాలలో వాటిని నడుపుతాము. మరీ విపరీతంగా దెబ్బతినే బస్సు యజమానులకు ఇతర రాష్ట్రాలలోని ప్రత్యామ్నాయమైన మార్గాలు చూపుతాం. సంజీవయ్య, కర్నూలులో రవాణాశాఖమంత్రిగా వున్నప్పుడు, ద్వితీయ పంచవర్ష ప్రణాళిక ఆపాంతంవరకూ, రవాణా జాతీయంచెయ్యడం ఉండదు అని శెలవిచ్చినవాడం ఇప్పటి పరిస్థితులనుబట్టి నిలవదు. ఆంధ్రప్రదేశ్ యేర్పడినతరువాతి పరిస్థితులు మారిపోయాయి. వచ్చే ఏప్రిల్ నుండి రవాణాను జాతీయంచేయాలనే మా విధానాన్ని అమలులో పెడతాము. ఈవిధానం మారేది లేదు. ఆంధ్రప్రదేశ్ యేర్పడి వుండకపోతే, మనకు రోడ్డు రవాణాశాఖే ఉండేదికాదు. కొన్నేళ్లదాకా రోడ్డు రవాణాను జాతీయం చేయాలనే విషయం ఆలోచనకు వచ్చివుండేదేకాదు. రోడ్డు రవాణాశాఖను కొంతమటుకు త్యాగంచేయడం అవసరమన్న మాట నిజమే. అయితే బస్సుల యజమానులకు దానితో సంబంధమేమీ లేదు. అది కేవలం ప్రభుత్వం చూచుకోవలసిన విషయం. మాలోపాలేమిటో మాకు తెలుసు. మా చేతినైనంతవరకూ, రోడ్డు రవాణాశాఖలో లోపాలు తొలగించుకొంటాము. త్వరలోనే రోడ్డు రవాణా నిర్వహణకు ఒక సంస్థను యేర్పాటు చేస్తాము. బస్సు రవాణాను తిగినంతగా విస్తృతం చేసిన తరువాత, ఇప్పుడు ప్రైవేటుబస్సు యజమానులదగ్గర నౌకరీలు చేస్తున్నవారి విషయం ఆలోచిస్తాం."

గవర్నరు కల్పించుకోవాలని విజ్ఞప్తి

ఆంధ్రప్రదేశ్ మోటారుయజమానుల సంఘాల తరఫున ఒక రాయబారవర్గం, గవర్నరు నుకలుసుకొని బస్సు రవాణాను జాతీయం చేయాలని నిర్ణయం తొందరపడి అమలు జరపవద్దని రాష్ట్రప్రభుత్వానికి సలహా ఇవ్వవలసిందిగా కోరారు.

వీరు గవర్నరుకు ఒక విజ్ఞాపన సమర్పిస్తూ, రోడ్డురవాణాను జాతీయం చేయడం, బంగారు గుడ్లుపెట్టే బాతును చంపుకొన్న సామెతలా అవుతుందన్నారు. కృష్ణాజిల్లాలో బస్సులమీద ఇప్పుడు 80 లక్షలు రాబడి లభిస్తోందని ఇది పోగొట్టుకోవడమేగాక, జాతీయం చేయడానికి దాదాపు 2 కోట్లు ఖర్చు పెట్టవలసి వస్తుందని, ప్రస్తుత ఆర్థిక పరిస్థితినిబట్టి ప్రభుత్వం ఇది భరించగల స్థితిలో లేదని, ఎన్నో కార్యక్రమాలు నెత్తిన వేసుకొనిఉన్న కేంద్రప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక సహాయం చేస్తుందనేది అసంభవమని విన్నవించారు.

ప్రభుత్వం బస్సులు తీసుకొనడంగాని, పరిహారం ఇవ్వడంగాని ఉండదుగాబట్టి, జాతీయం చేయడంవల్ల బస్సుల యజమానులు బాగా నష్టపడవలసి వస్తుందని, కృష్ణాజిల్లాలో బస్సుల పై పెట్టిన మొత్తం పెటుబడి 175 లక్షలని ఇంగులో పనం వడీ వ్యాపారస్థుల వద్ద అప్పు తెచ్చినదేనని ఈ విజ్ఞాపనలో తెలియజేశారు.

ఈ ప్రతినిధి వర్గంలో మోటారు యజమాన్ల సంఘాల కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ వై. రామబ్రహ్మం, కృష్ణాజిల్లా బస్సు యజమానుల సంఘ ఉపాధ్యక్షుడు సి. హెచ్. రామకోటయ్య, కార్యదర్శి వి. సోమశంకరశాస్త్రి, షేక్ ఖాదిను ఉన్నారు. గవర్నరుతో దీనిపై సుమారు 90 నిముషాలపాటు జరిగింది. గవర్నరు సావధానంగా విన్నారని తెలిసింది.

భీమవరంలో కొత్త ధాన్యంధర తగ్గింది

వాగన్ల సప్లయిలేదు

భీమవరం, అక్టోబరు 22: భీమవరానికి కొత్తధాన్యం అమ్మకానికి వస్తోంది. కొనేవాళ్ళు లేరు. కిందటివారం బస్తా రు. 20 అమ్మిన కొత్త బస్సంగిధాన్యం ధర ఇప్పుడు రు. 17 కు తగ్గింది. ఇంకా కొన్నిరోజులు ఇట్లాగే వాగన్లు సప్లయి కాకపోతే కొత్త ధాన్యంధర ఇంకా తగుతుందని భయపడుతున్నారు.

ఈ వారంలో నిర్బంధంగా ధాన్యం రవాణా చేయడానికి 485 వాగన్లు కావాలని రైల్వే అధికారులను కోరగా ఒక్క వాగనుమాత్రమే సప్లయి అయింది. దక్షిణ ఆహార మండలంలోని వివిధప్రాంతాల వర్తకులకూ మిల్లుల యజమానులు సరుకునుఅమ్మి—రవాణా చేసేందుకు వాగన్లను సప్లయి చేయవలసినదిగా రైల్వే అధికారులను కోరారు. వాగన్లు కావాలని అధికారులను కోరడం అనేది కిందటి నెల 14 వ నేదీన అనగా జరిగినా ఇంతవరకూ సప్లయికాలేదు. ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్న బియ్యాన్ని రవాణాచేసేందుకుమాత్రం కొద్ది కొద్దిగా వాగన్లను సప్లయి చేస్తున్నారు.

ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని 28 వాగన్లలో కిందటి వారంలో రవాణాచేశారు. ప్రభుత్వ భాగాన ప్రస్తుతం ఎగుమతి కావలసిన సరుకుకోసం వాగన్లవసరంలేదు.

రవాణాకు అంత ఉపయోగపడని వాగన్లను ఇచ్చినా సరేనని మిల్లుల యజమానులు అంటున్నా, నిర్బంధంగా సరుకును ఎగుమతి చేసేందుకు అటువంటి నాసిరకం వాగన్లయినా సప్లయి చేయటంలేదు.

దక్షిణ ఆహార మండలంలోని ప్రాంతాలకే నిర్బంధంగా సరుకును రవాణాచేసేందుకే వాగన్లు సప్లయి కావందువల్ల తరుగు ప్రాంతాలలో ధరలు మూడునాలుగు రూపాయలు పెరిగినవి.

మిల్లులనిండా ఇప్పటికే ధాన్యం ఉన్నది. డబ్బులేదు. అందుకని కొత్త ధాన్యాన్ని కొనడం మిల్లుల యజమానులు నిలిపివేశారు. కొనేవాళ్ళు లేనందున పాత ధాన్యాన్ని రైతులు అమ్మేఅవకాశం లేకపోతోంది.

ఈ వారాంతానికి పాత ధాన్యం, బియ్యం వ్యాపారమేమీ జరగలేదనవచ్చు. కిష్టను వస్తున్న కొత్తబస్సంగి ధాన్యంధర బస్తా రు. 17 కు తగ్గింది. వాగన్ల సప్లయిసంగతి తెజవాడ రైల్వే అధికారులకు ఎన్నిసార్లు చెప్పుకున్నా ప్రయోజనం కనిపించడం లేదంటున్నారు.

అమెరికా అట్టార్నీ జనరల్ రాజీనామా

వాషింగ్టన్, అక్టోబరు 23: అమెరికా అటార్నీ జనరల్ శ్రీ హెర్బర్ బ్రౌనెల్ తన పదవికి సమర్పించిన రాజీనామాను అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ ఈరోజున అంగీకరిస్తూ, ఆయన రాజీనామా ఇచ్చినందుకు గాఢమైన విచారం వెలిబుచ్చారు.

సాధ్యమైనంత త్వరలో తిరిగి న్యాయవాద వృత్తిలో ప్రవేశించగోరుతున్నట్లు క్రిందటి ఆగస్టు నెలలోనే అధ్యక్షునికి తెలియపరచి, ఆ విషయమై ఆయనతో చర్చించినట్లు శ్రీ బ్రౌనెల్ అధ్యక్షునికి సమర్పించిన రాజీనామాలో సూచించారు.

స్వతంత్ర భారతదేశంలో న్యాయంకోసం పోరాడేహక్కు ప్రతివానికి ఉంది.

రాజ్ కపూర్ నిర్మించిన

"అబ్ ఢిల్లీ దూర్ నహీ"

(AB DILLI DUR NAHIN)

(హిందీ)

మోతీలాల్, యాకూబ్, అన్వార్, సులోచన & రోమి.

డైరెక్షన్ : అమర్‌కుమార్. మ్యూజిక్ : దత్తారామ్.



నేడే చూడండి!

విజయవాడ	—	శేషమహల్	కృష్ణకిశోర్	—	తుచిలీపట్నం
కాకినాడ	—	మెజిస్టిక్	విక్టరీ	—	కర్నూలు నవయుగ

సావిత్రి ఇలా చెప్పుచున్నది. "నేను సౌమ్యమైనదిన్ని పరిమళమైనదిన్ని గనుక లక్స్ టాయ్‌లెట్ సబ్బును ఎన్నుకొంటాను"

సౌందర్యవతి సావిత్రి, సుప్రసిద్ధ సినీమా తార తన సౌందర్యము కోసం దోజా శుద్ధమైన, తెల్లని లక్స్ టాయ్‌లెట్ సబ్బునే వాడును; మీరున్నూ లక్స్ టాయ్‌లెట్ సబ్బును ఎందుకు వాడ గూడదు; అది సౌమ్యమైనది, పరిమళమైన సబ్బు; శరీరమంతటి సౌందర్యము కొరకు, పొడుపైన పెద్ద సైజు సబ్బును వాడుడు;

LUX TOILET SOAP

లక్స్ టాయ్‌లెట్ సబ్బు

సినీమా తారలకు సౌందర్యము నిచ్చు సబ్బు

LTS. 553-X52 TL హిందూస్థాన్ లీవర్ లిమిటెడ్ బొంబాయి వారి ఒక తయారు.

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty St., Madras-1. Editor: S. Sambhu Prasad.